Vol, IV

Book. 3

7th March, 1984.
Wednesday
17 Phalgun, 1905 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral Answers To Questions.	... 319
2.	Short Notice Question and Answer.	... 368
3.	Business of the House.	... 412
4.	Matters Under Rule 329 :	
	re : Demands of the Andhra Pradesh Electricity Board Diploma Engineers' Association.	 414
	re : Murder of Batta Pandamma of Kammavaripalem, NaidupetaTaluk, Nellore District.	... 426
	re : Prevention of Atrocities Against Tribals by Excise Officials and Provision of Basic Facilities.	 429
	re : Fire Accident at Kothakota, Narsipatnam Taluk, Visakhapatnam District and Gonepadu village, Amudalavalasa Taluk, Srikakulam District.	 440
5.	Calling Attention Matters :	
	re : Non-release of Scholarship amounts to Backward Class Students.	 441
	re : Severe Hardships of inmates of Social Welfare Hostels due to non-supply of clothes etc., in Khammam District.	 443
6.	Paper Laid On The Table	... 444

[Continued on 3rd Cover]

Printed by the Director of Printing, Govt., of A.P. Hyderabad
at Haranath Printing Works, on behalf of M/s. The A.P.A., Nellore.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	...	Sri T Satyanarayana.
Deputy Speaker	....	Sri A. Bheem Reddy.
Panel of Chairmen :	...	1. D. Narayana Swamy. 2. Sri E. Vasudeva Rao. 3. Sri M.M.J. Thomas Chowdary 4. Kumari K. Prasuna. 5. Sri Mandali Venkata Krishna Rao. 6. Sri P. Ramachandra Reddy.
Secretary :	....	Sri E. Sadasiva Reddy.
Deputy Secretaries :	....	Sri M.Viswanadham. Sri C. Venkatesan.
Assistant Secretaries :	....	1. Sri N. Pattabhi Rama Rao. 2. Sri P. Satyanarayana Sastry. 3. Sri P. V. K. L. N. V. Raghava Sarma. 4. Sri K.V.N. Appa Rao. 5. Sri V.V. Subrahmanyam. 6. Sri V.V. Bhaskara Rao.
Chief Reporter :	...	Smt. M.V.S. Jayalakshmi.

7. Paper Placed On The Table 444

8. Presentation of the Supplementary Estimates of Expenditure for 1983—84. 445

9. Government Bill :
Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1984 (Introduced) 445

10. Statutory Resolution :
re : Disapproval of the Andhra Pradesh Prevention of Dangerous Activities of Communal Offenders Ordinance, 1984. 445

11. Government Bill :
The Andhra Pradesh Prevention of Dangerous Activities of Communal Offenders Bill, 1984. 446

12. Point of Information :
re : Alleged Beating of Press Photographer "Eenadu" 455

13. Appendices 466

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Seventeenth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 7th March, 1984

The House met at Half-past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS

Banning Press Interviews By Secretaries Of State Government

151—

*3467—Q.— Sri M. Venkaiah Naidu (Udayagiri) :— Will the Chief Minister be pleased to state :

(a) Whether orders have been issued banning press interviews by the Secretaries of State Government : and

(b) If so, the reasons for the same?

సమాచార శాఖామాత్యులు (శ్రీ సిహెచ్. వెంకటరామజోగయ్య) (ముఖ్యమంత్రి తరపున) (ఎ) లేదండీ. (బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ప్రభుత్వ కార్యవర్గులు వివిధ విషయాల పైన పత్రికలకు వెళ్ళుతున్నారు. ఆ విధంగా కాకుండా, మొత్తము పరంగా యీ విషయాలు బయటకు వెళ్ళాలి గాని, కార్యదర్శులు మాట్లాడకూడదని సి.యం. గారే స్వయంగా ప్రకటించి, తత్సంబంధమైన మంత్రి మాత్రమే తెలియజేయాలని అన్నారు. అది వాస్తవము కాదని మంత్రిగారు అంటున్నారు. ఇలా అధికారులు ప్రభుత్వ ప్రకటనలు చేయకూడదు, అన్నీ ప్రభుత్వము ద్వారానే రావాలి అని చెప్పే విషయం, గత పర్యాయం ఇద్దరు ప్రభుత్వ అధికారుల మధ్య వచ్చినపుడు, సభలో చెప్పినట్లు నాకు గుర్తుంది. దాని విషయంలో యేమి చెబుతారు?

శ్రీ సిహెచ్. వెంకటరామజోగయ్య :— ప్రభుత్వానికి సంబంధించిన డెవలప్ మెంటల్ యాక్టివిటీస్ గాని, లేదా యేదయినా పత్రికలలో ప్రభుత్వ కార్యకలాపాలకు

*An asterisk before the name indicates confirmation by the member.

వ్యతిరేకంగా వచ్చినట్లు గాని, అందుకు యేదయినా ప్రభుత్వము స్టేట్‌మెంట్ ఇవ్వాలన్న అవసరము యేర్పడినట్లు, ప్రతి డిపార్టుమెంటులోను లయజన్ ఆఫీసరును పెట్టారనీ, ఆ ఆఫీసరు ద్వారా సమాచారాన్ని అందజేస్తే, ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంట్ పత్రికలకు రిలీజ్ చేస్తుంది. ఈ డెసిషన్‌పై యేనాడో ప్రభుత్వము నుండి ఆదేశాలు యివ్వడం జరిగింది. దానికి జి.ఓ. లు కూడా ఇస్యూ చేశాము. ఏ డిపార్టుమెంటులోని సమాచారమయినా అవసరమనుకొన్నప్పుడు ఈ ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు ద్వారా రూటవుట్ చేస్తే బాగుంటుందనే ఆర్డర్సు యివ్వడం జరిగింది. అంతేగాని, సెక్రెటరీలను యివ్వకూడదని బ్యాన్ చేస్తూ, వారు ఇంటర్వ్యూస్ తీసుకోవద్దని, ప్రెస్ వారు యెవరయినా డైరెక్టుగా వస్తే చెప్పకూడదని గాని, అటువంటి బ్యాన్ ఏమీ ఇవ్వలేదు. అయితే మంత్రులను నెలకొకసారి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి, డిపార్టుమెంటు లాలూకా సమాచారము ఏదయినాడుంటే ప్రెస్సుకు తెలియజేయాలని మాత్రం మంత్రుల నందరినీ కూడా ముఖ్యమంత్రిగారు కోరడం జరిగింది. ఆ సందర్భములో సంబంధించిన సెక్రెటరీలను దగ్గరలో పెట్టుకోవలెనని ఇన్ఫర్మేషన్ కరెక్టుగా యివ్వాలని, ఆ విధంగా మంత్రులకు ఆదేశాలివ్వడం జరిగింది. సెక్రెటరీలకు సంబంధించి బ్యాన్ చేయడం జరగలేదు. సెక్రెటరీలు ఇంటర్వ్యూస్ చేసుకోవచ్చు. వెంకయ్యనాయుడు గారు చెప్పినట్లుగా ఒకప్పుడు ఇద్దరు అధికారుల మధ్య జరిగినటువంటి వాగ్వివాదం మూలంగా అప్పుడు ముఖ్యమంత్రిగారు, సెక్రెటరీలు డైరెక్టుగా ప్రెస్ రిలీజ్ చేయకూడదని అన్న మాటలో వాస్తవం వుండవచ్చు. దానికి కొన్ని రూల్సు యిదివరకే ఇస్యూ చేయడం జరిగింది. దాని ప్రకారం ఒకరినొకరు సెక్రెటరీలు గాని, ఇండివిడ్యువల్‌గా అనుకోవడం గాని, ప్రభుత్వ కార్యకలాపాలకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్స్ యివ్వడం గాని అవన్నీ యిదివరకే బ్యాన్ చేయబడివున్నాయి. ప్రభుత్వ పాలసీలకు అనుకూలంగా ఎటువంటి ఇంటర్వ్యూస్ యివ్వటానికి ఎటువంటి అభ్యంతరము లేదు.

(శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) :— ప్రభుత్వము జారీ చేసిన ఆ రూల్సు ఇద్దరి అధికారుల మధ్య ఒకరినొకరు విమర్శిస్తున్నప్పుడు ఇస్యూ చేయబడినవి. వాటిని సభ ముందు వుంచుతారా? ఏమయినా స్టాట్యుటరీ నిబంధన అంటూ వుందా? అధికారులు ఏ విషయాల మీద బహిరంగంగా పత్రికల దగ్గరకు వెళ్ళకూడదో ఆ వివరాలు కూడా సభ ముందు వుంచుతారా?

(శ్రీ పి.హెచ్. వెంకటరామయ్యగారు :— సర్కులర్ మెమో నెం. 3020/తేది 25-1-84లో ఆల్ ఇండియా సర్వీసు కాండక్టు రూల్స్ ఆఫ్ 1968 క్రింద కొన్ని నిబంధనలున్నాయి. అవి రీయిటరేట్ చేస్తూ 1984లో ఒక సర్కులర్ ఇస్యూ చేయడం జరిగింది. దాని ప్రకారం According to rule 7 of All India Services Rules of 1968, "no Member of Service usually in any region, practice or in any document publish willingly or in his own name or in the name of any other person or in the name of any communication to the

Members or in any public utterance - interalia - make any statement of facts or information which has the effect of adverse criticism of any current policy or recent policy on Acts of the Central Government or the State Government''. .అని వుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నల్గికల్) :— జి.ఓ. ఇస్యూ చేసిన తరువాత, ఇందుకు భిన్నంగా వ్యవహరించిన సెక్రెటరీలున్నారు కదా? అటువంటి సందర్భాలలో యెవరి మీదనైనా చర్యలు తీసుకొన్నారా? దాన్ని రిలాక్స్ చేస్తూ తిరిగి ఆర్డర్సు ఇస్తారా?

శ్రీ సిహెచ్. వెంకటరామజోగయ్య :— ఈ రూల్సుకు వ్యతిరేకంగా ఎవరైనా సెక్రెటరీలు గాని, ఉద్యోగస్థులు గాని ప్రవర్తిస్తున్నప్పుడు చర్యలు తీసుకొన్న సందర్భాలున్నాయి. ఈ రూల్సు క్రింద ప్రసాదరావు అనే ఆఫీసరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆయనను సస్పెండు చేయడం జరిగింది. ఈ రూల్సు క్రింద ఎస్తాయో లేదో అని కొందరి ఆఫీసర్ల స్టేట్‌మెంట్ మీది ఆధారపడి ఎగ్జామిన్ చేయడం కూడా జరిగింది.

శ్రీ యన్. వెంకటరత్నం (గుంటూరు-2) :— ప్రసాదరావును సస్పెండ్ చేయడం అందరికి తెలుసు. అంతకు ముందు ఒకాయన సభలు పెట్టడం, పత్రికలను స్థాపించడం కూడా జరిగింది. ఆ పేరు తెలియకపోతే కావాలంటే చెబుతాను. తెలిస్తే సమాధానము చెప్పండి. అంతకు ముందు ఏ.వి.ఎస్.రెడ్డి పత్రికలలో ప్రకటనలు చేయడం, ఎన్.జి.ఓ. లను ఆడ్రస్ చేయడం, ఆర్గనైజేషన్ బిల్డప్ చేయడం ఇవన్నీ చేశారు. అటని మీద యేమయినా చర్య తీసుకున్నారా? తీసుకుంటే యేమి చేశారు? తీసుకోకపోతే యెందుకు తీసుకోలేదు.

శ్రీ సిహెచ్. వెంకటరామజోగయ్య :— నేను కొంత మంది ఆఫీసర్ల మీద ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫార్ చేసి, ఎగ్జామిన్ చేస్తామని లన్నాను. అందులో వారి పేరు కూడా వుంది.

శ్రీ యన్. వెంకటరత్నం :— ఇదివరకు పేపర్లో కూడా వచ్చింది. ఆయనమ ఎక్స్‌ప్లనేషన్ అడగడం, ఆయన ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడం కూడా జరిగింది. దాని మీద ఈ ప్రభుత్వము తీసుకొన్న చర్య యేమి?

శ్రీ సిహెచ్. వెంకటరామజోగయ్య :— ఆది ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :— ఎన్.జి.ఓ. ల స్ట్రయిక్ విషయములో ప్రతి వారు పాలసీల విషయంలో మీటింగులు పెట్టి చాలా మాట్లాడారు. అటువంటిది దీనికి వర్తిస్తుందా, లేదా?

శ్రీ సిహెచ్. వెంకటరామజోగయ్య :— ఇది ఆల్ ఇండియా సర్వీసు రూల్సు 1968 అంటే ఐ.పి.యస్.. ఐ.ఏ.యస్., ఐ.ఎఫ్.ఎస్. సర్వీసెస్‌కు సంబంధించింది. అటువంటి వారికి వర్తిస్తుంది.

Construction of Factory For Manufacture of Medicines In Public Sector at Hyderabad

152—

*2654—Q.— Sarvasri Vasantha Nageswara Rao (Nandigama), M. Ramachandra Reddy (Kamalapur), Kandula Nagarjuna Reddy (Cumbum), and V.V. Narayana Reddy (Markapur):—Will the Chief Minister be pleased to state :

(a) Whether the Government are considering the Construction of a factory for the manufacture of medicines in the Public Sector at Hyderabad :

(b) If so, the estimated expenditure for the construction of the said factory : and

(c) When the factory will go into production?

ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖామాత్యులు (శ్రీ యన్. భాస్కరరావు) :

(ఎ) లేదండీ. (బి), (సి) ఈ ప్రశ్నలకు తావు లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మందులు సబ్‌స్టాండర్డువి తయారవుతున్నవి. ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది గనుక, ప్రభుత్వము వారే ఇట్లాంటి ఫ్యాక్టరీని ఒకటి పెట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, ఒక పరిశ్రమను ప్రోత్సహించినట్లు ఔతుంది. ఇది ఆలోచనలో వున్నట్లుగా మంత్రిగారు ఎపుడయినా ప్రకటన చేశారా? దానిని గురించి పరిశీలన చేస్తారా?

శ్రీ యన్. భాస్కరరావు :— ఎ పి ఐ డి సి వారు మెడికల్ డైరెక్టరుతో మాట్లాడి ఒక ప్రపోజల్ పెట్టారు. ఐ డి పి ఎల్ కాకుండా, మరొకటి పబ్లిక్ రంగంలో పెడితే బాగుంటుందని ఎంచి, ఐ డి పి ఎల్ వారిని అడుగగా, "మా దగ్గర యూనిట్ ఇంకా చాలా పని చేయవలసి వుంది. కొన్ని మీరు అడిగిన ఫార్ములేషన్స్ మేమే చేస్తాము, మీకు ఇబ్బంది లేకుండా, ప్రజానీకానికి రావలసినవి అవ్వి మేము అందిస్తామని" అని అంటే, తాత్కాలికంగా దానిని విరమించుకోవడం జరిగింది. కాని ఎ పి ఐ డి పి దానిని రీకన్సిడర్ చేస్తున్నారు.

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఎంత వ్యయంతో చేయాలని అనుకొన్నారు? ఐ డి పి ఎల్ కొలాబరేషన్ లేకుండా టెక్నికల్ సామర్థ్యమున్నపుడు, మనమే స్వతంత్రంగా ఆలోచన చేసి, ప్రభుత్వ యాజమాన్యములో ఒకటి యేర్పాటు చేయడానికి రీకన్సిడర్ చేస్తారా?

శ్రీ యన్. భాస్కరరావు :— 1 1/2 కోట్ల రూపాయల ఖర్చుతో ఆ కంపెనీని పెట్టాలని ప్రభుత్వం ఆలోచన చేసి వుంది. అయితే ఐ డి పి ఎల్ వారితో కలిసి అది

చేయవలసిన అవసరం లేదు. ప్రభుత్వమే సమర్థవంతముగా నడుపుకోవడానికి దానిని పెట్టుకోవచ్చు. ఐ డి పి ఎల్ కూడా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ సంస్థ. ఐ డి పి ఎల్ వారు యీ మందులు తయారు చేయడానికి కొంత మార్పులతో యేర్పాటు చేయదలచినట్లు చెప్పారు. అయినా కొన్ని చిన్నచిన్న మందులు యింములో వచ్చాయి. అయినా గౌరవ సభ్యులు చెప్పిన దానిని తప్పకుండా ప్రభుత్వం రీకన్సిడర్ చేసి కొత్తగా యింకోటి యేర్పాటు చేయడం మంచిదే అవుతుంది. కాబట్టి ఆ విధంగా చేయడానికి పరిశీలన చేస్తాము.

Misappropriation and Mis-management by the Managing Trustee of Sri Raghunadhaswamy Temple, Gollapalli.

153—

*2600 (W)- Q.— Sarvasri K. Venkateswara Rao (Kollapur), Y.S. Rajasekhara Reddy (Pulivendla), D.L. Ravindra Reddy (Mydukur) and A.G. Krishna (Ibrahimpatnam) :— Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that Sri Raghunadhaswamy temple, Gollapalli, Krishna District had 4,000 acres of quarry land;

(b) whether it is a fact that some devotee by name Sri M.G. Krishna Murthy had brought to the notice of the Government on 12-1-83, 4-3-83, 9-3-83, 5-4-83 and 20-4-83 regarding the above mentioned misappropriation and mis-management by the Managing Trustee;

(c) if so, what are the steps taken by the Government; and

(d) if not, the reasons therefor

ముఖ్యమంత్రి తరపున సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :—

(ఎ) శ్రీ రఘునాధస్వామి దేవాలయానికి మూగాజీ, మెట్ట, పోరంబోకు భూములు అన్ని కలిపి మొత్తం 3 చేలా 406 ఎకరాల 20 సెంట్ల విస్తీర్ణం ఉంది. అంతేకాక రాతిగనులు ఉన్న 400 ఎకరాల భూమి కూడా ఉంది.

(బి) శ్రీ ఎం.జి. కృష్ణమూర్తి నుండి 12_1_83, 4_3_83 తేదీలలో అందిన వినతిపత్రాలు లోగడ ఆయన పంపిన ఆర్జీలకు రిమైండర్లు మాత్రమే. అవసరమైన చర్య నిమిత్తం వాటిని దేవాదాయశాఖ కమీషనరుకు పంపడమైంది. 9_3_83, 5_4_83, 20_4_83 తేదీలు గల వినతిపత్రాలు అందలేదు.

(సి, డి) ఆ దేవాలయానికి చెందిన ఆస్తులు చాలావరకు న్యాయస్థానాలలో వివాదంలో ఉన్నాయి. వాటిని కౌలుదార్లు, ఆక్రమంగా ఆక్రమించుకొన్నవారు అనుభవిస్తున్నందున దేవాలయ ఆర్థికపరిస్థితి బాగాలేదు. గొల్లపల్లి గ్రామం, ఇనాంఎస్టేటా, కాదా అనే ప్రధాన విషయం సుప్రీం కోర్టులో పెండింగులో ఉంది. బకాయిఉన్న

అద్దె మొదలగు వాటిని వసూలు చేసేందుకు దేవాలయం ఆర్థికపరిస్థితిని, దాని నిర్వహణను మెరుగు పరచడానికిగాను సాధ్యమైనంతవరకు న్యాయస్థానాలలో వివాదాలను పరిష్కరించేందుకు సాధ్యమైన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ డి. కె. నరసింహారెడ్డి (గద్వాల) :— అధ్యక్ష దాదాపు 3,400 ఎకరాలు ఆస్తులు ఉన్నటువంటి యీ దేవస్థానం విషయంలో చాలాకాలంనుంచి రిప్రజంటేషన్స్ వస్తున్న మాట వాస్తవమే అని మంత్రిగారు అంగీకరించారు. ఒక విషయం ఏమిటంటే కోర్టులో జరిగిన వివాదాలలో గాని, ప్రభుత్వంకి యిచ్చిన రిప్రజంటేషన్స్‌లో కాని ఉన్న అన్ డిస్‌ప్యూటెడ్ ఫ్యాక్ట్స్ ఏమిటంటే ట్రస్టుబోర్డు సభ్యులకు, ఎంక్వైరర్స్‌కు సంబంధాలు ఉండి వారితో యీ బోర్డు సభ్యులు కుమ్మక్కయి దేవస్థానం ఆదాయాన్ని వారు, వీరు పంచుకుంటున్నారు. ట్రస్టుబోర్డు సభ్యులు దేవస్థానాన్ని ఏమీ లాభపరచడంలేదు ఈ పరిస్థితులనుంచి దేవాలయాన్ని కాపాడాలంటే యీ ట్రస్టు బోర్డును రద్దుచేసి తక్షణమే ప్రత్యేక అధికారిని వేసి దాని ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ఆ విధంగా దేవాలయానికి న్యాయం చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— ఈ ట్రస్టుబోర్డు 27-2-1985 వరకూ వుంటుంది. అయితే దేవాలయానికి వున్న క్లిష్ట పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విజయవాడలోని బ్రహ్మచారి బాలాజీ మందిరానికి చెందిన యీ శాఖ సూపరింటెండెంటును గొల్లపూడి దేవాలయ వ్యవహారాలను చూడడానికి ఇన్‌చార్జిగా నియమించడం జరిగింది.

శ్రీ ఏ.జి. కృష్ణ :— దేవాలయానికి ఇన్‌చార్జిగా నియమించిన వ్యక్తిని నేను ఈ ప్రశ్న వేసిన తరువాత నియమించడం జరిగింది. అంటకుముందు ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఇంకో విషయం ఏమిటంటే 1983 మే నెలలో మేనేజింగు కమిటీ వారికి ప్రజల తరపున యీ దేవాలయం డబ్బు, భూమిని దుర్వినియోగం చేసినట్లు పిటిషన్ పెట్టుకున్నారు. దానిగురించి ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నది?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— గౌరవసభ్యులు ప్రశ్న ఎపుడు వేసారో ఇంతకు ముందు తెలియదు కాని యీ ఫిట్ వెన్‌ను 7-5-1981 సంవత్సరంలో నియమించడం జరిగింది. ఆయితే యీ దుర్వినియోగం విషయములో రిప్రజెంటేషన్స్ వచ్చినపుడు కమీషనర్‌గారిని ఆ రిప్రజెంటేషన్స్ పైన విచారించి చర్య తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ 3,400 ఎకరాల భూమి అక్రమంగా కొంతమంది అనుభవిస్తున్నట్లు మంత్రిగారు ఒప్పుకున్నారు. రెండవ వైపున కోర్టులో స్టే ఉంది కాబట్టి ఆ స్టే అడ్డం పెట్టుకొని ఆ భూమిని అనుభవిస్తున్నారని మంత్రిగారు అన్నారు. ఆ స్టేను తొలగించడానికి యీ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? హైకోర్టులో ఏ కారణాలవల్ల స్టే ఇచ్చింది? దానికి మేనేజింగు కమిటి బాధ్యత ఉందా? లేదా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— 1975 నుంచి కోర్టులో యీ దేవాలయం పైన 15 కేసులు వున్నాయి. అది ఎస్టేటు రద్దు చట్టం క్రింద నిర్వహించినట్లు యినాము, ఎస్టేటు ఏరియా క్రింద యీ వెంపాడు గ్రామము వస్తుందా రాదా అనేది ముఖ్యవిషయంగా కోర్టులో తేలవలసి వుంది. అందుకే సుప్రీమ్ కోర్టు సి.ఏ. నెం. 2541 72లో కేసు పెండింగులో వున్నందువల్ల దేవాలయ భూములు ఆస్తులు పరిష్కరించడానికి వీలు పడలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆ స్టే 1975 నుంచి 1985 వరకూ వుండి దేవాలయానికి నష్టం జరుగుతూ వుంటే యీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? సుప్రీమ్ కోర్టులో యీ ప్రభుత్వం స్టే వెకేట్ చేయడానికి కంటెస్టు చేస్తున్నదా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— కంటెస్టు చేస్తున్నాము.

శ్రీ నిశ్శంకరావు వెంకటరత్నం :— మినిష్టరుగారు యిచ్చిన డేట్లు ఆంరకు ముందు యిచ్చిన రిట్ పిటిషన్స్‌కు రిమైండర్స్ అన్నారు. అంటే కృష్ణమూర్తిగారి అధికారం ప్రకారం అసలు మిస్‌అప్రొప్రియేషన్ మీదనే కాబట్టి అది ఎంత జరిగింది? రెండవది మిస్ మేనేజిమెంటు కృష్ణమూర్తిగారు వ్రాసిన ప్రకారం ఏమిటి? కమిషనర్ ఆఫీసులో ఎవరికి తగిన వ్యక్తులు వారికి వున్నారు. వారి మీద ఎన్ని అలిగేషన్స్ వచ్చినా బుట్టదాఖలు అవుతాయి. పరిస్థితి ఆ రకంగా వుంది. సంవత్సరం దాటిపోయింది కనుక ఇంత వరకూ మిస్‌అప్రొప్రియేషన్ గురించి, మిస్‌మానేజిమెంటు గురించి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? మిస్‌మానేజిమెంటు విషయం కోర్టులో వుండవచ్చును. మిస్ అప్రొప్రియేషన్ గురించి యేమి చర్య తీసుకున్నారు?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— అధ్యక్షా, వారు పంపిన రిప్రజంటేషన్ కమీషనర్‌గారికి పంపి, విచారణ జరిపి నిజానిజాలు చెప్పవలసిందిగా ప్రభుత్వం కోరడమైనది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— మిస్‌అప్రొప్రియేషన్ అలిగేషన్స్ సంవత్సరం నుండి వున్నాయి. అసలు ఎంత అమౌంట్ దుర్వినియోగం అయింది? విచారణ చేసి చర్య తీసుకోవడమనేది తర్వాతి విషయం.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— గోపాలకృష్ణమూర్తిగారు యిచ్చిన రిప్రజంటేషన్‌లో ఆక్రమణదారులతో ఎటువంటి ఒప్పందం పెట్టుకోరాదని, వ్యాజ్యాన్ని వక్రమంగా జరిపించి, ఆ సొమ్మును దేవాలయ వేదుకలకు, ఉత్సవాలకు వినియోగించాలని వుంది. దానిని కమీషనర్‌కు పంపాము. రిపోర్టు కోసం చూస్తున్నాము. తిరిగి రిమైండర్ ఇచ్చి త్వరలోనే పంపమని కూడా అడగడం జరుగుతుంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— మిస్‌అప్రొప్రియేషన్, మిస్‌మానేజిమెంటు అవి క్లియర్‌గా వుంది. ఎంత సొమ్ము దుర్వినియోగమయింది? ఏమి చర్య తీసుకోబడింది?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— అధ్యక్షా, రిజిజంక్షన్‌లో మాత్రం ఆక్రమణ చారులు ఎవరయితే వున్నారో వారితో ఎటువంటి ఒప్పందం పెట్టుకోరాదని ఉంది.

శ్రీ బి. నమ్మయ్య (పరకాల) :— అధ్యక్షా, 3,400 ఎకరాల భూమిని కాజేసిన వారి పేరు ఏమిటి? ఆయన ఒక్కరే చేస్తున్నారా? లేక ఇంకా ఎవరికైనా సబ్ లీజుకు ఇచ్చారా? మిస్‌మానేజిమెంటు, మిస్‌అప్రొప్రియేషన్ ధర్మకర్త ఒక్కరే చేశారా? వారితో మెంబర్ కూడా కొల్యూడ్ అయినారా? అక్కడ ఇ.ఓ. ఇతర మెంపుల్ అధికారులు పుంటారు కదా? వారు కూడా కుమ్మక్కు అయినారా? ప్రయివేఫేసీ కేసులో వచ్చిన వివరాలేమిటి?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— అధ్యక్షా, 656 ఎకరాల భూమి ఆక్రమణదారుల ఆధీనంలో వుంది. ఒక్కరే తీసుకున్నది కాదు. చాలా మంది వున్నారు. ఆ లిస్టు కావాలంటే టేబుల్ పైన పెడతాను.

Selling of Land of Malkajgiri Municipality by Heriditary Trustee of Jayagiri Narasimha Swamy Temple to Annapurna Society

154—

*2906-Q.—Dr. N.A. Krishna (Secunderabad contonment) :— Will the Chief Minister be pleased to state;

(a) whether it is a fact that the land in S. No. 844/16 of Malkajgiri Municipality (North Lalguda) was sold to Annapurna Society by Heriditary Trustee of Jayagiri Narasimha Swamy Temple at the rate of Rs. 16 (Sixteen) per square yard in 1981;

(b) whether it has come to the notice of the Government that the trustee wanted higher rate from weaker sections of Jayagiri Narasimha Swamy Temple association who are staying since 1979; and

(c) the action that the Government propose to take in order to benifit the weaker sections of Jayagiri Narasimha Swamy Temple association?

ముఖ్యమంత్రి తరపున సాంఘిక సాంక్షేమశాఖ మంత్రి(శ్రీమతి కె. ప్రతిభాభారతి):—

(ఎ) శ్రీ జయగిరి నరసింహస్వామి దేవాలయానికి మల్కాజ్‌గిరిలోని 844/16 సర్వే నెంబరులో గల 8 ఎకరాల భూమిని ఎకరా రు. 25,000/-ల చొప్పున మెసర్స్ అన్నపూర్ణ సహకార గృహనిర్మాణ సంఘానికి ప్రయివేటు సంప్రదింపుల ద్వారా విక్రయించేందుకు అనుమతి ఇస్తూ 15-1-1982 తేదీ రెవెన్యూ ఎం.ఎస్.నెం. 44 జి.ఓ. లో ఉత్తరువులు జారీ అయ్యాయి. దాని రేటు చ.గ. రు. 5/-లు అవుతుంది. అంతేగాని ప్రశ్నలో పేర్కొన్నట్లు రు. 16/-లు కాదు.

(బి) దేవాలయ భూమిని చ. గ. రూ. 20/- నుండి రూ. 30/-ల వంతున కొనడానికి భూమి ఆక్రమణదారులు తమ అంగీకారం తెలియజేశారు.

(సి) ఈ ప్రతిపాదనలు ఇంకా దేవాదాయశాఖ కమీషనరు పరిశీలనలో ఉన్నాయి.

డా॥ ఎన్. ఎ. కృష్ణ :— అధ్యక్షా, మాకు అందిన సమాచారం ప్రకారం చ. గజము రు. 16/- అమ్మబడింది. 844/16 సర్వే నెంబరు భూమి మాల్కాజిగిరి లోనిదీ. మంత్రిగారు చ. గజం రు. 5/-అమ్మడం జరిగిందన్నారు. వీకర్ సెక్షన్స్ వారు ఎవరైతే పెంపుల్ లాండ్స్‌లో ఉన్నారో వారికి గవర్నమెంటు భూ కన్నా తక్కువకు అమ్మాలని వ్రాయడం జరిగింది. తక్కువ భూకు అమ్మారా? లేక వారు 79 నుంచి ఉన్నారు కనుక, గవర్నమెంటు ఇచ్చిన రు. 5 కూడా చాలా తక్కువే కనుక, ఉచితంగా ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్షా, నాకు వచ్చిన రిపోర్టు ప్రకారంగా చ. గజం 16 రూపాయలకు అమ్మడం జరగలేదు. చ. గజం రు. 5/-కే అమ్మడం జరిగింది. గౌరవ సభ్యులు లిఖితపూర్వకంగా ఇస్తే తగిన చర్య తీసుకుంటాము. ఇండ్ల స్థలాల గురించి, ఆక్రమణదారులే గజం రు. 20 నుండి రు. 30 వరకూ కొనడానికి ముందుకు వస్తున్నారు. కనుకనే ఆ రకంగా చేయడం జరిగింది.

డా॥ ఎన్. ఎ. కృష్ణ :— వారెందుకు ముందుకు వస్తున్నారంటే, సంజయ్ గాంధీ లబోసియేషన్ వారు మొత్తం లాండ్‌ను కొని వారికి అమ్మారు. కాపీ హౌరడి టిరీ ట్రస్టీ గోవిందరాజులు వంటి వారు గూండాలను పెట్టి కొట్టించి రు. 20 నుండి రు. 30 వరకూ అమ్మాలని చూస్తున్నారు. గోవిందరాజులు, అల్లం సాయిలు అనే వ్యక్తితో కలసి బీదవారిని ఎన్నో హింసలు పెడుతున్నారు. ఇప్పుడు మళ్ళీ అగ్రిమెంటు వ్రాసుకుంటున్నారు. గోవిందరాజులును, అల్లం సాయిలును గురించి ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్షా, మధ్యలో ఎవరైనా జోక్యం చేసుకుని అక్రమాలకు తలపడితే చర్య తీసుకోవడం జరుగుతుంది. ఆక్రమణదారులకు అమ్మకం జరిపే విషయంలో పరిశీలన చేసి తగు చర్య తీసుకుంటాము.

డా॥ ఎన్. ఎ. కృష్ణ:— అధ్యక్షా, వారు ఎంకోర్‌చర్స్ ఎందుకు అయినారంటే, ఆంతకు ముందు ఎవరో ఆ లాండ్స్‌ను అమ్మారు. ఆ తరువాతే అవి పెంపుల్ లాండ్స్ అని తెలిసింది. నేను అన్ని డాక్యుమెంట్స్ ఇస్తాను. పరిశీలన జరిపి స్థలం ఫ్రీగా అయినా లేకుంటే చ. గజం రు. 5 కైనా ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— డాక్యుమెంట్స్ ఆపీ ఇచ్చిన తర్వాత చూసాము.

శ్రీ పి. చంద్రశేఖర్:— దేవాలయ భూములు అమ్మడానికి ఎందోమెంట్స్‌వారి పర్మిషన్ తీసుకున్నారా? జి వో రెపెన్యూది వుంది. ఎకరానికి రు 20 వేలు అన్నారు. మొత్తం ఎన్ని ఎకరాలు? వచ్చిన డబ్బు దేవాలయాభివృద్ధికే ఖర్చు పెడుతున్నారా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— ఆ విధంగా అమ్మవచ్చును. ఎనిమిది ఎకరాల భూమిని ఎకరం రు. 25 వేల చొప్పున అమ్మడమయింది. వచ్చిన రు. 2 లక్షలు బ్యాంకులో వేసి, సంవత్సరానికి వచ్చే రు. 20 వేల వడ్డి దేవాలయాలకు ఖర్చు చేయడం జరుగుతుంది.

Decreasing In Production Of Coal At Singareni Collieries

155—

*3692—Q. — Sri P. Vengala Rao (Kavali) :— Will the Minister for Finance and Power be pleased to state :

(a) Whether it is also a fact that the production of coal at Singareni Collieries is decreasing day by day :

(b) If so, whether it is due to negligence on the part of the officials or pausity of funds or defects in the machinary : and

(c) Whether it is a fact that the Management of Singareni Colliries is collecting royalty on the purchase of coal, in advance, from brick traders' who are engaged in that trade as a cottage industry by investing small amounts?

ఆర్థిక మంత్రి (శ్రీ యన్. భాస్కరరావు) :— ఎ) కాదండీ.

బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

సి) సింగరేణి బొగ్గు గనుల కంపెనీ, సరుకు అందజేసే ముందే అందరు కొనుగోలుదారుల నుండి బొగ్గు ధర వసూలు చేస్తున్నది. రాయల్టీ అనేది ధరలో ఒక అంతర్భాగంగా వుంటుంది.

శ్రీ పి. వెంగళరావు :— అధ్యక్ష, సింగరేణి కాలరీస్‌లో ఉత్పాదన తగ్గిన మాట వాస్తవమా? అయితే దీని గురించి యేమి చర్య తీసుకుంటారు?

శ్రీ యన్. భాస్కరరావు(ఆర్థిక మంత్రి) :— అధ్యక్ష, సింగరేణిలో అక్టోబర్ కంటే నవంబర్‌లో చాలా యెక్కువ ఉత్పాదన వుంది. డిసెంబర్‌లో పెరిగింది. జనవరిలో బాగా పెరిగింది.

శ్రీ పి. వెంగళరావు :— అధ్యక్ష, చిన్న పరిశ్రమలకు, ఇటుకలు తయారు చేసే వారికి బొగ్గు బాగానే సరఫరా అయ్యేది. ఇప్పుడు తగ్గడానికి కారణమేమిటి?

శ్రీ యన్. భాస్కరరావు :— ఎవరికీ తగ్గించ లేదు. వారి వారి లైసెన్స్‌ల ప్రకారంగా ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— అధ్యక్షా, ఎవరికీ ఏమీ లక్ష్యంచ లేదని మంత్రిగారు చెప్పారు. డీలర్సుకు ఇంత అని చెప్పి అలాట్ చేసిన తరువాత దానిని ఆ టైములోనే లిఫ్ట్ చేయాలి. కానీ చేయడం లేదు. పరిశ్రమలకు కావలసిన దొగ్గు ఇవ్వడం లేదు కాబట్టి, ఖర్చు కాలేదు కాబట్టి వచ్చే క్వార్టరులో తక్కువ చేస్తున్నారు. ఖర్చు పెట్టినట్లు చూపిస్తే తప్ప ఇవ్వడం లేదు. ఇటుకల బట్టీ వాళ్ళు వున్నారు. వారు చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వాళ్ళ దగ్గర కైకిపీ చేసి కొద్ది దానికి చేయడానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. కైపెన్స్‌లు సక్రమంగా ఇవ్వడం లేదు. ఆడే రకంగా రోజు రోజుకీ ఇది పెరుగుతోందా? తగ్గుతోందా అంటే, లాస్టు రెండు, మూడు నెలలుగా పెరిగింది అంటున్నారు. కానీ లాస్టు ఇయర్, టూ ఇయర్స్‌గా చూసి నట్లయితే కంపారిటివ్‌లీ తగ్గింది. కారణం యేమిటంటే ఆక్కడ వుండేటటువంటి స్టాఫ్ లోనే రెండు గ్రూపులు వున్నాయి. ఒకచేమో మైనింగు ఇంజనీర్సు, రెండవది మామూలు ఇంజనీర్సు. వీళ్ళలో నుయిన అవగాహన లేకపోవడం వల్లనే, జేదాభి ప్రాయాలు యేర్పడడం వల్ల ప్రొడక్షన్ రావడం లేదు. ఆదే విధంగా ఆక్కడ వున్నటువంటి ఎంప్లాయీస్‌కు సుయిన ఫెసిలిటీస్ ఇవ్వడం లేదు. కాబట్టి చీటికిమాటికీ గొడవలు కావడంతో సరైన ప్రొడక్షన్ రావడం లేదు. దీనిని సక్రమంగా చేయడానికి ఒక కమిటీ వేసి ఆక్కడ వుండేటటువంటి డిఫరెన్స్‌లను దూరం చేసి, దొగ్గు సప్లయి చేయడంలో, కైపెన్స్‌లు ఇస్యూ చేయడంలో సక్రమమైన పద్ధతి అవలంభించడానికి ప్రభుత్వం యేమయినా చర్యలు తీసుకుందా? 9-00a.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— ఏ పి యస్ యస్ ఐ డి సి వాళ్ళు ఈ స్మాల్ యూనిట్స్‌కు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. తరువాత ఒక పాలిసీ డీలర్‌షిప్ అలాలిష్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కనుక ఆ డీలర్స్ వారి ద్వారా సప్లయి చేస్తే దళారీలు యెక్కువగా తింటున్నారు. అందుకే నిర్ణయం చేయడం జరిగింది. చిన్న యూనిట్స్‌కు ఎ పి యస్ యస్ ఐ డి సి ద్వారా సప్లయి చేస్తున్నాము. టోటల్‌గా క్రిందటి సంవత్సరం కంటే ఈ సంవత్సరం పెరుగుతుంది. ఆ ఎస్టిమేట్స్ నవంబర్‌లో 12,76,000 టన్నులు ప్రొడ్యూస్ చేశారని లెక్కలు వచ్చాయి. డిసెంబర్‌లో 13,35,000 టన్నులు, జనవరిలో 12,02,000 టన్నులు ప్రొడ్యూస్ చేసినట్లు వచ్చింది. ఫిబ్రవరి, మార్చిలో పెరుగుతున్నాయని మాకు వచ్చిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :— నేను అడిగిన దానికి సమాధానం రాలేదు.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— గౌరవ సభ్యులు అడిగింది ఆక్కడ ఎవరినైనా కమీషనరును వేస్తారా ఎంక్వయిరీకి అని, అవసరం లేదు. ఎందుకంటే రికగ్నయిజ్డ్ యూనియన్స్ చెప్పిన కోర్కెలు, డిమాండ్సు గురించి సంప్రదించి జరుగుతున్నాయి. ఈ వైల్డుక్యాట్ స్ట్రయిక్స్ ఎక్కడ పడితే ఆక్కడ మంచివీళ్ళు ఇవ్వలేదనీ, సౌకర్యాలు

లేవపీ, యెవరన్నా బయటకి పోయి 10 రోజులు ఆబ్సెంట్ కావడం జరుగుతున్నది. దానిని డీల్ చేయడం కష్టం. అక్కడ ఐ.ఏ.ఎస్. ఆఫీసరు చక్కగా డీల్ చేస్తున్నారు.

శ్రీ యస్. సంజీవరావు (చిన్నూరు) :— మంత్రిగారు నవంబరులో ఉత్పత్తి కంటే డిసెంబరులో పెరిగిందని చెప్పారు. లయితే నవంబరులో వచ్చినటువంటి నష్టం కంటే డిసెంబరులో ఎచ్చినది కొంచెం తక్కువనా? సింగరేణి ఎప్పుడయినా లాభాల్లో నడిచిందా? చిన్న ఇన్ఫర్మేషన్. సింగరేణి బొగ్గు గనులలో నష్టం రావడానికి ఒక చిన్న నిదర్శనం చెబుతాను. అక్కడ వున్నటువంటి అధికారులు లోపల నుంచి బయటికి తీసిన బొగ్గును ట్రాన్స్‌పోర్టేషన్ సరిగా లేదని చెప్పి స్టాక్ హోల్డ్ చేస్తారు బయట ఆ విధంగా చేసిన దానిని ఎవరూ పట్టించుకోకుండా తిరిగి దాన్ని లిఫ్ట్ చేయకుండా అమ్ముకుంటారు. అయితే పోయిన సంవత్సరం ఇదే రామకృష్ణపూర్ మందల మర్రిలో అధికారులు 8700 టన్నులు స్టాక్‌హోల్డ్ ఉన్న దానిని అమ్ముకున్నారు. దాని విషయమై యేమన్నా చర్య తీసుకుంటారా అని ముఖ్యమంత్రిగారికి ఆర్జీ పెట్టినా యేమీ చర్య తీసుకోలేదు. దాని విషయం చెబుతారా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— వారలాంటి ఫిర్యాదు ఇచ్చి వుంటే దానిని తప్పకుండా ఎంక్వయిరీ చేయడానికి ఆర్డరు వేసి వుంటారు, వివరాలు వచ్చాక తెలియ జేస్తారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— "అన్నీ వున్నా అల్లుని నోట్లో శని" అన్నట్లుంది సింగరేణి కాలరీస్ విషయం. కార్మికులకు శ్రమ తప్పడం లేదు. ఉత్పత్తి అవుతోంది. కానీ ఆంధ్రదేశంలో అవసరానికి బొగ్గు లేదు. 10 టన్నులను రూ. 300 నుంచి రూ. 1000/- ల దాకా బ్లాక్ మార్కెట్‌లో ఆంధ్రదేశంలో అమ్ముకుంటున్నారు. కొంటున్నారు. ఇదీ అక్కడి విషయం. అధికారులలో అవినీతి వుందా? డిస్ట్రిబ్యూషన్‌లో తప్పు వున్నదా? ప్రొడక్షన్ పెరిగింది అన్నారు. పెరిగితే మా వరకు మేము పొగాకు రైతులు 10 టన్నులు కావాలంటే రూ. 1000 ల దాకా ఇచ్చి బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కున్న రోజులున్నాయి. సంఘటనలున్నాయి. డిస్ట్రిబ్యూషన్ తప్పా? లేకపోతే అధికారులు ఇచ్చిన తప్పుడు సమాచారం చెబుతున్నారా? ప్రొడక్షన్ పెరిగింది అన్నారు. అసమర్థత కప్పిపుచ్చుకోవడానికా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— ఇచ్చిన సమాచారంలో లెక్కలు నవంబరు, డిసెంబరు, జనవరి వరకూ ఎలాంటి తప్పులు లేవు. నేను వెరిఫై చేసుకున్నాను. క్రిందటి సంవత్సరంతో కంపేర్ చేసుకుంటే పెరిగింది. తక్కువ ధరకే ఏ.పి.ఎస్.ఎస్. ఐ.టి.ఐ. డిస్ట్రిబ్యూషన్ ప్మాల్ స్కేల్ యూనిట్స్‌కు ఇచ్చారు." వారు చెబుతున్నది. ఈ పొగాకు బేరన్‌లకు సప్లయి గురించి.....

శ్రీ యస్. రాఘవరెడ్డి :— ఒక గంట డిస్కషన్ ఇస్తే తప్ప ఈ సమస్య సామాన్యంగా పరిష్కరించబడదు.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ప్రశ్నలతో సమస్య పరిష్కారం కాదు. రేటు గానీ, డీలరు దగ్గరకన్నా గవర్నమెంటు దగ్గర యెక్కువ వస్తోంది. పొగాకు రైతులకు యెక్కువ అయిందా? పరిశ్రమలకు యెక్కువ అయిందా? అనేక మంది పరిశ్రమల వాళ్ళు సింగరేణి కాలరీస్‌కు తిరిగి పైరవీ చేయవలసిన ఖర్మ యేర్పడింది. Including brick manufacturers and kiln operators also. చాలా న్యూసెన్స్‌గా వుంది. ఇచ్చిన పర్మిట్ హానర్ చేయడం లేదు. లిఫ్ట్ చేయడానికి చూపించడం లేదు. పనికిరాని దొగ్గు యిస్తారు. యివన్నీ యేకరువు పెట్టాలంటే Let the Hon'ble Speaker fix some time and let us have a discussion on this issue, for an hour.

Mr. Speaker :— Has the Finance Minister got any objection for one hour discussion?

(శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— వసంత నాగేశ్వరరావుగారు ఇందులో ఆ నిర్ణయం తీసుకున్నప్పుడు వారికి కూడా నిర్ణయంలో ఇబ్బంది వచ్చిందని చెప్పారు. కోల్ ఫలానా యూనిట్‌కు తీసుకువెళ్ళి ఇస్తారు. ఫలానా పెంటరు నుంచి ఇస్తారు, అని వారు చెప్పారు. అందుకు కారణం పెరిగిందని చెప్పారు. About discussion, I leave it to the Chair.

Mr. Speaker :— I will allow discussion.

New Railway Lines In The State

156—

*2538—Q.— Sarvasri N. Raghava Reddy, M. Omkar, Smt. M Swarajyam (Tungaturthy) :— Will the Minister for Works be pleased to state :

(a) The No. of new Railway lines to be laid in the State which were proposed by our State Government to the Union Government : and

(b) The response from the Union Government in this regard?

నిర్మాణాల శాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి) :—

(ఎ), (బి) రాష్ట్రంలో 5 కొత్త రైలు మార్గాలు వేయాలని ప్రతిపాదనలు పంపగా రైల్వే బోర్డు వాటిలో కొత్త రైలు మార్గాలు వేయటానికి అంగీకరించింది. ఈ పథకాలు అన్నింటి పని జరుగుతున్నది.

(శ్రీ యన్. రాఘవరెడ్డి :— ఇప్పుడు ఆ 5 మార్గాలు యేవేవి? అవలు బీబీనగరు, నడికూడి మార్గం ఎంత కాలానికి పూర్తి అవుతుంది? కేంద్ర ప్రభుత్వాన్ని ఆడిగారా? అది మొదలు పెట్టింది 1974లో. ఇప్పటి వరకు అనలు 10 సంవత్సరాలు కావస్తున్నా మిర్యాలగూడెం–గుంటూరుకు పోయే మద్రాసు రైలు వడిచే వరకు ఎంత కాలం పడుతుంది? కేటాయింపు ఇంత తక్కువ ఎందుకు వుంది? ప్రభుత్వ ఉద్దేశం ఎంతకాలంలో

పూర్తి చేయాలని వుంది? జాప్యం యెందుకు జరుగుతున్నది? ఎంగరా రైళ్ళ పరిస్థితి వివరిస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి,రైల్వే బోర్డుకు సంబంధించినది. స్టేటు గవర్నమెంటు ఎంత వరకూ అంటే పోస్టు ఆఫీస బిజినెస్ తప్ప, ఎవరయినా వచ్చి కొత్త రైలు మార్గం ప్రతిపాదిస్తే బాగుంటే, ఆ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపించడం, తరువాత పర్యవ్యే చేయడం అంతవరకే. ఈ సబ్జక్టు పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదయినా నేను సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తాను. ఇప్పుడు బీబీనగరు–నడికూడి రైలు మార్గం 149 కి.మీ. దానాపు రూ. 14 97 కోట్లు ఖర్చు అవుతుంది. ఇన్వెస్టుమెంటు రూ. 2.69 లాక్స్ కృష్ణా మీద బ్రిడ్జితో కలుపుకుని ఇది 73 కి.మీ. పని పూర్తి అయినది. బీబీనగర్ – నల్లగొండ దాకా, నల్లగొండ–నడికూడి దాకా పోతే వర్క్స్ ప్రోగ్రెస్‌లో వున్నాయి. ఇకపోతే భద్రాచలం–మణుగూరు న్యూ బ్రాడ్‌గేజ్ లైను. ఇది 22–8–83 న గూడ్సు ట్రాఫిక్ అలో చేయడం జరిగింది. తేలుపూరు నుంచి పటాన్‌చెరువు. ఈ వర్క్ ప్రోగ్రెస్‌లో వుంది. మోటమర్రి టు జగ్గయ్యపేట వర్క్ ప్రోగ్రెస్‌లో వుంది. ఈ నాలుగు పనులు జరుగుతున్నాయి. సంగారెడ్డి టు పటాన్‌చెరువు 1983–84 వర్క్స్ ప్రోగ్రామ్‌లో ఇన్‌క్లూడ్ చేశాము. ఈ పని పూర్తి అయి వుండవచ్చు. వర్క్స్ ప్రోగ్రామ్‌లో ఇన్‌క్లూడ్ అయి వుంది కాబట్టి.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— బీబీనగరు–నడికూడి ఎంతకాలంలో పూర్తి చేస్తారు? ఇప్పటికి ఎంత కాలం గడిచింది? అసలు రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ నుంచి హైదరాబాద్‌కు నెలకు రూ. 20 లక్షలు ఆదాయం వస్తుంది. 20 లక్షల ఆదాయం వచ్చే లైన్ కంప్లీట్ చేయడానికి రాష్ట్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు యేమిటి? వారు చెబుతున్న జవాబు యేమిటి? యేమన్నా వుంటే చెప్పండి? మేము కేంద్ర ప్రభుత్వము వెంట పడతాము?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అందరు కేంద్ర ప్రభుత్వం వెంట పడవలసిందే. ప్రయత్నం చేయవలసిందే. అందులో పార్లమెంటు సభ్యులు అక్కడ ప్రస్తావించడం అవసరం. అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు ప్రయత్నిస్తే బాగుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— మీరు చేసిన ప్రయత్నం.. .. ..

శ్రీ యం. ఓంకార్ :— రాష్ట్ర ప్రభుత్వం యేమైనా ఒక పోస్టాఫీసు మాదిరిగా మాత్రమే వుంది. చేసేది కేంద్ర ప్రభుత్వమే అంటున్నారు. అసలు కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో రైల్వే లైన్‌లను అభివృద్ధి చేసే విషయమై దానికి గైడ్‌లైన్స్ వున్నాయా? రాష్ట్రానికి ఏమయినా చిన్న చూపు జరిగిందా? అసలు రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన వివరాల ప్రకారంగా చూస్తే ఇంత వత్త నడకలో మన కార్యక్రమాలమ

చూస్తూ వున్నప్పుడు యే విధమైన చర్యలు తీసుకున్నారు? కేంద్ర ప్రభుత్వం తప్పుడు ఈ పనులు పూర్తి చేయడానికి తీసుకున్న చర్య యేమిటి? ఇకముందు తీసుకోదలచేటివి యేమిటి?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— రాష్ట్ర ప్రభుత్వం యెప్పటికప్పుడు యే రిప్రజంటేషన్స్ వచ్చినా వారికి పంపించడం, పర్సూ్యా చేయడం జరిగింది. ఇప్పుడు మాచెర్ల - గుంటూరు రైల్వే లైన్ బ్రాడ్‌గేజ్‌గా మార్చే పని జరుగుతూ వున్నది. ఇవిగాక పది లైన్‌లలో తొమ్మిది లైన్లు సర్వే జరుగుతున్నాయి. ఒకటి సర్వే చేయడానికి శాంక్షన్ అయివుంది. ఆ పని కూడా చదివి వినిపించమంటే వినిపించుతాము.

శ్రీ యం. ఓంకార్ :— రాష్ట్రాలలో రైల్వే లైన్‌లు అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి యేమైనా గైడ్ లైన్స్ వున్నాయా? ఇది రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసా? కేవలం మనది పోస్టాఫీసు బాధ్యత అనే రకంగా చెలవిచ్చారు. అది సరయినటువంటిది కాదా? మనకు న్యాయంగా రావలసినవి రాబట్టుకోవడానికి ఈ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు. తీసుకున్న చర్యలు యేమిటి? ఆ పది లైన్‌ల పేర్లు యే స్టేజీలో వున్నవి చెప్పండి?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— పటాన్ చెఱువు నుండి పెద్దపల్లి రైల్వే లైన్ సర్వే పూర్తి అయింది. నిజాంబాద్ నుండి రామగుండం వయా జగిత్యాల, కర్నూలు టౌన్‌నుండి గుంతకల్ వయా ద్రోణాచలం, నంద్యాల నుండి ఎర్రగుంట్ల సర్వే జరుగుతున్నది. క్రిష్ణా నుండి వికారాబాద్, మాచెర్ల నుండి రాయచూర్ వయా గద్వాల్ సర్వే జరుగుచున్నది. విడుబ్రోలు నుండి విజాంపట్టణం సర్వే శాంక్షన్ అయింది. సర్వే పని చేపట్టాలి. ఇది కూడా సర్వే జరుగుతున్నది. Survey taken up for conversion of Metre Guauge line Tirupathi to Pakala a Parallel B.G. line and Parbhani to Pune from M.G. to B.G. Fresh survey for B.G. line to Pimpalkothi.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— జగ్గయ్యపేట నుండి మోటుమర్రి రైల్వేలైను ప్రారంభించుతామన్నారు. జగ్గయ్యపేటలో సిమెంటు ఫ్యాక్టరీలు అధికముగా వుండటం దృష్టిలో పెట్టుకుని యీ రైల్వే లైను నిర్మాణం సంకల్పించిన మాట వాస్తవమేనా? ఎప్పుడు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వము అనుకుంటున్నది? ఎంత వ్యయం అవుతుందని అంచనా వేశారు? ఈ సంవత్సరం దానికిగాను యెంత మొత్తం కేటాయించారు? మీ దగ్గర యేమైనా సమాచారం వుందా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— మోటుమర్రి నుండి జగ్గయ్యపేట పొడవు (లెంగ్త్) 31 కిలోమీటర్లు, ఎస్టిమేట్ 8.75 కోట్లు. పని ప్రోగ్రెస్‌లో వుంది.

శ్రీ డి. సత్యనారాయణ (నిజామాబాద్) :— ప్రతిదానికి సర్వే జరుగుతున్నదని చెబుతున్నారు. కానీ యీ సంవత్సరం క్రొత్త బడ్జెట్‌లో మన రాష్ట్రానికి ఎన్ని క్రొత్త

రైల్వే లైన్లు శాంక్షను యివ్వడం జరిగింది? కలకత్తా, దాంటే మరియు పుద్రాను పట్టణాల లోపల, తిరిగే దానికి నపరేట్ డీలక్సు రైల్వే లైను వుంది. ఆ విధంగా హైదరాబాద్ పట్టడానికి ప్రపోజల్స్ యేమైనా వున్నాయా? అంతే కాకుండా రాష్ట్రానికి న్యాయం జరుగుతున్నదని, తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నదని చెప్పి కాంగ్రెస్ వాళ్ళు గగ్గోలు పెడుతున్నారు. మన రాష్ట్రానికి యం.పి.లు యేమి సహాయం చేస్తున్నారు? రాష్ట్ర ప్రభుత్వంమీద యేమైనా వత్తిడి తెస్తున్నారా? వీటిలోపల యీవాళ మన రాష్ట్రానికి కేటాయించిన రైల్వే లైన్లు చాలా తక్కువుగా వున్నాయి కాబట్టి కనీసం మొదలు పెట్టినవి అయినా యెంత కాలంలో పూర్తి చేస్తారు? హైదరాబాదు చుట్టూ ఎలక్ట్రిక్ సబర్బన్ రైలును ఎప్పుడు మొదలు పెడతారనేది చెప్పండి?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ట్విన్ సిటీస్‌లో సబర్బన్ రైలు విషయం కేంద్ర ప్రభుత్వం మీద రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి చేస్తూనే వున్నది. ఇది ఎనిమిది బిట్లుగా వుంది. ఎనిమిది బిట్లల్లో రెండు బిట్లు మంజూరై పని జరుగుతూ వుంది. ఇంతా ఆరు బిట్లు మంజూరు కాలేదు. ఇప్పుడు ఆరు బిట్లు త్వరగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వము పర్‌స్యూ చేస్తున్నది. మిగిలిన రైల్వే లైన్ ప్రాజెక్టు విషయం కూడా రాష్ట్ర ప్రభుత్వం తొందర పెడుతూవుంది. కాపీ కేంద్ర ప్రభుత్వం రైల్వే బోర్డు చేయవలసిన పని ఇది. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో పెట్టే కార్యక్రమం కాదు.

శ్రీ కె. రాజిరెడ్డి (హుజరాబాదు) :— 35 సంవత్సరాల పరిపాలనలో ఆంధ్ర ప్రాంతంలో రైల్వే లైను మనకు జరుగలేదు. 15 సంవత్సరాల నుండి పటాన్‌చెరువు పెద్దపల్లి, రైల్వే లైన్‌లు పడుతున్నాయి సర్వే ఆయిందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. మంత్రిగారు కూడా సర్వే లైన్ అయిందని చెబుతున్నారు. సర్వే ఆయింది కాగితాల మీద అయిందా? పని జరుగుతుందని మాకు నమ్మకం లేదు. 15 సంవత్సరముల నుంచి రైల్వే లైనులు వస్తున్నాయంటున్నారు. ఏది ఏమైనా రైల్వేలైను వేస్తారా లేదా? కరీంనగర్ జిల్లాలో గోదావరి ఖని వున్నది. సింగరేణి కాలరీస్ వున్నవి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, పటాన్‌చెరువు, పెద్దపల్లి రైల్వే లైను 208.23 కిలో మీటర్లు. దీని సర్వే ఎస్టిమేట్ 18.58. అసలు ఎస్టిమేట్ రూ. 95,67,37,495 లు. ఇది సర్వే పూర్తి అయింది. సర్వే రిపోర్టు రైల్వే బోర్డుకు 31_12_81 నాడు కన్సిడరేషన్‌కు పంపించినారు. ఇంతవరకు మంజూరు కాలేదు అని తెలుస్తున్నది. మంజూరు అయిన తరువాత మొదలు పెడతారు.

శ్రీ యస్.వి. సుబ్బారెడ్డి (ఆళ్ళగడ్డ) :— నంద్యాల _ ఎర్రగుంట్ల, నంద్యాల_ కొట్నాడి 5 సంవత్సరముల నుంచి సర్వే జరుగుతోంది. ఇంత వరకు రాయలసీమలో ఒక్క కిలోమీటర్ కొత్త రైల్వే లైను వేయలేదు. ఈ 2 లైన్స్ సర్వే ఎంత దూరం వచ్చింది? ప్రభుత్వం తీసుకొంటున్న చర్య యేమిటి?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నంద్యాల–ఎర్రగుంట్ల సర్వే 13–1–83 నాడు శాంక్షన్ అయింది. సర్వే జరుగుతోంది. దీని పొడవు 125 కి.మీ.

కుమారి టి. వెంకటరత్నం (చీపురుపల్లి) :— శ్రీకాకుళం జిల్లా హెడ్‌క్వార్టర్స్ దానికి 13 కిలోమీటర్ల దూరములో రైల్వే స్టేషను వున్న విషయం తమకు కూడ తెలిసి నదే. శ్రీకాకుళం నుంచి 1952 నుంచి పార్లమెంటు మెంబరుగా వున్న బొడ్డేపల్లి గోపాలరావుగారు యీ విషయం పార్లమెంటులో రెయిజ్ చేశారో లేకో తెలియదు. 15 సంవత్సరాలుగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. 5 కి.మీ. లైను వేస్తే టౌన్ టచ్ అవుతుంది. ఇంతకుముందు శాసనసభ్యులు చెప్పారు. దీన్నిగురించి ప్రతిపాదన ఏమైనా కేంద్రానికి పంపారా? గోదావరి ఎక్స్‌ప్రెస్ ఇప్పుడు విశాఖపట్టణం వరకు మాత్రమే నడుస్తున్నది. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్టణం నుంచి వెళ్ళడానికి 3 గంటల ప్రయాణం. కనుక గోదావరి ఎక్స్‌ప్రెస్‌ని పలాసా వరకు ఎక్స్‌టెండ్ చేయాలని కేంద్రానికి వ్రాస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఈ ప్రతిపాదన కాగితంపైన వ్రాసి యిస్తే కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి పంపిస్తాము.

కుమారి టి. వెంకటరత్నం :— ఇంతకుముందే ఇవ్వడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ప్రతి జిల్లా గురించి సభ్యులు అడుగు తున్నారు సమాధానం చెప్పడం కష్టము. గౌరవ సభ్యులు వ్రాసి యిస్తే కేంద్రానికి పంపుతాము.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :— వడికూడి–గూడూరు లైను సర్వే జరుగుతోం దన్నారు. ఈ లైనులో కనిగిరి, ఉదయగిరి, పొదిలి మీదుగా పోయేవిధంగా సర్వే జరిపిస్తారా? కనిగిరిలో యుదేనియం వున్నట్లుగా యీ మధ్య పార్లమెంటులో చెప్పారు. కాబట్టి వెనుకపడిన యీ ప్రాంతాల మీదుగా లైను పోయేదానికి సర్వే జరిపిస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ప్రతిపాదన ఏ రూపములో సర్వే జరుగు తున్నదో తెలియదు. నడికూడి–గూడూరు లేక కాళహస్తి కనెక్ట్ చేయాలని సర్వేజరుగు తున్నది. 350 కి.మీ. దూరము. 20–8–81 న సర్వేకు శాంక్షన్ అయింది. సర్వే జరిగి గాని చెప్పలేము.

Sri S. Jaipal Reddy (Kalvakurthy) :— Sir, it is a legitimate expression of interests in the development of Railways in the State. But if all the Members are allowed to make suggestions and put questions on this vital question as part of the question-hour, one hour will not suffice. You may therefore allow an hour discussion or discussion for two hours on this question.

Mr. Speaker :— All right. I will allow one hour discussion.

శ్రీ నల్లచెరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఏదయినా నాన్ అఫీషియల్ రిజల్యూషన్ రూపములో పెట్టి పాస్ చేసి రైల్వే బోర్డుకు, కేంద్రానికి పంపితే ప్రయోజనం కాని పనము చర్చించుకొంటే ఏమి ప్రయోజనం వుంటుంది? అందుచేత అన్ని పార్టీలవారు కలిసి ఒక నాన్‌అఫీషియల్ రిజల్యూషన్‌ని డిస్కస్‌చేసి కేంద్రానికి పంపితే బాగుంటుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల) :— ఇక్కడ మనకు సంబంధం లేనివి అఫీషియల్ రిజల్యూషన్స్ పెట్టడం అలవాటు అయినది. దీనికి కూడ ఒక అఫీషియల్ రిజల్యూషన్ పెడితే బాగుంది.

Construction of Bridge Across the River near Sadasivapuram, Khammam District

157—

*2612-(O)-Q.—Sarvasri Md. Rajab Ali (Shujatnagar), B. Bhupathi Rao (Palair) and V. Abbaiah (Burgampahad) :— Will the Minister for Works be pleased to state;

(a) whether it is a fact that on account of the failure to construct a bridge across the river near Sadasivapuram, Khammam district, the people of nearly four villages are facing inconveniences;

(b) whether it is also a fact that representations have been made to the Minister to sanction the bridge; and

(c) if so, when the work of the bridge will be taken up?

పంచాయత్‌రాజ్ శాఖమంత్రి (శ్రీ కె. రామచంద్రరావు) :— (ఎ) అవునండీ.

(బి) అవునండీ.

(సి) రోడ్డు వేయడానికి కావలసిన భూమిని విరాళంగా యిచ్చిన తరువాత నిధులు సమకూర్చినపుడు పనిని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ బి.హెచ్. భూపతిరావు :— దీనికి కావలసిన స్థలము విరాళంగా యిస్తే గాని ప్రభుత్వం రోడ్ వేయడం సాధ్యంకాదని చెబుతున్నారు. రోడ్ వేసుకొంటూ పోయి పుణ్యాన వంతెన కట్టాలి. లేకపోతే అనాసాగరం, సదాశివపురం, మొత్తుగూడెం నుంచి బయటి ప్రపంచానికి రావడానికి అవకాశం లేదు. నేలకుంటపల్లి నుంచి ఎరువులు తీసుకు రావాలంటే వందల రూపాయలు ఖర్చు అవుతుంది. ఆ భూములన్నీ హరిజనులకు పట్టా భూములు. వారు ఫ్రీగా యివ్వడం సాధ్యం కాదు. ఈ స్కీముకు యిప్పటికి యెన్ని లక్షలు కేటాయించారు?

శ్రీ కె. రామచంద్రరావు :— 4 గ్రామాలు లెంగ్త్ 6 కి.మీ. ఇప్పటికి 1.5 కి.మీ. వేయడం జరిగింది. పంచాయతీ రాజ్ వ్యవస్థ లాండ్ అక్వైర్ చేసే అవకాశం లేదు. ఆ భూమిని ఫ్రీగా యిస్తే తప్ప చేయడానికి లేదు. కల్వర్ట్‌కి, రోడ్‌కి అన్నింటికి 12 లక్షలు ఎస్టిమేటు సిద్ధముగా వుంది. వంతెన నిర్మాణానికి 8 లక్షలు ఎస్టిమేటు చేయడం జరిగింది. ఎస్టిమేట్స్ సిద్ధముగా వున్నాయి.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— సాగర్ చుట్టూ వచ్చిన తరువాత ఊదుగాలు వుంది. 10, 15 రోజుల వరకు బయట ప్రపంచముతో సంబంధం లేని పరిస్థితి వుంటుంది. కొండపల్లినుంచి ఖమ్మం రావాలన్నా దేవుని కెరుక. నాచేపల్లి, అక్కడున్న ఇతర గ్రామాల పరువులు కూడ బయటకు రావు. డబ్బు లేనిది కాంపౌండ చేయడం భావ్యం కాదు.

శ్రీ కె. రామచంద్రరావు :— డబ్బు సమస్యకాదు. ఎస్టిమేట్స్ సిద్ధము చేయడం జరిగింది. భూమి ఎలా తీసుకోవాలనే ప్రయత్నము జరుగుచున్నది. ఆ ప్రాంతములో ఈ వసతి కల్పించాలనే పరిశీలన జరుగుతోంది.

శ్రీ బి.హెచ్. భూపతిరావు :— హరిజనులు వారి భూమిని ఫ్రీగా యివ్వడం సాధ్యం కాదు. 35 సంవత్సరాల నుంచి హక్కుల్ని కల్పిస్తూవున్నారు. ఇంకొక 5 లక్షలు మంజూరు చేస్తే ఆ భూమిని కొనవచ్చు. పంతెన చేయవచ్చు.

శ్రీ కె. రామచంద్రరావు :— ఈ లాండ్ ఎవిధంగా ఎసుకోవాలనేది ఆలోచనలో వుంది. పంచాయతీ రాజ్ వ్యవస్థ లాండ్ అక్విజ్ చేయడం యిబ్బందిగా వుంది.

Mr. Speaker :— I am postponing the next question No. 158 at the request of the Member.

(Qn. No 158 was postponed)

Misappropriation By The House Keeper In Students' Hostel, Warangal

159—

*2589—(H)—Q— Sarvasri M. Jagannadham (Wardhannapet), J. Prasada Rao (Sathupalli) and P. Rajam (Nerella) :— Will the Minister for Social Welfare be pleased to state :

(a) Whether it is a fact that the students hostel affiliated to the Government Ayurvedic Medical College, Warangal which has been managed by the social welfare department for the last three years has been closed during this academic year : and

(b) Whether it is also a fact that it was proved in the enquiry conducted by the Social Welfare Officer that the house keeper of the hostel had misappropriated an amount of Rs. 26,000; the action taken there on?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :—

(ఎ) లేదండీ. (బి) లేదండీ.

శ్రీ బి. సమ్మయ్య :— ఈ పేరుతో కాక మరో పేరుతో వచ్చం జరిగిందా? జరిగినట్లు రిప్రజంటేషన్స్ వున్నాయి. జరగలేదని మంత్రిగారు అంటున్నారు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— ఇంటవరకూ ఎటువంటి రిప్రజంటేషన్స్ రాలేదు. ఈ ప్రశ్న వెనిన తరువాత డెప్యూటీ డైరెక్టర్‌ను యేమి జరిగిందో తెలుసు కోవలసిందని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. వారు మిస్ అప్రాప్రియేషన్ జరగ లేదని చెప్పారు. ఇటువంటి మిస్ అప్రాప్రియేషన్ జరిగిందని స్టూడెంట్సు తెలియ జేశారు. జరిగిందని ఖచ్చితంగా సభ్యులు తెలియజేస్తే డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ చేత ఎంక్వయిరీ జరిపించి రిపోర్టు తెప్పిస్తాను.

శ్రీ టి. సీతారామ్ (ఆముదాలవలస):— మన రాష్ట్రంలో ఎన్ని వసతి గృహాలు అద్దె గృహాలలో వున్నాయి? ఎక్కడెక్కడ వున్నాయి?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— దానికి ప్రత్యేక ప్రశ్న వేయండి. వీరు రెంటెడ్ బిల్డింగులో లేరు. కాలేజ్ అటాచ్డ్ హాస్టల్‌లో వున్నారు.

శ్రీ యం. ఓంకార్ :— మేము ఖచ్చితంగా చెబితే డైరెక్టరు చేత ఎంక్వయిరీ చేయిస్తామని చెబుతున్నారు. మంత్రిగారే ఆ బాధ్యత తీసుకోవాలి. దుర్వినియోగం జరగలేదని కానీ, లేదా మాకు సంతృప్తికరంగా లేదని కాని తెలియచేయాలి.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— డెప్యూటీ డైరెక్టరుగారు పంపిన సమాధానం సంతృప్తికరంగా లేదు కనుక డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్‌ను పంపించి విచారణ చేయిస్తాను.

Misappropriation Of Mosque Property At Madanapally By Its Nominee

160—

*2612—(Y)—Q.— Sarvasri A. Madan Mohan (Siddipet), Y.S. Rajasekhara Reddy, D.L. Ravindra Reddy, D. Sripada Rao (Manthani), B. Gopal (Punganuru), A. Narendra (Himayatnagar) and K.P. Reddiah :— Will the Minister for Tourism be pleased to state :

(a) Whether it is a fact that the mosque committee i.e., Anjuman-I Hamdard-Islam Sarai, Madanapally Chittoor district has purchased some property in 1921 and taken over by the Wakf Board by appointing a nominee Mr. Reddy Dasthagiri Saheb and later his son Mr. Reddy Sikinder Saheb :

(b) Whether it is a fact that Mr. Reddy Shakir Saheb claimed this property as private one which was rejected by the Hon'ble Court and decided in favour of Wakf Board :

(c) Whether it is also a fact that Mr. Reddy Sikinder Saheb and his father late Reddy Dasthagiri Saheb misappropriated the Wakf funds :

(d) Whether it is a fact that the A.P. Wakf Board nominated a New Managing Committee for this mosque and whether the President is the brother of Reddy Sikinder Saheb, who misappropriated huge amount of the above mosque : and

(e) If so, whether the Government is willing to appoint a Commission to prove allegations with regard to mosque property?

Minister for Wakfs and Tourism (Sri Mohd. Shakeer) :—

(a) Yes sir. But it is not correct that Wakf Board has neither taken over the property or nominated Sri K. Dastagiri Saheb and later his son Mr. Reddy Sikandar Saheb.

(b) Yes sir. The Committee formed by the local muslims has been defending the case.

(c) Neither Sri R. Sikindar nor his father rendered accounts of the institution to the Wakf Board, since its inception.

(d) Yes sir.

(e) The Wakf Board has already initiated enquiry into the affairs of the mosque, and Anjuman-e-Hamdard-e-Islam on 9-2-84. On receipt of the report further action will be taken.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— వక్ఫ్ బోర్డు యొక్క మొత్తం ఆస్థి విలువ యెంత? రెడ్డి సికిందర్‌సాబ్ అను వ్యక్తి హైకోర్టు వరకూ వెళ్ళి అది తన ఆస్థి అని క్లెయిమ్ చేసిన మాట వాస్తవమా? ఈ కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1983లో రెడ్డి సికిందర్‌సాబ్‌కు హుకూర్ ఇస్తూ అధికారం హస్తగతం చేసిన మాట వాస్తవమా? రెడ్డి సికిందర్‌సాబ్‌కు, ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నత స్థానాలలో వున్న వ్యక్తులకు గల సంబంధం యేమిటి?

శ్రీ మహమ్మద్ షాకీర్ :— భూమి తన స్వంత భూమిగా ప్రకటిస్తూ సికిందర్ సాబ్ 1969లో జిల్లా మున్సిఫ్ కోర్టులో సూట్ ఫయిల్ చేశారు. లోకల్ ముస్లిమ్స్ ఈ సూట్‌ను యెదుర్కొని న్యాయస్థానంలో గెలుపొందారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— ఆయన క్లెయిమ్ చేస్తూ హైకోర్టుకు వెళ్ళిన మాట వాస్తవమా? ఈ ప్రభుత్వం రెడ్డి సికిందర్‌సాబ్‌కు దాని హక్కులు దత్తం చేసిన మాట వాస్తవమా? ప్రభుత్వంలో ఉన్నత పదవులలో, ఈ శాఖకు సంబంధించిన మంత్రిగారికి కాని, అధికారులకు గాని సికిందర్‌సాబ్‌కు వున్న బంధుత్వం యేమిటి? సంబంధం యేమిటి? ఆయన వక్ఫ్ బోర్డు ఆస్థి దుర్వినియోగం చేసిన మాట వాస్తవమా?

శ్రీ మహమ్మద్ షాకీర్ :— వక్ఫ్ బోర్డు స్థాపించినప్పుడు సికిందర్‌సాబ్ అకౌంట్సు చూపలేదు. ఇప్పటి వరకూ విచారణ జరగలేదు. 9-2-84 వాడు

ఎంక్వయిరీ జరపటానికి ఉత్తర్వులిచ్చాము. ఆ రిపోర్టు రాగానే విషయాలు తెలుస్తాయి. వారి బంధువులెవరో చెబితే చర్య తీసుకుంటాము.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (మదనపల్లి) :— అధ్యక్షా, యిది మాస్క్ కాదు. షాపింగు కాంప్లెక్సు. రెడ్డి దస్తగిరిసాబ్ పబ్లిక్ నుండి ఫండ్స్ వసూలు చేసి కట్టారు. హైకోర్టు ఇది పబ్లిక్ ప్రాపర్టీ అని డిక్లేర్ చేసింది. మదనపల్లిలో జుమ్మామసీద్ వుంది. దానికి లక్షల ఆస్తి వుంది. కాంగ్రెసు పార్టీ వున్నప్పుడు వేసిన కమిటీ కంటిన్యూ అవుతున్నది. లక్షల రూపాయల ఆస్తిని అమ్మారు. ఈ రెంటిని ప్రభుత్వము తీసుకుంటుందా?

శ్రీ మహమద్ షాకీర్ :— వారి కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ వేస్తామని అనుకుంటుంటే పాత కమిటీ వారు హైకోర్టులో రిట్ వేసి స్టే తెచ్చుకున్నారు. ఆస్థులు స్వాధీనం చేసుకోటానికి వక్ఫ్ బోర్డు ప్రయత్నిస్తున్నది. 9-2-84 నాడు ఎంక్వయిరీకి ఆర్డర్ వేశాము. త్వరలో విచారణ పూర్తి అవుతుంది.

శ్రీ యస్. జయపాల్‌రెడ్డి :— రెడ్డి సికిందర్‌సాబ్ వక్ఫ్ బోర్డు ప్రాపర్టీని తన స్వంత ప్రాపర్టీగా క్లెయిమ్ చేశారు. ఆయన మీద మిస్‌అప్రాప్రియేషన్ చార్జీలు వున్నాయి. అలాంటప్పుడు ఆయన సోదరుడ్నే కమిటీ అధ్యక్షుడిగా వేశారా? వేస్తే యెందుకు వేయవలసి వచ్చింది?

శ్రీ మహమద్ షాకీర్ :— సోదరుడ్ని వేసిన మాట వాస్తవమే. రెడ్డి సికిందర్‌సాబ్ అకౌంట్సు చూపలేదు. మిస్‌అప్రాప్రియేట్ చేశారని ఇప్పటి వరకూ తెలియదు. ఇప్పుడు విచారణ చేయిస్తున్నాము.

శ్రీ యస్. జయపాల్‌రెడ్డి :— వారు స్వయంగా ఒప్పుకున్నారు, ఆయన వక్ఫ్ బోర్డు ప్రాపర్టీని తన స్వంత ప్రాపర్టీగా మార్చుకోవాలని కోర్టు ద్వారా ప్రయత్నించాడు, విఫలం అయ్యాడు అని. అకౌంట్సు చూపలేదు. అటువంటప్పుడు ఆయన సోదరుడినే యెందుకు అపాయింట్ చేశారు? ఆ కమిటీని సూపర్‌సీడ్ చేస్తారా?

శ్రీ మహమద్ షాకీర్ :— రెడ్డి సికిందర్‌సాబ్ తప్పుడిని వేసిన మాట వాస్తవమే. పాత కమిటీ వారు స్టే తెచ్చుకున్నారు. కమిటీ పని చేయడం లేదు. వక్ఫ్ బోర్డు స్వయంగా పని చేస్తున్నది.

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, ఆగస్టు.1983లో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కమిటీని వేసింది అన్నారు. రెడ్డి సికిందర్‌సాహెబ్ బ్రదర్‌ను నియుక్తి చేశారన్నారు. అలా చేయడానికి కారణం యేమిటి? ఆ వ్యక్తికి మంత్రిగారికి సంబంధం వుందా? ఆ కమిటీలో వేసినటువంటి సభ్యులు యెవరు? వారందరు కూడ ఈయన ఎస్‌మెనా? సికిందర్‌సాహెబ్ పేరు మీద మిస్సప్రాప్రియేషన్ ఆరోపణలు వున్నవి. అలాంటి

సమయములో ఆయన కుటుంబములో నుండి యీ సభ్యుడిని తీసుకోవలసిన అవసరం యేమి వచ్చింది? రెండవది, వక్ఫ్ బోర్డు ల్యాండును మసీదు కమిటీ పర్చేజ్ చేసింది గాని నామినేట్ చేయలేదని మంత్రిగారు అన్నారు. అలాంటప్పుడు ఆ వ్యక్తి కోట్టకు పోవలసిన అవసరం యేమి వచ్చింది, పొసెషన్‌లో లేదు గదా? కోర్టు లది వక్ఫ్‌బోర్డు ల్యాండు అని తీర్పు యిచ్చిన మాట వాస్తవం అంటున్నారు. ఆ తీర్పు వచ్చిన తరువాత వక్ఫ్ బోర్డు యెందుకు ఛేకప్ చేయలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఈ సమస్యలన్నీ పెండింగులో పెట్టుకొని ఉండడం వల్లనే సభలో మరల చర్చకు రావడం, నోటీసులు యివ్వడం జరిగింది. భాస్కరరావుగారు సంభాషణలు జరుగుతున్నాయని చెప్పినారు. ఎందుకు జరుగుతున్నాయి? దీనిని అనవసరంగా వాయిదా వేయడం వల్లనే సంభాషణలు జరుగుతున్నాయి; యిప్పుడు సభలో మరల చర్చకు రావడం జరిగింది. రాజారాంగారు మంత్రిగా ఉండగా యీ సమస్య మీద సభలో చర్చించడం జరిగింది. ఇప్పుడు కూడా యివి ఎస్.సి. ఎస్.టి. పోస్టులు వారు దొరకడం లేదు కనుక ఖాళీగా పెట్టినామన్నారు. అప్పటి నుంచి సూపర్‌న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేయాలని ఆలోచన బోర్డుకు లేదా? సబ్ ఓవర్‌సీర్స్ పోస్టులు విషయం చూడండి? ఇప్పుడు మంత్రిగారు 96 పోస్టులు పైన ఖాళీగా ఉన్నాయని చెప్పినారు. వాటికి డిప్లమాహోల్డర్స్ అర్హులు. ఎందుకు పూర్తి చేయలేదు? అంటే. We are taking steps. అంటారు. వాటికి ఎస్.టి. ఎస్.సి. అడ్డం వచ్చిందా? ఈ 96 సబ్ ఓవర్‌సీర్స్ పోస్టులు యెందుకు పూర్తి చేయలేదు? దీనికి యెవరు కారకులు? ఈ విధంగా ఒక యిస్యూకు యింకొక యిస్యూ అన్నీ ఫ్రస్ట్రేట్ అయి వారు యీనాడు సమ్మె చేస్తామనే పరిస్థితికి పోయినారు. ఈ పే స్కేల్స్‌లో ఉన్న తేడాలను తొలగించడం వెంటనే సబ్ ఓవర్‌సీర్సు పోస్టులు పూర్తి చేయడం ఆ సూపరున్యూమరీ పోస్టులు వారికి క్రియేట్ చేసి వారికి అన్యాయం జరగకుండా చూడాలి. వీటిని అన్నిటిని యెంత తొందరగా వీలయితే అంత తొందరగా ప్రభుత్వం పరిష్కరించి మరల సభకు తెలియచేయవలసిన అవసరం ఉంది. వారు హామీ యిస్తారని అనుకున్నది, అది జరుగుతూ ఉంటుంది. వీరు ఉండగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇప్పటివరకు అమలుజరగ లేదు. ఇప్పుడు వారు నిర్ణయం తీసుకుంటే యెంతకాలం పడుతుందో తెలియదు. I request the Minister to see that the decisions taken are implemented immediately.

శ్రీ ఎన్. భాస్కరరావు :— ప్రభుత్వం యెంత ఆవేదనగా ఉందంటే యీ ఇస్యూ వెంటనే అమలు జరపాలని, ఈనాడు ముఖ్యమంత్రిగారికి ప్రోగ్రాం లేకపోయినా వారూ, నేను 3 గంటలకు ఎలక్ట్రిసిటీ బోర్డుకు వెడదామనుకున్నాము. ఈ విషయంతో

యెందుకు ఆలస్యం జరుగుతున్నది? ఇంత క్రితం, యీ ప్రభుత్వమే కాదు, మధ్యలో యెన్నో నిర్ణయాలు తీసుకున్నాము. ఒకటి కూడా వీరు అమలు చేయడం లేదని పిటీష నులు ఇస్తున్నారు. ఎక్కడ యీ పొరబాటు జరుగుతున్నదో తెలుసుకోవాలని బోర్డుకు యీనాడు 3 గంటలకు పెదుతున్నాము. ఆ విధంగా వెళ్ళి అక్కడ కొంతమంది ఆపోజి షన్ పార్టీ వారిని ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్కరిని రమ్మనమని కోరడం జరిగింది. వారి యిబ్బందులు చెబితే అక్కడ కొన్ని సాధ్యమైనంతవరకు తేల్చి వేయడం లేకపోతే సంభాషణలు జరపడం జరుగుతుంచని గౌరవసభ్యులకు తమ ద్వారా హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— 1960 లోనే యీ అసిస్టెంటు డివిజనల్ ఇంజనీర్లకు, అడిషినల్ అసిస్టెంటు ఇంజనీర్లయొక్క ప్రమోషన్స్ విషయంలో 3:1 గా మార్చడానికి అంగీకరించి లిఖితపూర్వకంగా మీరు హామీ ఇచ్చి అమలు జరపలేదని అంటున్నారు. లిఖితపూర్వకంగా హామీ 1969లో ఇవ్వబడింది. రెండవది, ఎస్.సి. ఎస్.టి. అభ్యర్థులు రాకపోవడం వల్ల వాటిని లట్టిపెట్టడం పంచిదే. సరియైన పద్ధతే. కాని ఎస్.సి., ఎస్.టి.లు ఉత్తీర్ణులై నిరుద్యోగులుగా ఉన్నారు. వారిని మీరు ఎంప్లాయ్‌మెంటు నుంచి స్పాన్‌సర్ చేయడం లేదు. ఆ విషయంలో వారిని రిక్రూట్ చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటారా? మూడవది, బి.ఎన్. రామన్‌గారు సెక్రటరీగా ఉన్న సమయంలో కొన్ని స్కేల్స్ నిర్ణయించినారు. ఈ ఎలక్ట్రిసిటీ బోర్డులో కొన్ని సెక్షన్స్‌కు ఆ స్కేల్స్ వర్తింపచేసి కొన్ని సెక్షన్స్‌కు వర్తింప చేయకుండా ఉన్నారు. అది నిజమేనా? నిజమయితే యే చర్యలు తీసుకుంటారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— లిఖితపూర్వకమైన అగ్రిమెంటు ఉందని గౌరవ సభ్యులు ఓంకార్‌గారు అంటున్నారు. ఆఫీసర్సును అడిగితే అటువంటిది లేదని అంటు న్నారు. అటువంటిది కనుక లిఖితపూర్వకమైనది యేదైనా అగ్రిమెంటు ఉంటే అమలు చేయకపోతే అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఎటువంటి పొరబాటు జరగదు. ఎస్.సి., ఎస్.టి. ఖాళీలను ఆట్లా భర్తీ చేయడానికి లేదు. సూపర్ న్యూమరరీ పోస్టులు క్రియేటు చేయాలి దాని ప్రకారం వారి పోస్టులు వారు వచ్చేవరకు ఆపాలి కనుక రూలు ప్రకారం ఉంచడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :— ఎత్తి పెట్టడం కాదు. వున్నటువంటి క్యాండిడేట్స్‌ని తీసుకోవడం లేదు. బి.ఎస్. రామన్‌గారు వున్నప్పుడు బోర్డులో కొన్ని స్కేల్స్ పెట్టారు. అవి కొన్ని సెక్షన్స్‌కు మాత్రమే వర్తిస్తున్నాయట, కొన్ని సెక్షన్స్‌కు వర్తించడం లేదని అంటున్నారు. కాబట్టి అన్ని సెక్షన్స్‌కు వర్తింపజేస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అపోదృష్టితో పెట్టుకోరాదాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— సూపర్ న్యూమరీ పోస్టులు క్రియేట్ చేసినందువల్ల ఒక నయా పైసా కూడా ఖర్చు కాదు. గత రెండు సంవత్సరములుగా తయారయిన ఆర్డర్సు కూడా ఇంప్లిమెంట్ కాకుండా, జాప్యము జరుగుచున్నది. మంత్రిగారు దయచేసి ఇంటర్ఫియర్ అయి, ఈ ఎంప్లాయ్‌మెంట్ విషయమై త్వరలో పరిష్కరిస్తారా?

శ్రీ యన్. భాస్కరరావు :— అది ఆలోచనలో పెట్టుకొంటాను. వారు బోర్డు ఎంప్లాయీస్ సంఘానికి ప్రెసిడెంటు కాబట్టి, మరొకసారి నేను కోరేది యేమిటంటే, ఇపుడున్న ఎలక్ట్రిసిటీ ఇబ్బందులలో, స్ట్రయిక్ క్రియేట్ చేయవద్దని కోరుతున్నాను.

re : Murder of Batta Pandamma of Kammavaripalem, Naidupeta Taluk, Nellore District.

శ్రీ యన్.టి. రామారావు :— అధ్యక్షా, కమ్మవారిపాలెం గ్రామ వాస్తవ్యురాలు బండి ఆల్లెయ్య చివరి కుమార్తె కీర్తిశేషులైన మస్తానయ్య భార్య ఆయిన బట్టా పాండమ్మ ఉరఫ్ అల్లెమ్మ అనే హరిజన స్త్రీని నాయుడుపేట తాలూకా, విన్నమాల గ్రామానికి చెందిన హరిజనుడైన మస్తానయ్య వివాహమాడాడు. 7 సంవత్సరాల క్రితం ఆమె భర్త మరణించాడు. అప్పటి నుండి ఆమె, కమ్మవారిపాలెంలో ఒక తల్లిదండ్రుల వద్ద వుంటూ, ఆత్తలపాలెంలోని బసిరెడ్డి బలరామిరెడ్డి వద్ద వ్యవసాయ కూలీగా పని చేస్తూ వుండింది. ఆత్తలపాలెం గ్రామానికి చెందిన ముసులూరు అల్లెయ్య అనే హరిజనుడు కూడా అదే ఇంట్లో వ్యవసాయ కూలీగా పని చేస్తున్నాడు. బలరామిరెడ్డి, పాండమ్మతో అక్రమ సంబంధాన్ని పెంచుకొన్నాడు. ముసులూరు అల్లెయ్య, అప్పుడప్పుడు పాండమ్మను బలరామిరెడ్డి వద్దకు తీసుకొనివస్తూ వుండేవాడు. కాగా ముసులూరు అల్లెయ్య, పాండమ్మ పట్ల లైంగికపరమైన అసూయను, దురుద్దేశాన్ని పెంచుకొని, ఈ నేరం జరగడానికి ఒక నెల ముందు, ఆమెకు తన కోరికను తెలియజేశాడు. అందుకు ఆమె నిరాకరించడమే కాకుండా ఆ విషయాన్ని గురించి బలరామిరెడ్డికి తెలియజేస్తానని కూడా బెదిరించింది. అప్పటి నుండి, ముసులూరు అల్లెయ్య ఆమెపై పగబూనాడు. 10-1-1984న సాయంత్రం 7-00 గంటల ప్రాంతంలో బలరామిరెడ్డి ఆమెను అడుగుతున్నాడనే వంకతో అల్లెయ్య ఆమెను తన వెంట తీసుకువెళ్ళాడు. వారు "ఏకసిరి" పి.డబ్ల్యు.డి. చెరువు దగ్గరకు వెళ్ళిన తరువాత అల్లెయ్య ఆమె పట్ల తనకుగల కోర్కెను ప్రకటించగా, అందుకు ఆమె తిరస్కరించింది. దానితో విఫలుడైన అల్లెయ్య ఆమెపై దాడి చేసి కత్తితో ఆమె మెడ మీద, భుజాలు, చేతులు, తల మీద విచక్షణారహితంగా గాయపరిచాడు. ఫలితంగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెను చంపిన మీదట ఆ నిందితుడు ఆమె మృత దేహంపై నుండి బంగారు చెవి కమ్మలను తీసుకుపోయాడు. 11-1-1984 ఉదయాన గ్రామస్థులు ఆమె మృతదేహాన్ని

కనుగొని, ఆమె తల్లిదండ్రులకు తెలియజేశారు. పాండమ్మ తల్లి ఇచ్చిన ఫిర్యాదు పైన, ఐ.పి.సి. 302,379 సెక్షన్ల క్రింద నెం. 11/84 నెంబరు నేరంగా నాయుడుపేట పోలీసు స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేసుకొని వెంటనే దర్యాప్తు చేశారు. శవ పరీక్ష జరిపే నిమిత్తం మృత దేహాన్ని సూళ్ళూరుపేట వైద్యాధికారికి పంపారు. అనేక గాయాలయి, తల ఎముకలు పగిలినందువల్లను, శరీరం మీద రక్త ప్రవాహాన్ని చూచి భయభ్రాంతు రాలు కావడం వల్లను ఆమె చనిపోయి వుండవచ్చునని వైద్యాధికారి అభిప్రాయపడ్డారు. మానభంగం చేసిన లక్షణాలేవీ లేనట్లు కూడా ఆయన అభిప్రాయపడ్డారు. 22-1-1984 తేదీన నిందితుణ్ణి అరెస్టు చేయడం జరిగింది. అతని వద్ద నుండి బంగారు చెవి కమ్మలు, హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్న తరువాత జుడీషియలు రిమాండుకు పంపడం జరిగింది. మధ్యవర్తుల సమక్షంలో నిందితుడు తన నేరాన్ని ఒప్పుకొన్నాడు. ఈ కేసులో నేరారోపణ చేస్తున్నారు. ఊస్వామలు సామూహికంగా ఆమెను మాన భంగం చేశారనేది వాస్తవం కాదు. దీన్ని, వైంగిక అసూయ మూలంగా జరిపిన హత్యగా మాత్రమే పరిగణించవచ్చు.

మృతురాలి తండ్రి, హంతకుల పేర్లను తెలియజేస్తూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ, పోలీసు వారు ఎటువంటి చర్య తీసుకోలేదని అనడం సరికాదు. ఆ గ్రామంలోని హరిజనులు భయాందోళనల మధ్య జీవితం గడుపుతున్నారని అనడం కూడా సబబు కాదు. సుగుణమ్మ, రాజారెడ్డి ఈ హత్యను చేశారనడం వాస్తవం కాదు.

శ్రీ యన్. చంద్రశేఖరరెడ్డి (వెంకటగిరి) :— ధనిక వర్గానికి సంబంధించిన, కోటీశ్వరులైన రెడ్లు స్త్రీని దారుణంగా హత్య చేశారు. బలరామిరెడ్డికి, పాండమ్మకు అక్రమ సంబంధము వున్నది యదార్థము. అల్లెయ్య ఆమెను తీసుకొని వెళ్ళేది యదార్థమే; ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లుగా;. అయితే ఇక్కడున్న పరిస్థితి యేమి టంటే బలరామిరెడ్డి అక్క సుగుణ తన అల్లుడి చెడ్డ నడవడికను ఆరికట్టాలనే ఉద్దే శముతో ఆ స్త్రీని చంపాలనే ఉద్దేశము పెట్టుకొని, ప్రక్కనున్న స్నేహితులుగా వున్న రాజారెడ్డితో సంప్రదించింది. తరువాత, ఆమె అల్లెయ్యతో బలరామిరెడ్డి పిలుస్తున్నాడు అన్నట్లుగా ఆ అమ్మాయిని పిలుచుకొని రమ్మన్నది. ప్రక్కన వున్న దువ్వూరు మధు సూధనరెడ్డి, కాటమరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, నెలవాయి రాజారెడ్డి వీరి ముగ్గురకు కూడా ఆమె తెలియజేయడం జరిగింది. "గట్టి చర్యలు తీసుకోవలెనని, ఆ హరిజన స్త్రీని మట్టుపెట్టకపోతే నా బిడ్డకు రక్షణ లేదని" వారితో చెప్పడం జరిగింది. వెంటనే వాళ్ళందరూ పోయి, ఆ ఊరికి, ఈ ఊరికి మధ్యన వున్న చెరువు దగ్గరకు పోయి నిలబడి వున్నారు. అల్లెయ్య ఆ అమ్మాయిని తీసుకొని వెళ్ళాడు. వీళ్ళందరూ మూకుమ్మడిగా ఆ అమ్మాయిని రేప్ చేసి, మర్డర్ చేశారు. ఇది జరిగిన తరువాత

అల్లెయ్యను ఎస్.ఐ. అరెస్టు చేశారు. కాని అల్లెయ్య ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను లంచము తీసుకొని మాఫీ చేసి, రెడ్ల నందరినీ తొలగించి, అల్లెయ్యను బలి పశువుగా అక్కడ వాడుకొంటున్నారు. దీనిని సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ జరిపితే తప్ప నిజానిజాలు బయటకు రావు. ఎస్.ఐ.ని, సర్కిల్ ఇన్‌స్పెక్టరును అక్కడ వుంచకూడదు. ఇది ఐదు హత్యలు జరిగినపుడు వాళ్ళు అక్కడే వున్నారు. సి.యం.గారు వారి నిధి నుండి వారి కుటుంబానికి నష్ట పరిహారంగా ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ యన్.టి. రామారావు :— నాకు వచ్చిన సమాచారం ఇది. ఇదంతా ముద్దాయి తాను చేసినట్లు ఒప్పుకున్నాడని రిపోర్టులో వుంది. గౌరవ సభ్యులు ఇదేదో కప్పిపెట్టి, అటన్ని డబ్బుతో కొన్నారని తెలియజేశారు. కాబట్టి ఆ విధంగానే సి.బి. సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ చేయిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. పెంచల్ రెడ్డి (సర్వేపల్లి) :— అధ్యక్షా, ఇది నా వియోజక వర్గంలో జరిగిన దారుణ సంఘటన. నేను 11వ తేదీన వారి ఇంటికి వెళ్ళి ఆ అమ్మాయి తల్లిదండ్రులతో విచారించాను. ఆమె "నాయనా, ఉదయం 8 గంటలకు వచ్చి అల్లెయ్య అమ్మాయిని తీసుకొని పోయాడు. మూమూలుగా రోజూ వచ్చి పిలిచినట్లుగానే పిలుచుకొనిపోయాడు" అని అన్నది. బలరామిరెడ్డి తన కూతురును చేసుకొన్నందున ఆయన తన భార్యతో సక్రమంగా సంసారం చేయనందువల్ల, సుగుణ మిగతా వాళ్ళంతా కలిసి ఒక ఎత్తు ఎత్తి ఆ అమ్మాయిని అల్లెయ్య ద్వారా పిలిపించి చంపడం జరిగింది. దానికి కారణం మధుసూదనరెడ్డి, కాటంరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, నెలవాయి రాజారెడ్డి యీ ముగ్గురు కలిసి ఆ అమ్మాయిని మానభంగం చేసి, చంపినట్లు అల్లెయ్య యథార్థంగా చెప్పాడు. నేను మరునటి రోజు పోలీసు స్టేషన్‌కు వెళ్ళాను. ఎలా జరిగిందని ఎస్.ఐ.ని అడిగాను. నా సమక్షంలో, ఎస్.ఐ. సమక్షంలో ముద్దాయి అల్లెయ్య "సుగుణమ్మ నన్ను పిలిపించి నాకు సారాయి పోసి, నేను త్రాగిన మైకంలో వున్నందున వాళ్ళు నా ప్రక్కనే ఆ అమ్మాయిని మానభంగం చేసి, చంపి, కత్తి, గుడ్డలు నా దగ్గర ఇచ్చారు. ఆ అమ్మాయి కమ్మలు తీసుకొని ఇచ్చారు; అని చెప్పాడు. నేరుగా ఆ అల్లెయ్య ఇంటికి పోయి మైకంలో ఇంటి దగ్గర పడుకొన్నాడు. తెల్లవారిన తరువాత, అతని తండ్రి గుడ్డలు, కత్తిని గురించి అడిగితే ఈ విధంగా ఆ అమ్మాయిని ఫలానా వాండ్లు చంపారని, ఆ కత్తి, గుడ్డలు తనకు ఇచ్చారని అన్నాడు. నేరుగా అల్లెయ్య గుడ్డలు, కత్తి తీసుకొని వచ్చి, స్టేషన్‌లో హేండోవర్ చేశాడు. తరువాత ఎస్.ఐ. అతన్ని అరెస్టు చేశాడు. అపుడు ఎస్.ఐ.తో నేను అన్నాను, "ఎస్.ఐ.గారు ఇది చాలా అన్యాయమండీ, అతన్ని వదలిపెట్టి, ముద్దాయిలను అరెస్టు చేయం"డని అంటే "అట్లాగే చేస్తాము" అని చెప్పి, తరువాత వేరే వాళ్ళను ముగ్గురు హరిజనులను తీసుకొని వచ్చి

అరెస్టు చేశారు. ఈ ముగ్గురు రెడ్లు కుమ్మక్కయి, అమాయకుడైన ఆర్లెయ్యను అరెస్టు చేయించారు. నేను స్వయంగా ముద్దాయి దగ్గర ఈ ముగ్గురు రెడ్లు చేసినట్లు విన్నాను. నేను సర్కిల్ ఇన్‌స్పెక్టరుతో చెప్పాను. ముద్దాయి దగ్గర స్టేట్‌మెంట్ సక్రమంగా తీసుకోలేదు. ఎవరినైనా సి.ఐ.డి. ఆఫీసరును పంపి, ముద్దాయి దగ్గర నిజమైన రిపోర్టు తీసుకొని, దాని ప్రకారం వాళ్ళను అరెస్టు చేసి, తగిన చర్య తీసుకోవలెనని కోరుతున్నాను. ఆ అమ్మాయి తల్లిదండ్రులు చాలా పేదవారు. ఆ అమ్మాయి వల్లనే వాళ్ళు బ్రతుకుతున్నారు ముఖ్యమంత్రిగారి సహాయ నిధి నుండి వారికి ఆర్థిక సహాయం చేయవలెనని కోరుతున్నాను.

శ్రీ యన్.టి. రామారావు :— గౌరవసభ్యులకు మనవి చేశాను. తపసి ద్వారా సి.బి.సి.ఐ.డి. ద్వారా తప్పకుండా విచారణ చేయిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :— ఈనాడు రాష్ట్రంలో హరిజనులపై అత్యాచారాలు యెక్కువగా జరుగుతున్నాయి. లనాటి తుళ్‌పూర్ కేసు జరిగిన తరువాత యిపుడు యీ కేసు జరిగింది. ఇవన్నీ ఒక పధకం ప్రకారం జరుగుతూ వుండడం శోచనీయమైన విషయం. ఇపుడు యీ కేసు విషయంలో నిష్పాక్షికంగా న్యాయం బయటికి రావడానికిగాను ఆ ప్రాంతానికి సంబంధించిన సబ్ ఇన్‌స్పెక్టరును ట్రాన్స్‌ఫర్ చేస్తేగాని న్యాయం జరుగదు. ఇక్కడ ఎల్లయ్య అనే ఆయనతో పాటు రాజయ్యగారిని కూడా యీ కేసులో చూపించారు. ముఖ్యమంత్రిగారు యీ కేసు దర్యాప్తుకు సి.బి.సి.ఐ.డి.ని ఎంక్వయిరీకి వేసినందుకు సంతోషిస్తున్నాను. ఎంక్వయిరీ త్వరగా పూర్తి చేయించి దోషులను శిక్షించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్.టి. రామారావు :— ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత న్యాయపరంగా తీసుకోవలసిన యాక్షన్ తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

re : Prevention of Atrocities Against Tribals By Excise Officials and Provision of Basic Facilities.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూలు తెగల జనాభా 31.76 లక్షలు. ఇది రాష్ట్ర మొత్తం జనాభాలో 5.93 శాతం. రాష్ట్రంలో వారి అధిక జనాభా తెలంగాణా ప్రాంతంలో వుంది. ఈ ప్రాంతంలో వారి జనాభా 16.35 లక్షలు కాగా వీరి జనాభా విషయంలో రెండవ స్థానంలో వున్న కోస్తా ఆంధ్రలో 12.85 లక్షలు, మూడవ స్థానంలో వున్న రాయలసీమలో 2.88 లక్షలున్నారు. షెడ్యూలు తెగలతో వున్న 33 వర్గాలలో 30 వర్గాల వారు ముఖ్యంగా తూర్పు కనుమలు, గోదావరి లోయలోని కొండల, అటవీ

ప్రాంతాల్లో వున్నారు. ఎరుకల, యానాది, సుగాలి (లంబాడి) చేర్లు గల మూడు ఆది వాసీవర్గాలు మైదాన ప్రాంతాలలో గ్రామీణ జనభాలో కలసి మెలసి జీవిస్తూ వుంటారు. ఆదివాసీ వర్గాలలో అధిక సంఖ్యాకులు సాంప్రదాయక నివాసాలలో వుంటూ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, అదిలాబాదు మహబూబ్‌నగర్ జిల్లాలలో విస్తరించి వున్నారు.

(Mr Deputy Speaker in the Chair).

2. కొండ ప్రాంతాలు, అటవీ ప్రాంతాలలో సాంప్రదాయక జీవనం చేసే ఆది వాసులు వెనుకబడిన ప్రాంతంలో వుండటమే వారి సమస్య. వీరిని రాష్ట్రంలోని మిగతా వారితో పోల్చినప్పుడు మైదాన ప్రాంతాలలో నివసించే ఆదివాసుల పరిస్థితి గణనీయంగా విభిన్నమైన రీతిలో వుంటుంది. వీరు గ్రామీణ జనాభాతో కలసి మెలసి జీవిస్తూ ప్రయో జనాలను, సమస్యలను ఒకరితో ఒకరు పంచుకుంటూ వుంటారు. వారి పరిస్థితి సాధారణ గ్రామీణ జనాభా పరిస్థితితో పోలిస్తే వ్యత్యాసం అంతగా వుండదు.

అభివృద్ధి అమలు తీరు :—

3. ప్రణాళికా పరమైన అభివృద్ధికిగాను ఆదివాసీ జనాభాను ఈ క్రింద విధంగా వర్గీకరించడమైంది.

(1) అనుసూచిత ప్రాంతాలలోను, అనుసూచిలో లేని ప్రాంతాలకు ఆనుకుని వున్న ప్రాంతాలలోని గుర్తింపు పొంది ఉప ప్రణాళిక ప్రాంతం క్రిందకు వచ్చే ఉభయ ప్రాంతాలలో నివశించే ఆదివాసీ ప్రాంతాల జనాభా 13.97 లక్షలు. ఇవి 8 యేకీకృత ఆదివాసీ అభివృద్ధి ఎజెన్సీలుగా వున్నాయి.

(2) ఉప ప్రణాళికా ప్రాంతం వెలుపల ఆదివాసీ జనాభా అధికంగా వుండే చిన్న చిన్న ప్రదేశాలలో నివశించే వారి జనాభా 3.02 లక్షలతో మూర్పు చేసిన ప్రాంత అభివృద్ధి అమలు కార్యక్రమం వర్తింప చేయడం కోసం గుర్తించడం జరిగింది. వారు వుండే చిన్న చిన్న ప్రదేశాలు 38.

(3) ఆదిమ ఆదివాసి వర్గాలుగా 8 తెగలను గుర్తించారు. ఎందుకంటే ... వారు సాంకేతిక వ్యవసాయ స్థాయికి పూర్వదశలో వున్నందున, వారి అక్షరాస్యత మున్నగునవి తక్కువగా వున్నందు మూలంగాను, ఏ ప్రణాళిక ప్రాంతం లోపలి, వెలుపల జీవించే ఆదివాసీ జనాభా 2.46 లక్షలుంటుంది.

(4) గ్రామీణ జనాభాతో కలసి మెలసి అక్కడక్కడ నివశిస్తున్న ఆదివాసీల జనాభా 12.71 లక్షలు.

4. గతంలో యీ నాలుగు వర్గాలకు ప్రతి వర్గానికి వున్న ఆవసరాల ఆధారం గాను, వనరుల లభ్యతను బట్టి సరయిన కార్యక్రమాలను రూపొందించడం ద్వారా విస్తృత కార్యక్రమాలను చేపట్టడానికి వీలుండే వాతావరణాన్ని సృష్టించడం జరిగింది. 6వ ఉప ప్రణాళికా కాలంలో మొదటి వర్గంలోని జనాభాకు ఉప ప్రణాళిక క్రింద ఆదివాసీ ప్రజలను దృష్టిలో వుంచుకుని ప్రాంతాభివృద్ధి చేపట్టడంతో పాటు సాధారణ రంగం వివిధ శాఖల రాష్ట్ర ప్రణాళిక కృషి దానికి అనుబంధంగా కేంద్రం విడుదల చేసే కేంద్ర సహాయం, వాణిజ్య, సహకార బ్యాంకుల సంస్థాగత ఆర్థిక సహాయంతో ప్రధానంగా అభివృద్ధి సాధించడం జరుగుతున్నది. కేంద్రం అందించే ప్రత్యేక సహాయంతో రూపొందించిన కార్యక్రమాలతో మాత్రమే రెండవ, మూడవ వర్గాలలోని జనాభాకు సహాయం చేయడం జరుగుతున్నది.

4వ వర్గాల జనాభాకు అంటే చెల్లాచెదరైన ఆదివాసీ వర్గాలకు ఆర్థిక సహాయం చేకూర్చే పథకాలను ప్రధానంగా యేకీకృత గ్రామీణాభివృద్ధి పథకాల క్రింద (జిల్లా గ్రామీణాభివృద్ధి పథకాల ద్వారా) ఇతర శాఖల అనుబంధ సదుపాయాల ద్వారా సమకూర్చడం చేయడం జరుగుతున్నది. ఆదివాసీల అభివృద్ధికిగాను సాధారణ సదుపాయాల అభివృద్ధి పథకాలన్నింటిని కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే పథకాలుగా నిర్వహించవలసి వున్నది.

5. పై నాలుగు వర్గాలన్నింటికి హాస్టళ్ళు, స్కాలర్ షిప్పులు, ఆశ్రమ పాఠశాలలు ఆర్థిక సహాయం సమకూర్చే పథకాలు మున్నగు వాటికి మార్జిన్ మైకం సహాయం చేయడం వంటి యేదేని ఇతర శాఖాభివృద్ధి పరిధిలోకి రాని మామూలు పథకాలు ఆదివాసీ సంక్షేమ నిధులతో చేపట్టడమవుతుంది.

6. ఈ నోటీసు సాధారణ విషయాలకు సంబంధించిన విషయమని గౌరవ సభ్యులకు తెలుసు. ఆదివాసీ గ్రామాలకు శివారు గ్రామాలను మంచినీటి బావులు, రోడ్లు, పాఠశాలలు, విద్యుదీకరణ వంటి కనీస సౌకర్యాలు రాష్ట్రమంతటా ఆదివాసీ ప్రాంతాలలోను యేర్పాటు చేయవలసిన బాధ్యత గ్రామీణ నీటి సరఫరా చీఫ్ ఇంజనీరు, పాఠశాల విద్యాశాఖ కమీషనర్, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి, ఆబ్కారీ కమీషనర్‌లపై వుంది. సంబంధిత శాఖలతో సంప్రదించడానికి వ్యవధి తక్కువగా వున్న దృష్ట్యా సంబంధించిన శాఖల నుండి ఇటీవల ఆదివాసీ సంక్షేమ శాఖ డైరెక్టరు సేకరించిన సమాచారం ఈ క్రింది విధంగా వుంది.

1. మంచినీటి బావులు :

ఉప ప్రణాళిక ప్రాంతాలలోని 10517 ఆదివాసీ ప్రాంతాలలో 7897 నివాస ప్రాంతాలకు బావులను త్రవ్వడం జరిగింది. మైదాన ప్రాంతంలోని 1491 ఆదివాసీ/శివారు గ్రామాలకు ఇంకా బావులను త్రవ్వవలసి వుంది.

2. రోడ్లు :

1979-80 సంవత్సరం చివరి నాటికి ఆదివాసీ ప్రాంతాలలో ప్రస్తుతం వున్న రోడ్లు పొడవు 2001 కి.మీ. ఆ రోడ్లును అటవ ప్రణాళికలో మరో 181.93 కి.మీ. వరకూ పొడిగించారు.

3. పాఠశాలలు :

ఆదివాసీ ప్రాంతాలలో పాఠశాలల పరిస్థితి ఈ క్రింది విధంగా వుంది.

	పాఠశాలల సంఖ్య	విద్యార్థుల సంఖ్య	ఉపాధ్యాయులు
1. ప్రయిమరీ పాఠశాలలు	2310	1,24,893	4,157
2. అప్పర్ ప్రయిమరీ పాఠశాలలు	160	40,894	940
3. ఉన్నత పాఠశాలలు	109	36,574	1,418

మైదానప్రాంతంలోని ఆదివాసీ విద్యార్థులకు పైన తెలిపిన విద్యాశాఖ పాఠశాలలో విద్యా సౌకర్యం కల్పించారు. ఆదివాసీ సంక్షేమ శాఖ వారు నిర్వహించిన 436 ఆశ్రమ పాఠశాలలకు అదనంగా చెదురుమదురుగా నివసిస్తున్న ఆదివాసీలకు 234 ప్రాథమిక పాఠశాలలను యేర్పాటు చేశారు.

4. విద్యుదీకరణ :

ఉప ప్రణాళిక ప్రాంతంలోని 2097 గ్రామాలలో, 31-1-1984 నాటికి 1577 గ్రామాలకు విద్యుదీకరణ సౌకర్యం కల్పించారు.

5. ఆబ్కారీ :

30-8-1983 తేదీ గల రెవెన్యూ శాఖ వారి మెమో. నెం. 2534/ టి 1/83.1, లోని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం యే విధమైన చర్మిట్లు లేదా లైసెన్స్ లేకుండానే ఆదివాసులు వారి వారి ఇండ్లలో 5 కి.గ్రా.ల ఇప్ప పువ్వును, 1 ఖి.యల్. సారాయిని, 2 ఖి.యల్.ల కల్లును నిలువ వుంచుకోవచ్చును.

అయితే ఆదివాసీలు సారాయి ఆధీనంలో వున్నందున సారా కాంట్రాక్టర్లు వారిని ఇంకా బాధపెడుతున్నట్లుగా 2-2-1984న జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసీల సలహా మండలి సమావేశంలో తెలియవచ్చింది. షెడ్యూలు ప్రాంతాలు వున్న జిల్లా కలెక్టర్లు అందరూ ఇట్టి కేసుల విషయంలో తీవ్రమయిన చర్య తీసుకోవలసిందిగా కోరడం జరిగింది. ప్రభుత్వం తన అధికారాలన్నిటిని వినియోగించి వారి బాధలను నివారిస్తుంది.

6. రిజర్వేషన్ నియమాన్ని అమలు పరచడం :

ఇందుకోసం నియమించబడిన ఆసిస్టెంట్ కమీషనర్ల ద్వారాను, షెడ్యూలుజాతుల సంక్షేమ విషయాల శాసన మండలి కమిటీల ద్వారాను సక్రమంగా ప్రభుత్వం యీ

విషయాన్ని విఙ్ఞప్తినాత్మకంగా సమీక్షిస్తుంది. 1981 రాష్ట్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల రెండవ లెక్కల ప్రకారం పరిస్థితి క్రమంగా మెరుగవుతున్నది. మొత్తం ఉద్యోగస్థులలో షెడ్యూలు జాతుల ఉద్యోగుల శాతం 1976లో 1.5 శాతం వుండగా 1981లో 22 శాతానికి పెరిగింది ప్రత్యేక శిక్షణ బోధన మున్నగు వాటి ద్వారా శాతాన్ని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

గిరిజన సహకార కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖపట్టణం :

"ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు జాతుల సహకార ఆర్థిక సహాయ, అభివృద్ధి సంస్థ" అనే పేరుతో సహకార సంఘాల చట్టం క్రింద 26-10-1956వ సంవత్సరం నుండి గిరిజన సహకార సంస్థ యేర్పాటు అయింది. విశాఖపట్నం వద్ద ప్రధాన కార్యస్థానంగా ఏర్పాటయిన ఈ సంస్థ 5-4-1957 నుండి పని చేయడం ప్రారంభించింది. ఆ తర్వాత ఈ సంస్థ పేరు 18-2-1970 నుండి "గిరిజన సహకార సంస్థ"గా మార్చబడింది. మధ్య దళారీల బారి నుండి ఆదివాసీలను విముక్తి కలిగించడానికై యేర్పాటయిన సంస్థ ముఖ్య ఉద్దేశాలు ఈ క్రింది విధంగా వున్నాయి :—

(1) ప్రయిమరీ మార్కెటింగు సంఘాల ఏజన్సీ ద్వారా ఆదివాసీలు తెచ్చిన అటవీ ఉత్పత్తులను ఏక మొత్తంగా కొనేసి వాటికి సరయిన మార్కెటు ధరకు విక్రయించడం;

(2) అధిక మొత్తంలో కొనుగోలు చేయడం వాటిని మారుమూల ఏజన్సీ ప్రాంతాలలో 350 డి.ఆర్. డిపోల ద్వారా ఆదివాసీల గృహోపయోగం నిమిత్తం సరఫరా చేయడం;

(3) ఆదివాసీల ఆర్థిక ప్రయోజనాలకు, సంక్షేమానికి తోడ్పడే అట్టి ఇతర కార్యకలాపాలు చేపట్టడం.

(2) గిరిజన సహకార సంస్థను తన లక్ష్యాలను సమర్థవంతంగా అమలుపరచే సంస్థగా రూపొందించే దృష్ట్యా ఈ సంస్థ సమస్యలను పరిశీలించడానికిగాను ప్రభుత్వం 5-1-1981న సాంఘిక సంక్షేమ శాఖ ఆర్.టి. నెం. 451 జి.ఓ. లో ఒక సంఘాన్ని యేర్పాటు చేసింది. కానీ సంఘం ఒకసారి కూడా సమావేశం కాలేదు.1983 జనవరిలో రాష్ట్ర సాధారణ ఎన్నికల దృష్ట్యా సంఘాన్ని త్వరలో పునఃనిర్మించాలని ప్రతిపాదించడమైంది.

కార్పొరేషన్ 31-12-78 తేదీతో అంతమయ్యే లెక్కలను ఆడిట్ చేయడం, ఆడిట్ ధృవ పత్రాలను జారీ చేయడం జరిగింది. 1979, 80, 81 క్యాలండరు సంవత్సరాలకు సంబంధించిన లెక్కల ఆడిట్ చురుకుగా జరుగుతున్నది. ఆ లెక్కలు యీ సంవత్సరంలో తయారు కాగలవు. 31-12-78 సంవత్సరాంతపు తుది ఆడిట్ లెక్కల

ప్రకారంగా 1978 సంవత్సరానికి 70 వేల నికర నష్టం వచ్చింది. 31-12-1978 తేదీ నాటికి సంచిత నష్టం రూ. 157.40 లక్షలు. 30-6-83 నాటికి సమూనా లెక్కల ప్రకారం సంచిత నష్టం రూ. 117.94 లక్షలకు తగ్గింది.

పై వివరణలను బట్టి, మన ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనల మేరకు షెడ్యూలు తెగల వారి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నదని నేను వివరిస్తున్నాను. ఆరవ పంచవర్ష ప్రణాళికలోని మొదటి మూడు సంవత్సరాలకు జరిగిన కేటాయింపు రూ. 8.87 కోట్లు కాగా వర్తమాన సంవత్సరంలోను, రాబోయే సంవత్సరానికి రూ. 16.33 కోట్ల మొత్తాన్ని కేటాయించడం మూలంగా ఇది స్పష్టపడుతుంది. అభివృద్ధి అనేది సుదీర్ఘమైన కృషి. సాధ్యమైనంత త్వరితగతిన వారి జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి యీ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుంది.

శ్రీ డి. రవీంద్రనాయక్ (దేవరకొండ) :— అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు బడ్జెట్ మీద రిప్లయ్ ఇచ్చినట్లుగా చెప్పారు. ముఖ్యంగా ఈ గిరిజనులు యే యే ప్రాంతాలలో నివసిస్తున్నారో చెప్పకుండా తెలంగాణాలో యెక్కువ శాతం వున్నారని చెప్పారు. తెలంగాణాలో గల గిరిజనులలోని కొన్ని తెగలు 1976లో ఎస్.టి.లుగా గుర్తించబడినాయి. అయితే ఆ తెగలలో ఎక్కువ మంది తండాలలో నివసిస్తున్నారు. దీని అర్థం మంత్రిగారికి తెలుసో, లేదో. తండాలంటే కవీసం రోడ్లు కానీ, కరెంటు కానీ, బ్యాంకులు కానీ యే ప్రాథమిక సౌకర్యాలు సక్రమంగా వుండవు. మేము అడిగినదేమంటే గిరిజన కార్పొరేషన్ యొక్క పరిస్థితిని చక్కదిద్దడానికి యే చర్య తీసుకుంటారని. గిరిజనులకు 4 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు. దానిలో ఇంతవరకూ 1½ శాతం మాత్రమే ఇవ్వడం జరిగింది. మంత్రిగారు 2.2 శాతం ఫిలప్ చేసినట్లుగా చెప్పారు. తక్కిన శాతాన్ని భర్తీ చేయడానికి నిర్దిష్టంగా యేమైనా ట్రయినింగ్ కార్యక్రమాలను యేర్పాటు చేయవలసిన అవసరం వుంది. కార్పొరేషన్ యొక్క ఎయిమ్స్ అండ్ అబ్జెక్ట్స్ మీద రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు, ఆర్టికల్ 275 ప్రకారంగా యే యే స్కీములను ప్రభుత్వం చేపట్టిందో అడిగాము. మంత్రిగారు చెప్పిన ప్రకారంగా 32 లక్షల మందికి చెందిన సమస్య. నిర్దిష్టంగా గిరిజనుల అభివృద్ధి కోసం యే యే స్కీములు, కార్యక్రమాలు చేపట్టడం జరిగింది? 10 వేల లంబాడీ తండాలకు, గిరిజన వాడలకు, డ్రింకింగ్ వాటర్, కరెంటు, రోడ్లు, స్కూల్స్ మొదలయిన ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికిగాను 1 సంవత్సరం లేదా 5 సంవత్సరాల కాంప్రెహెన్సివ్ ప్రోగ్రామ్స్ యేమి చేపడతారని మేము అడిగితే దాని గురించి చెప్పకుండా మంత్రిగారు చాలా పెద్ద నోట్ చదవడం బట్టి గిరిజనులకు యే రకంగా సేవ చేస్తున్నారో తెలుస్తోంది. గిరిజనుల స్థితిగతులేమిటో వారికి తెలుసు. ముఖ్యమంత్రిగారు

ఎంతో ఉత్సాహంగా వున్నారు. కానీ వాప్యులేషన్ తీసుకోవడంలోనే అన్యాయం జరిగింది. నడవలేని గిరిజన ప్రాంతాలకు పోలేదు. లక్కడి జనాభా వివరాలు తెలుసుకోలేదు. గిరిజన కార్పొరేషన్ ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ కోసం రూ. 1' కోట్లు గ్రాంట్ చేశారు. ముఖ్యమంత్రిగారు లన్నీ చేశారు కానీ గిరిజన కార్పొరేషన్‌ను యెందుకో మరిచిపోయారు. మంత్రిగారు గిరిజనుల పరిస్థితిని యదార్థంగా చూడకుండా, అధికారులు చెప్పిందే చదివారు. మారుమూల గ్రామాలలోనూ, నడచిపోలేని గ్రామాలలోనూ ఐ.టి.డి.ఎ, ఎం.ఏ.డి.ఎ. (మాడా) ల ద్వారా యే రకమైన అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు. ఈ గిరిజన సహకార సంస్థలకు నేషనలైజ్ బ్యాంకుల నుంచి డబ్బును అప్పు తీసుకుని అక్కడ ఇవ్వాలి. దాని మీద చెప్పకుండా మంత్రిగారు ఇంకేదో చెప్పారు. గిరిజనుల నుంచి ప్రొక్యూర్ చేసే చింతపండు రూ. 1.50 కు కొని, మార్కెట్‌లో కిలో రూ. 9 కి అమ్ముతారు. ఇది యెంతో అన్యాయమైనది. దీనిని గురించి మంత్రిగారు ఆలోచించవలసిన అవసరం వుంది. హైబల్ అడ్వయిజరీ కౌన్సిల్‌కు అపారమైన అధికారాలున్నాయి. వారు ప్రపోజ్ చేసే తీర్మానాలను నేరుగా కేంద్ర ప్రభుత్వానికి పంపి, చర్య తీసుకునే అవసరం ఉంది. దీని గురించి ఆలోచించాలి. అదే విధంగా నేను కోరేది యేమంటే యే డిపార్టుమెంటు ద్వారా గిరిజనులకు రావలసిన 4 శాతం కానివ్వండి, ఇంకా ఎక్కువ డబ్బు కానివ్వండి దానిని ఒక దగ్గర చేర్చి యీ హైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుద్వారా ఈ హైబల్ ప్రాంతాలకు కావలసిన సౌకర్యాలను ఇతర సౌకర్యాలను కల్పించడానికి యేమి చర్య తీసుకుంటున్నారు? అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో న్యూట్రిషన్ సెంటర్స్ నడుస్తున్నాయని, నోటీసులో ఇచ్చిన విషయం కాబట్టి చెబుతున్నాను. ఆ సెంటర్స్ ఉన్నాయో లేదో ఆర్థం కావడం లేదు. దాని మీద మంత్రిగారు యే విషయం చెప్పలేదు. అదే విధంగా ఎక్సయిజ్ అధికారులు, కంట్రాక్టర్లు ముందే పచ్చింది. జి.ఓ. వారికి సరిపోయేంత సారాయి తయారుచేసుకోవడానికి అవకాశం కల్పించిందని అన్నారు. గిరిజన ప్రాంతాలలో అన్‌ఆథరైజ్డ్ షాప్స్ యెన్నో పెట్టడం గిరిజనులకు మేలేదో స్వయం ఉపయోగానికి కాదు, గిరిజనులు అమ్ముకోవడానికి. గిరిజనులు అమ్ముకునే పరిస్థితి లేదు. అమ్ముతున్నారని చెప్పి వారిని పట్టి పీడించి, యెన్నో బాధలకు గురి చేసిన ఇన్సిడెంట్స్ వున్నాయి. దేవరకొండలో జరిగిన ఇన్సిడెంట్స్ ఫోటోలతో సహా తీసుకువచ్చి చూపడం జరిగింది. అలాగే కర్నూలులో జరిగినది. కడప, రాయచోటిలో జరిగిన విషయం, వికారాబాదు, వెంకటాపురం లలూకాలో జరిగిన విషయం ఇంతవరకూ చర్య యేమీ తీసుకోలేదు, ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు. వారి దృష్టికి తెస్తున్నాను. దయచేసి గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టితో వారికి కాంక్రీటు ప్రోగ్రామ్ తీసుకురావాలని చెప్పి నేను తమ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

12-00 noon

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్ష, కొన్ని ఫండమెంటల్ పాయింట్సుకు జవాబు చెప్పకుండా యేదో ఒక దండకంలాగా మొత్తం విషయాన్ని చెప్పారు. పాయింటు యేమంటే ఏజన్సీ ఏరియా, నాన్ ఏజన్సీ ఏరియా రెండు రకాలుగా వున్నవి. తెలంగాణా ప్రాంతాలలో సుగాలీలు అంటే లంబాడీలను, ఎరుకల వాళ్ళను డీనోటిఫైడ్‌గా తీసుకు వచ్చి ఫ్రైబల్స్‌లో చేశారు. జనాభా ద్వారా పెరిగింది. ఫండ్స్ ఎలొకేషన్ పెరగలేదు. ఫ్రైబల్స్‌కు యెంత ఇస్తున్నారో అది అంతే వుంది. నిష్పత్తి ప్రకారం ఫండ్ పెంచ వలసిన అవసరం వుంది. లేకపోతే చాలా నష్టం ఏస్తుంది.

భూమి సమస్య అత్యంత సమస్య వాళ్ళకు. అడవులలో వున్నవాళ్ళు ఫారెస్టు అధికారుల దౌర్జన్యానికి అనేక రకాలుగా గురవుతున్నారు. మన రూల్స్‌లో ఫ్రైబల్స్‌కు 10 ఎకరాల మెట్ట, 5 ఎకరాల మాగాణి వుంచుకోవచ్చు అని వున్నది. నైజాము కాలంలో రూల్స్ ప్రకారం కూడగట్టుకున్న భూమికి యీ రోజు ఎరకు పట్టాలు లేవు. వాటన్నిటినీ కూడా రిజర్వ్ ఫారెస్టులో కలుపుకుని, మరో వైపు పాత దేవిడీ గ్రామాలు అంటే డిజర్టెడ్ విలేజెస్ వాటిని కూడా రిజర్వుడు ఫారెస్టులో కలుపుకుని వాటికి రెవెన్యూ రికార్డులో వున్నప్పటికీ కూడా ఆ హక్కులు అనుభవించకుండా చేస్తున్నారు. దీనితో పాటు వాళ్ళలో పేదలు, మామూలుగా వెనుకబడ్డ తరగతుల వాళ్ళు, ఒక ఎకరం, రెండు ఎకరాలు కొనుక్కున్న వాళ్ళు, పెద్ద పెద్ద భూస్వాములు, ధనికులు వున్నారు. పెద్ద వ్యాపారస్థులు వున్నారు. ఈ ఫ్రైబల్స్ దగ్గర భూములు దురాక్రమణ చేశారు. అలాంటి భూములను వాళ్ళకు రెస్టోర్ చేయమని చెప్పడం జరిగింది. ధనికుల భూమి తీసుకువచ్చి, పేదలకు ఇవ్వడమంటే, పేదలలో వాళ్ళలో వాళ్ళకు చీలికలు పెట్టే విధంగా ఇది చేస్తున్నారు. అది మంచిది కాదు.

ఉద్యోగాల విషయంలోకి వచ్చేటప్పటికి, ఫ్రైబల్స్‌లో వున్న ఎడ్యుకేటెడ్ యూత్‌ను సరిగ్గా నియామకాలు చేసుకోవడం లేదు. ఖాళీలు వచ్చినా డెలిబరేట్‌గా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్‌ల వాళ్ళు స్పాన్సరు చేయకుండా చూస్తున్నారు. అనేక అవస్థలకు గురవుతున్నారు. డిపార్టుమెంటుల్లో ఖాళీలు వుంటాయి. కానీ ఎస్.సి., ఎస్.టి. లకు సంబంధించి వాళ్ళను ఎవరినీ పంపడం లేదు. ప్రత్యేకమైన యేర్పాట్లు చేసి అక్కడ వున్నటువంటి అధికారులు అవకాశం ఇస్తే తప్ప లాభం లేదు.

తాండాలలో వున్న వారికి నూటికి పది శాతం రహదారులు సదుపాయం లేదు. ఫారెస్టు వాళ్ళకు వుండే ఇబ్బందుల వల్ల వాళ్ళ రోడ్లు పెంచడానికి వీలు లేదు. తాండాలలో 5 శాతం ప్రజలకు రోడ్లు వసతి లేదు. విద్యా వసతి లేదు. ఈ రకమైన చిక్కులు వున్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ ఫారెస్టు ప్రొడ్యూస్, మైనరు ప్రొడ్యూస్

అమ్ముకునే లధికారం ఈ ట్రైబల్స్‌కు అప్పచెప్పే విషయంలో చూడవలసిన అవసరం వున్నది. ఎస్.ఐ. అధికారాలు అరికట్టవలసిన అవసరం వుంది. వడ్డెర జాతిని కూడా ట్రైబల్స్‌లో చేర్చవలసిన అవసరం వున్నది. వెంటనే సమాధానం చెప్పకపోయినా, ఒక రెండు గంటలు ఈ విషయంలో చర్చకు అవకాశం ఇస్తే మాట్లాడడానికి బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— మిస్టర్ స్పీకర్ సర్, దయచేసి ఆ 329 కు సంబంధించినంతవరకూ, ఎంతవరకూ లేడీ మినిస్టరుగారు ఆన్ ది స్పాట్ జవాబు ఇవ్వ గలరో యేమిటోగానీ, వారంతా చదివేశారు. లెటజ్ నాట్ మేక్ ఏ డిమాండ్? డిమాండులా మాట్లాడినంత డీటెయిల్డుగా మాట్లాడితే వేరే బిజినెస్ పరిష్కారం చేయ వలసినది చాలా వుంది. దయచేసి గౌరవ సభ్యులు కోఆపరేట్ చేసి అందుకు సహకరించవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— మీరు కోఆపరేట్ చేస్తే నేను నెక్స్ట్ సబ్జెక్టు చూడవచ్చు. దీని మీద 20 మంది నోటీస్ ఇచ్చారు. నా చేతిలో యేమీ లేదు. నాతో కాకపోయినా కనీసం ప్రతిపక్ష నాయకునితోనయినా కోఆపరేట్ చేయండి.

శ్రీ యం. ఎర్రయ్యరెడ్డి :— అధ్యక్ష, ఇవ్వాళ అసెంబ్లీలో గిరిజనులకు సంబంధించి 329 నోటీస్ ఇచ్చిన దానిలో కొన్ని మంత్రిగారు చదివారు. కానీ మరి ఇప్పుడు వున్నటువంటి ట్రైబల్స్ కంటే, అంతకంటే ముందు ఆదివాసీ ట్రైబల్స్ అట్టడుగున వున్నవాళ్ళు అట్లాగే వున్నారు. వారికి ఇచ్చే నిధులు చాలా తక్కువ. ఆ వున్నటువంటి నిధులు సక్రమంగా సద్వినియోగం అవుతున్నాయో, లేదో అనేటటువంటి సమస్య. కాబట్టి మీరు అర్థం చేసుకోవాలి. నేను యెక్కువ మాట్లాడను. ముఖ్యమైన విషయాలను వారి దృష్టికి తీసుకువస్తాను. గ్రామీణ ప్రాంతాలలో మంచినీళ్ళ సమస్య చాలా అధ్వాన్నంగా వుంది. వారు కుళ్ళిపోయినటువంటి నీళ్ళు తాగుతున్నారు. వాగులలో, కుంటలలో నీళ్ళు తాగుతున్నారు. ఆ సమస్య ఇంతవరకూ పరిష్కారం కాలేదు. రెండు, మూడు సంవత్సరాల క్రితం ఎప్టి మేట్స్ వేసి, బోర్వెల్స్ వేస్తామన్నారు, కానీ ఇంతవరకూ వేయలేదు.

ప్రధానమైన సమస్య గిరిజనులకు విద్య అనేటటువంటిది చాలా బహు తక్కువ. విద్యలో వాళ్ళు ప్రయోజకులు కావడం లేదు. ఎక్కువ సంఖ్యలో విద్యకు ఇవ్వవలసిన అవసరం వున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఎక్సయిజ్ వాళ్ళు ట్రైబల్స్ మీద జరుపుతున్న చారాల మీద మాట్లాడండి. డిబేట్ లాగా పోతే కష్టం. కావలసిన దానికి మంత్రి గారు సమాధానం చెబుతారు.

శ్రీ యం. ఎర్రయ్యరెడ్డి :— స్పీకరు ఆదేశించిన ప్రకారంగా ఎక్సయిజ్ మీద మాట్లాడుతాను. వారికి సంఘాల ద్వారా సారా ఇవ్వవలసినదని చెప్పారు. సారాయి ఇచ్చి పత్తులో వేయవద్దు వాళ్ళను. లది తీసివేసి మరొక సదుపాయ మివ్వండి. ఐ.టి.డి.ఏ. ద్వారా సారా బట్టీలు వాళ్ళకు ఇచ్చి బినామీదారులు పెట్టే పద్ధతి పెట్టారు. అలా చేయడానికి వీలులేదు. తరువాత వారికి వ్యవసాయం సాగుకు వున్నటువంటి గోదావరి, శబరి నదులు పొస్న ప్రాంతాలలో లఫ్ట్ ఇరిగేషన్‌కు ఇచ్చి ప్రాజెక్టులు కట్టమని ఒకటి.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. రవీంద్రనాయక్ :— మంత్రిగారు మరీ పెద్ద స్టోరీ చదివారు.

కుమారి టి. వెంకటరత్నం :— సోది యేమిటండీ. అదేమి మాట.

శ్రీ డి. రవీంద్రనాయక్ :— సోది కాదు. స్టోరీ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ట్రైబల్స్‌కు ఎక్సయిజ్ విషయాలంటే, గోదావరి ప్రాజెక్టులు ఎందుకండీ ఇక్కడ.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— చిన్న క్లారిఫికేషన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— క్లారిఫికేషన్ ఎందుకండీ? ఏముంది దీనిలో? మీరు ఒక ప్రక్క ప్రతిపక్ష నాయకులతో కో-ఆపరేట్ చేస్తామని చెప్పి, మళ్ళీ 20 మంది సభ్యులు నోటీస్ ఇచ్చారు. ఒక్కొక్కరు అంత సేపు మాట్లాడితే కష్టం. ఇలా అయితే 3 గంటల ఒక్కటి కూర్చోవలసి వస్తుంది.

శ్రీ యం. ఎర్రయ్యరెడ్డి :— మంత్రిగారు చాలా హాస్టల్స్ గిరిజనుల అభివృద్ధి కోసం పెట్టామన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కసారి చూస్తే గిరిజన ప్రాంతాలలో ఎక్కడ ఏ హాస్టల్స్ నడుస్తున్నవో ఒక్కసారి చూస్తే మీకు అర్థం అవుతుంది. చదువుకునే కుర్రవానికి చద్దర్లు లేక, చాపలు, కంచాలు, గ్లాసులు లేని పరిస్థితులు ఉన్నాయి. వాళ్ళకు శిథిలమైపోయిన చొక్కాలు వున్నాయి. వాటిని వెంటనే రిపేరు చేయించాల్సిందని కోరుతున్నాను. ఏజన్సీ ప్రాంతాలలోని ట్రైబల్స్‌కు వైద్య సౌకర్యం లేదు. 30 కిలోమీటర్లు దూరంలో వున్న వాళ్ళకు వైద్య సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. సమీపంలో వున్న ప్రాంతాలలో వైద్య సౌకర్యం కల్పించాలి. ట్రైబల్స్ అభివృద్ధి కోసం గిరిజన కార్పొరేషన్‌ను పెట్టారు. కానీ కార్పొరేషన్ వల గిరిజనులకు ఎలాంటి

అభివృద్ధి జరగలేదు. గిరిజన కార్పొరేషన్ ద్వారా క్రైబల్స్‌ను బాగు చేయాలనే ఉద్దేశ్యంతో వున్నప్పుడు వారి ఫలసాయాన్ని కారు చౌకగా తీసుకుని, కొనవలసిన అవసరం వస్తే హెచ్చు రేటులో కొనవలసి వస్తున్నది. దానిని సద్వినియోగం చేసి వారికి సరయినటువంటివి చేరుస్తారని మనవి చేస్తున్నాను.

కె. ప్రతిభాభారతి :— నాలుగు శాతం రిజర్వేషన్‌ను తప్పకుండా ఫిలప్ చేసే విషయంలో శ్రద్ధ తీసుకుంటామని రవీంద్రనాయక్‌గారికి మనవి చేస్తున్నాను. సంక్షేమ కార్యక్రమాల గురించి అడగడం జరిగింది. వారికి అన్ని రకాలుగా సంక్షేమ కార్యక్రమాలు పెట్టాలి అంటే, ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు కానీయండి ఈ జి.సి.సి. విషయం గురించి చెప్పాలి. మంచినీటి బావులు, రోడ్లు విషయం గురించి చెప్పవలసిన అవసరంపుంది కాబట్టి ఇంత పెద్ద స్టేట్‌మెంట్ చదవడం జరిగింది. ఈ స్టేట్‌మెంట్ ఆఫీసరు తయారుచేసి ఇస్తే చదివారని అన్నారు. దయచేసి వాళ్ళు ఆ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. ఏ మంత్రికి అయినా సరే అధికారులు ప్రిపేర్ చేసి ఇవ్వడం జరుగుతుంది. తర్వాత మేము అప్రూవల్ చేస్తాము. చేసిన తరువాత ఇవ్వడం జరుగుతుంది. మా అప్రూవల్ లేకుండా యేమీ జరగదు. మరి మా అంతట మేము ప్రిపేర్ చేసుకోవడం కాదు. గౌరవనీయులైన సభ్యులు ప్రశ్న వేసినా, మరి కాలింగ్ అటెన్షన్ వేసినా, 329 ఇచ్చినా దానిని డిపార్టుమెంటుకు పంపిస్తాము. వారు నోట్ ఇస్తారు, దానిని అప్రూవల్ చేసిన తరువాత చదవడం జరుగుతుంది. "ఆఫీసరు పంపినవి చదవడం" అని చెప్పడం భావ్యం కాదు. ఆ వర్డ్ వారు తిరిగి తీసుకుంటే మంచిదని భావిస్తున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— వారు అధికారి వ్రాసిన స్టేట్‌మెంట్ చదివినారు తప్ప... ....

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— అడ్వయిజరీ కౌన్సిల్ చేసిన తీర్మానం చదవడం జరిగింది. ఆ తీర్మానాలను తప్పకుండా అమలు చేస్తామని గౌరవనీయులైన సభ్యుల తెలియజేస్తున్నాను. ఓంకార్‌గారు ల్యాండ్స్ విషయం గురించి చెప్పారు. ఎర్రయ రెడ్డిగారు వారి సలహాలు ఇచ్చారు. ఈ విషయాలన్నిటిపైన కూలంకషంగా చర్చించి తప్పకుండా తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గౌరవనీయులైన సభ్యుల తెలియజేస్తున్నాను.

శ్రీ వి. సమ్మయ్య :— ఒక నిమిషమే తీసుకుంటాను. క్రైబల్స్‌కు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్, ఐ.టి.డి.ఏ. "మాడా" అనే స్కీమ్స్ వున్నాయి. అవి సరి

ఇంప్లిమెంట్ కావడం లేదు. ఇంప్లిమెంట్ కావడానికి ప్రత్యేకమైన శ్రద్ధ ముఖ్య మంత్రిగారు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ట్రైబల్స్ ఏరియాస్‌లో ఈ అరక్ కంట్రాక్టర్సు వున్నాయో, ఈ సంవత్సరం ప్రభుత్వ పాలసీ కొంత మార్చుకున్నది. అక్కడ యాక్షన్ లేకుండా ఇవ్వడానికి బదులుగా ఈ సంవత్సరం యాక్షన్ పెట్టడం జరిగింది. సుప్రీం కోర్టు వరకు కూడా ట్రైబల్స్ పోయారు. ఈ అరక్ కంట్రాక్టర్సు ట్రైబల్స్ ఎరియాలలో వాళ్ళను దాడి పెడుతున్నారు. హెరాస్ చేస్తున్నారు. కేసులు పెడుతున్నారు మీరు ఇచ్చిన గవర్నమెంటు జి.ఓ. వున్నది. డిపార్టుమెంటు జి.ఓ. యం యస్. నెం 757, తేది 21-7-1970 లోపల మీరు ఇచ్చిన జి.ఓ. ప్రకారంగా "The Government also direct that the existing concessions for tribals may be continued" స్పష్టంగా వున్నది. దానిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వము ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— ఆ విషయంలో తప్పకుండా శ్రద్ధ తీసుకుని తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

re : The Fire Accident at Kotha Kota, Narsipatnam Taluk, Visakhapatnam District on 4 3-1984 and at Gonepadu village, Amudalavalasa Taluk, Srikakulam District on 1-3 1984

Sri P. Mahendranath :— I will make a statement, Sir. 4-3-1984న మధ్యాహ్నం 12-15 నిమిషములకు విశాఖపట్టణం జిల్లా, నర్సీపట్టణం తాలూకా, కొత్తకోట గ్రామంలో శ్రీ గట్టా అప్పారావు యింటిలో వంట చేసుకుంటూ వుండగా ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు 398 యిండ్లకు పూర్తిగాను, 316 యిండ్లకు పాక్షికంగాను వ్యాపించాయి. ఆ ప్రమాదంలో శ్రీ చిన్నయ్య భార్య అచ్చాయమ్మ చనిపోయింది. ఆమె వయస్సు 60 సంవత్సరములు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు. వారు వాళ్ళ భర్తలతో నివసిస్తూ వున్నందున వాళ్ళకు ఎక్స్ గ్రేషియా మంజూరు చేయలేదు శ్రీ వెంకయ్య కుమారుడు అడ్డూరి సోమినాయుడుకు, అచ్చన్న భార్య శ్రీమతి వసుపల్లి పరుసులమ్మకు వళ్ళు కాలి గాయాలు యేర్పడినవి. వారికి వైద్య సౌకర్యం సమకూర్చాము. వాళ్ళు కోలుకొంటున్నారు. నష్టపడిన కుటుంబాలకు 35 క్వింటాళ్ళ బియ్యం సరఫరా చేయడం జరిగింది. నిబంధనల ప్రకారం నగదు సహాయం మంజూరు చేయడం జరిగింది. కాలిన వారికి ఒక్కొక్కరికి 250 రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసిందని విశాఖపట్నం కలెక్టరును కోరడం జరిగింది. శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస తాలూకా, గోనపూడి గ్రామంలో

re : Non-release of Scholarship amount of Backward Class Students.

1-3-1984 తేదీ సాయంకాలం 3-30 నిమిషములకు అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో 197 గ్రామాలు, 22 పశువుల పాకలు, వంటశాలలు, 13 బండ్లు, 6 ఆవులు, 12 మేకలు, 7 గొర్రెలు,2,500 బస్తాల వడ్లు మొదలైనవి తగులబడిపోయాయి. మనుషులు చనిపోయినట్లుకాని, ప్రభుత్వ రికార్డులు ధ్వంసం అయినట్లుకాని ప్రభుత్వానికి నివేదిక అందలేదు. ఈ సంఘటనలో రూ. 11,35,315 ల మేరకు నష్టం సంభవించినట్లు తెలిసింది. శ్రీకాకుళం కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్ ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించారు. విరాళాల ద్వారా సేకరించిన 550 క్వింటాళ్ళ బియ్యానికి తోడు 5 క్వింటాళ్ళ బియ్యం కొనుగోలు చేయడానికి రూ. 1,015 లు ఖర్చు పెట్టి భోజనం యేర్పాటు చేశారు. 197 మంది బాధితులకు ఒక్కొక్కరికి 150 రూపాయల వంతున నగదు సహాయం మంజూరు చేశారు. 5-3-84న ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

శ్రీ టి. సీతారామ్ :— అగ్ని ప్రమాదం యెట్లా జరిగినది కొన్ని వివరాలు చెప్పారు. ఇల్లు తగులబడిపోయినప్పుడు యెప్పుడో నిర్ణయించిన రూ. 150/- లే యిస్తున్నారు. దాన్ని పెంచవలసిన అవసరం యెంతైనా వుంది. పెంచే ఆలోచన చేస్తారా? ధాన్యము, పెనలు, మినుములు అంతా కూడా నాశనమైపోయాయి. పశువులు చనిపోయాయి. ఫ్రీ ఆఫ్ కాస్ట్‌కి వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు యిప్పించేదానికి అవసరమైన ఉత్తర్వులను జారీ చేస్తారా? శ్రీకాకుళం నుంచి పైర్ ఇంజన్ వచ్చేటప్పటికి అంతా కాలిపోయాయి. ఆముదాలవలసలో అగ్నిమాపక కేంద్రాన్ని యేర్పాటు చేసే ఆలోచన యేమైనా వుందా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అగ్ని బాధితులకు రూ. 150/-లు చాలదనే భావన ప్రభుత్వం కూడా కలిగివుంది. దానిని పరిశీలించి యే మేరకు పెంచాలో ఆ మేరకు పెంచుతాం. విత్తనాల సప్లయి విషయం పరిశీలించి వ్యవసాయ శాఖ ద్వారా గాని, మరొక శాఖ ద్వారా గాని యే మేరకు వీలుంటే ఆ మేరకు ఆదుకొనడానికి అవసరమైన ఆదేశాలు యిప్పడం జరుగుతుంది.

CALLING ATTENTION MATTERS

re : Non-release of Scholarship amount of Backward Class Students.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్ష, ప్రీ-మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడానికి ఐ.టి.ఐ. విద్యార్థులకు స్టయిపండు ఇవ్వడానికి వెనుకబడిన తరగతులకు చెందిన విముక్తజాతుల విద్యార్థులకు ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్

స్కాలర్‌షిప్పులు పుంజూరు చేయడానికిగాను 1983-84లో ఈ క్రింద తెలిపిన మొత్తాలను కేటాయించడమయింది.

			కేటాయింపు (రూ. లక్షలలో)
(1)	ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు		
	ప్రణాళిక		100.00
	ప్రణాళికేతరం		109.600
		మొత్తం	209.600
(2)	పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు		
	ప్రణాళిక		366 00
	ప్రణాళికేతరం		321.390
		మొత్తం	687.390
(3)	ఐ.టి.ఐ. విద్యార్థులకు స్టయిపండ్లు		
	ప్రణాళిక		14.00
	ప్రణాళికేతరం		31.00
		మొత్తం	45.00
	విముక్తజాతులు :		
(1)	ప్రీ మెట్రిక్ ప్రణాళికేతరం		20.00
(2)	పోస్టు మెట్రిక్ ప్రణాళికేతరం		14.00
		మొత్తం	34 00

ప్రణాళికేతరం క్రింద ఒక్కొక్క పథకానికి కేటాయించిన మొత్తంలో 60 శాతం 1983 మే నెలలో జిల్లాలకు విడుదల చేయడం జరిగింది. మిగిలిన మొత్తాన్ని 1983 అక్టోబరు నాటికి విడుదల చేశారు. ప్రణాళిక కేటాయింపుల విషయంలో 1983 జూలైలో 60 శాతాన్ని విడుదల చేయగా, మిగిలిన మొత్తాలను 1983 అక్టోబరులో విడుదల చేయడమయింది. ఆ విధంగా వెనుకబడిన తరగతులకు కేటాయించిన మొత్తాన్నంతటిని పూర్తిగా విడుదల చేయడం జరిగింది.

re : Severe hardships of inmates of Social Welfare Hostels due to non-supply of clothes etc., in Khammam district.

ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థుల విషయంలో, ఆ తరగతుల విద్యార్థులకు కొత్తగా స్కాలర్‌షిప్పులను యివ్వడానికి, నవీకరించిన స్కాలర్‌షిప్పులకు మంజూరు ఇవ్వడానికి 1983-84 సంవత్సరంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల జిల్లా విద్యాధికారులకు రూ. 1.64 కోట్ల మొత్తం విడుదల చేయడం జరిగింది. అంతే కాకుండా, 1984 జనవరిలో పై కార్యం కోసం విద్యాశాఖ నుంచి రూ. 27.00 లక్షలు కూడా మంజూరు చేసింది.

వెనుకబడిన తరగతుల వారికి చెందిన ప్రభుత్వ హాస్టళ్ళు :

ప్రభుత్వం 1983-84లో రాష్ట్రంలో కొత్తగా పంద వెనుకబడిన తరగతుల ప్రభుత్వ హాస్టళ్ళను మంజూరు చేసింది. వాటిలో, 89 హాస్టళ్ళను ఇదివరకే ఎంపిక చేయడమైంది. కాగా, మిగిలిన 11 హాస్టళ్ళను త్వరలోనే ఎంపిక చేయడం జరుగుతుంది. ప్రస్తుతమున్న వెనుకబడిన తరగతుల ప్రభుత్వ హాస్టళ్ళలో 10 శాతం సీట్లను పెంచే విషయాన్ని తీవ్రంగా పరిశీలించడం జరుగుతున్నది. 1983-84 సంవత్సరంలో ప్రస్తుతమున్న షెడ్యూలు కులాల ప్రభుత్వ హాస్టళ్ళలో 10 శాతం సీట్లను పెంచే విషయంలో ఇదివరకే ప్రభుత్వం 26-11-83న ఉత్తర్వులను జారీ చేసింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎన్ని లక్షలు కేటాయించారనేది బడ్జెటులో చూశాను. కాని విద్యార్థుల చేతికి పంపకం ఎంత జరిగింది? పోయిన సంవత్సరం సంవత్సరం ముగిసేవరకు విద్యార్థుల చేతికి రావడానికి ఎందుకు ఆలస్యం జరిగింది? ప్రీ మెట్రిక్ విద్యార్థులకు వారు ఇస్తున్నదీ ఏ మూలకు సరిపోవడం లేదు. ఆ తరువాత వారి పరిస్థితి కూడ అదే. అందువల్ల ఈ స్కాలర్‌షిప్ మొత్తాన్ని పెంచాలి. పెంచడానికి యేమి చర్యలు తీసుకుంటున్నారు? సక్రమముగా అందడానికి తీసుకున్న చర్యలు యేమిటి? అవసరాలు తీరిన తరువాత పంపుటవల్ల కొన్ని చోట్ల దుర్వినియోగం జరిగింది. ఎంత విడుదల చేశారు? ఎంత పంపకం జరిగింది జిల్లాల వారీగా చెప్పండి.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— కేటాయించిన డబ్బు అంతా ఇవ్వడం జరిగింది. ప్రీ మెట్రిక్ స్టూడెంట్స్ స్కాలర్‌షిప్స్ పెంచాము.

re : Severe hardships of inmates of Social Welfare Hostels due to non-supply of clothes etc., in Khammam district.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— అధ్యక్షా, 1983-84 సంవత్సరంలో ఖమ్మం జిల్లాలో షెడ్యూలు కులాల హాస్టళ్ళు ఆరవై నాలుగు (అంటే 54 అబ్బాయిలకు, 10 అమ్మాయిలకు) వున్నాయి. అందులో 5243 బోర్డర్లు వున్నారు. ఒక్కొక్క సంవత్స

రానికి ఒక్కొక్క బోర్డరుకు రెండు జతల దుస్తులు సరఫరా చేయడం జరుగుతున్నది. అందువల్ల 21-1-1983 తేదీన ఏలూరు దుస్తుల తయారీ కేంద్రం మేనేజరును 12000 జతల దుస్తులు సరఫరా చేయవంసిందిగా కోరడం జరిగింది. ఈ క్రింది తేదీలలో కేంద్రం దుస్తులను సరఫరా చేసింది.

సరఫరా తేదీ :	పంపిణీ తేదీ :
11-7-83 తేదీన 7,200 జతల దుస్తులు	14-7-83 తేదీ వరకు ఒక జత
1-12-83 తేదీన 4,700 జతల దుస్తులు	29-12-83 తేదీ వరకు రెండవ జత

ఆదివాసీ హాస్టళ్ళకు సంబంధించి 1983 సెప్టెంబరు నెలలో గుడ్డ వచ్చిందని, 1983 డిసెంబరు అంతానికల్లా దానిని దుస్తులుగా కుట్టడం పని పూర్తి అయిందని ఆదివాసి సంక్షేమ శాఖ డైరెక్టరు తెలియజేశారు. భద్రాచలం, కొత్తగూడెం డివిజన్లలో వరదలు రావడం మూలంగా 1984 జనవరి మానంలో ఆదివాసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేయడానికి వీలుపడలేదు. 1984 ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఆదివాసి విద్యార్థుల కందరికీ దుస్తులను పంపిణీ చేసినట్లు పాల్వంచ ఏకీకృత ఆదివాసి అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి తెలియజేశారు.

PAPERS LAID ON THE TABLE

re : Andhra Pradesh Lokayukta and Upa Lokayukta (Investigation) Rules, 1984.

(శ్రీ ఎన్.టి. రామారావు :— 1984 సం. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (దర్యాప్తు) నియమావళి ప్రతిని, 1983 సం. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టంలోని 20 (3) సెక్షన్ క్రింద వలసిన రీతిగా సభా సమక్షమందు ఉంచుతున్నాను.

Mr. Deputy Speaker :— Paper laid on the Table.

PAPER PLACED ON THE TABLE

re : Report on the decision of the Business Advisory Committee.

(శ్రీ ఎన్.టి. రామారావు :— 1984 మార్చి 6వ తేదీన జరిగిన కార్యక్రమ సలహా సమితి సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలపై నివేదిక ప్రతిని సభాసమక్షమందు ఉంచుతున్నాను. (See Appendix I)

Mr. Deputy Speaker :— Paper placed on the Table.

(Mr. Speaker in the Chair).

Sri A. Madan Mohan :— In respect of Lokayukta and Upa Lokayukta, I think we require a detailed discussion in this House.

Kindly allow sometime so that we can understand as to who would come under the ambit of Lokayukta and Upa Lokayukta. As a matter of principle it has to be explained to the House.

Sri N. T. Rama Rao :— This is alright.

PAPER LAID ON THE TABLE

re : Eighth Annual Report on the working of the A.P. State Film Development Corporation, Hyd.

Sri Ch. Venkata Rama Jogaiah :— Sir, I beg to lay on the Table a copy of the Eighth Annual Report on the working of the Andhra Pradesh State Film Development Corporation, Hyderabad for the year 1982-83, in compliance with the provisions under section 619 (A) (3) of the Indian Companies Act, 1956.

Mr. Speaker :— Paper laid.

PRESENTATION OF THE SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 1983—84. 12-30 p.m

Sri P. Mahendranath :— Sir, with your permission on behalf of Sri N. Bhaskara Rao, Finance Minister I beg to present the supplementary estimates of expenditure for 1983-84. (See Apendix II)

Mr. Speaker :— Supplementary estimates of expenditure presented.

GOVERNMENT BILL

The Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1984.

Sri Ch. Venkata Rama Jogaiah :— Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Cinemas (Regulation)(Amendment) Bill, 1984.

Mr. Speaker :— Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Cinema (Regulation) (Amendment) Bill, 1984."

(Pause)

The motion was adopted and the bill was introduced.

STATUTORY RESOLUTION

re : Disapproval of the Andhra Pradesh Prevention of Dangerous Activities of Communal Offenders Ordinance, 1984.

Sri A. Madan Mohan :— Sir, I beg to move :

"This House disapproves the Andhra Pradesh Prevention of Dangerous Activities of Communal Offenders Ordinance, 1984

(Andhra Pradesh Ordinance No. 5 of 1984) promulgated by the Governor on 27th January, 1984."

Mr. Speaker ;— Resolution moved.

GOVERNMENT BILL

The Andhra Pradesh Prevention of Dangerous Activities of Communal Offenders Bill, 1984.

Sri N.T. Rama Rao :— Sir. I beg to move :

That the Andhra Pradesh Prevention of Dangerous Activities of Communal Offenders Bill, 1984 be taken into consideration.

Mr. Speaker :— Motion moved.

Sri M. Omkar :— I am raising a point order Sir. ఇదివరకు పదే పదే మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆర్డినెన్స్ పెట్టినప్పుడు ఏ పరిస్థితులలో అది పెట్టవలసినదీ చెప్పాలి. ఇక్కడ ఇచ్చిన ఎక్స్‌ప్లనేటరి నోట్స్‌కు, స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌కు ఒక్క అక్షరం కూడా తేడాలేదు. అ నుండి ఱ వరకూ ప్రతి అక్షరం, ప్రతి పేరా ఒకటిగానే వున్నాయి. ఏ కారణం వల్ల ఆర్డినెన్స్ జారి చేయవలసి వచ్చిందో చెప్పాలి. ఆ విధంగా చెప్పాలని మీరు రూలింగ్ ఇచ్చారు. మంత్రులు మీ రూలింగును, మా విజ్ఞప్తిని కూడా ఖాతరు చేయడం లేదు.

మిస్టర్ స్పీకరు :— లాస్ట్ పేరా మారింది, చూడండి.

(శ్రీ ఎం. ఓంకార్ :— దానికి దీనికి సంబంధం లేదు. ఒరిజినల్ ఆర్డినెన్స్‌లో వున్నదానిని ఎడాప్ట్ చేశారు.

(శ్రీ వి.కె. సమరసింహారెడ్డి :— అధ్యక్ష, నిన్న రెయిజ్ చేసిందే ఈ రోజూ రెయిజ్ చేయవలసివస్తోంది. విన్న రూల్ 93 చదివి వినిపించాను. ఎంత మందిని డిటైన్ చేశారు? ఎంత ఖర్చు భరించబోతున్నారు, ఎ క్లాస్ యెంత, బి క్లాస్ యెంత, వాటికి ఖర్చు యెంత, ప్రభుత్వం మీద పడే భారం యెంత అనేది మెన్షన్ చేయాలి. It leads to dangerous propositions. Anybody can be branded and taken. ఏ క్లాసుగా ట్రీట్ చేస్తారో చెప్పాలి కదా? This Ordinance was proclaimed on 27th January 1984. ఫిబ్రవరిలో సెషన్స్ ప్రారంభం అవుతున్న ప్పుడు యీ ఆర్డినెన్స్ అవసరం యేమి వచ్చింది? ఇంతకుముందు పాస్ చేసిన చట్టాలు వున్నాయి కదా. మీరు సాధించిన ఘనకార్యాలు ఏమిటి, ఇవన్నీ ఎక్స్‌ప్లెయిన్ చేయాలి.

They cannot take this House as an empty formality. మీరు మెజారిటి వుంది కాబట్టి మేము చేస్తామంటే మేము చేసేదేమీ లేదు. It is our responsibility to bring it to your notice. These things should not be permitted to take place.

Mr. Speaker :— This Ordinance was re-issued.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— ఇది ప్రెష్ ఆర్డినెన్స్. అంత అవసరం ఏమి వచ్చింది? ఫిబ్రవరిలో సెషన్స్ ప్రారంభం కాబోతున్నప్పుడు జనవరిలో చేయవలసి నంత అత్యవసర పరిస్థితులు యేమి యేర్పడ్డాయి? Atleast the reasons must be explained.

శ్రీ ఎన్.టి. రామారావు :— రాష్ట్రం యొక్క శాంతి భద్రతలకు సంబంధించింది. గత సెప్టెంబరులో మతకలహాలు చూశాము. ఆనాడు పెట్టటం సాధ్యం కాలేదు. ప్రెసిడెంట్ సమ్మతి కూడ పొందవలసివుంది, ఎప్పుడు ఏది వస్తుందో, ముందే జాగ్రత్త పడటం మంచిదనే భావంతో, శాంతి భద్రతల కోసం ఇది అవసరమని తీసుకురావడం జరిగిందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— So, you do it in future.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, వారు బిల్లుయొక్క వుద్దేశము చెబుతున్నారు. వారు 83లోనే ప్రెసిడెంటుకు వ్రాసుకున్నారు, 84లో వారి ఆమోదం వచ్చింది, ఈమధ్యన 6 నెలలు గడిచింది. ఏదయినా ఫిబ్రవరి నెలలో అసెంబ్లీ సమావేశాలు జరుగబోతున్న ప్పుడు జనవరి నెలలో ఆర్డినెన్సు తెచ్చారు. ఆర్డినెన్సు తీసుకురావడానికి బలవత్తరమై నటువంటి కారణాలు యేమిటో ఎక్స్‌ప్లేన్ చేయాలి. ఉద్దేశాలు వేరు. ఇంత త్వరపడి ఆర్డినెన్సు చేయవలసిన ప్రత్యేక కారణాలు యేమిటో చెప్పలేదు. ఆ కారణాలు చెప్పక పోతే ఆర్డినెన్సు తీసుకురావడం దురుద్దేశం అవుతుంది.

మిస్టరు స్పీకరు :— ఇప్పుడు చెప్పారు గదా.

శ్రీ యం. ఓంకార్ :— బిల్లు వుద్దేశము చెప్పారు. అంత వరకు కరెక్ట్, దానితో ఏకీభవిస్తున్నాను. కాని అసలు బిల్లు రూపములో రాకుండా నెల రోజుల్లో అసెంబ్లీ జరుగుతుందనగా ఆర్డినెన్సు తీసుకురావలసిన అవసరం ఏమిటో చెప్పలేదు. సెపరేట్‌గా యిచ్చిన దానిలో కూడా బిల్లు యొక్క ఆశయాలు, వుద్దేశాలు మాత్రమే చెప్పారు. అది ప్రాపర్‌గా వుండదు, మంచి పద్ధతి కాదని చెబుతూ వస్తున్నాము. అది లేకపోతే త్రోసి వేసినట్లు అవుతుంది.

శ్రీ ఎన్.టి. రామారావు :— ఏ అపాయం ఎప్పుడు వస్తుందో, చెప్పకుండా జరిగే సంఘటనలు. దాని పరిరక్షణ కొరకే తీసుకురావడం జరిగిందని మనవిచేస్తున్నాను.

Sri A. Madan Mohan :— First of all I take serious objection to this issue of Ordinance. If there was a need for issuance of an Ordinance this could have been done by the Government in September when the communal trouble broke in the twin cities. Then they

did not realise the need for it. Now it is for him to say that. ఎప్పుడు యేది వస్తుందో మాకు తెలియదు గనుక అంటే From September to January, what is it the Government is doing? These things will brake out at any time. They could have thought of issuance of the Ordinance in October itself. The reasons that are explained by the Chief Minister are not convincing. They have not relevance to the time factor. How many times can you abuse the legislative power. The Governor acts on the advice of the council of Ministers. Governor is only nominal whereas the political executive takes the decision. When you knew pretty well that the Assembly was meeting, bringing out the Ordinance by the end of January is something highly objectionable, and reprehensible. They are taking it in a casual way. They have nothing but to repeat the phraseology. What is it that you want us to do? Only the Speaker has to come to our rescue. For the first time the hon'ble Speaker has risen to the occasion in asking the Chief Minister that the reasons explained by him are not clear. They have no relevance to the time factor. You have issued the ordinance since you are apprehensive. What are the incidents that took place after you issued the Ordinance? How are you going to justify that you are going to issue such things. It is nothing but abuse of legislative powers. This is being done repeatedly in season and out of season. Do you expect us to be silent spectators? First of all I would say this is most reprehensible to issue such an ordinance when there is no imminent danger that is likely to take place. This is again an abusive of legislative powers. You have ample provisions in the Indian Penal Code and National Security Act. What is the need to bring such a legislation? Just because you have got brute majority you cannot by-pass. Even if it comes to that, this Chief Minister is a party to the Calcutta conclave where a resolution was passed against National Security Act and Essential Service Maintenance Act. What is the difference between National Security Act and the Act that you would like to bring? It is much more draconian. It is obsolete, repugnant and it is something reprehensible. I can understand the laudable object. After all we want a peaceful society. After all we want tranquility in society and public order. Every Government's duty and obligation is to maintain tranquility and peace in society. You are given many owers under many Acts. If you are not able to exercise those powers, it only speaks of your incompetence, incapacity and inefficiency to deal with the present laws. I would like the Chief Minister to explain as to what were the grounds on which he has opposed National Security during Calcutta conclave. What are the extra reasons and

considerations that waive with him to bring about this legislation where a legislation is already provided under Indian Penal Code, under Criminal Law, under National Security Act and Preventive Detention Act. The Chief Minister before seeking the legislative sanction has to explain this to the House as to what warranted him.

Coming to the maintenance of public order it covers all the provisions of this Act. What is public order? It is something more than ordinary maintenance of law and order. Does it lead to disturbance of the current life of the community? Does it offect merely an individual living in society? It is very amply clarified as to what is public order. Keeping this in view my feeling is there is no need. I will only refer to Article 21, 22 of the Constitution which guarantees human liberty either to life and property; By bringing about this legislation you are trying to restrict the individual liberty and coming to the Press aspect, I would say it is obnoxious. The present proposed Bill contains certain bad things. You have put enormous restrictions on the movement of Press. Article 19 of the Constitution of India clearly says about the freedom of expression and freedom of press. There are reasonable restrictions. What are those reasonable restrictions. You have said in section 17 (1) which deals with restrictions on the Press.

Sir, you will appreciate when you go through Section 17 (1) - whenever the Government satisfies that any Press has been used for the purpose of printing or publishing any news paper, news sheet, book or the other document containing matter, which is or which is likely to promote disharmony or feeling of enemity, hatred or illwill between different religions and rationale groups or castes and communities or cause fear to the public or to any section of the public, whereby any person may be induced to commit offences against public order, they may order the closure of such Press for such a period or periods, as they may deem it necessary, which shall not in aggregate exceed one month. The proviso under this section is much more dangerous—"Provided that no such orders shall be made unless the Press or the person incharge of the Press has been given an opportunity of explaining within 24 hours as to why such orders shall not be made...."

Well, you think that "notice of 24 hours asking to show the Press as to why it should not be closed" — is a sufficient and reasonable notice? Now, you again said—this is something further dangerous — "Provided further, that in exceptional circumstances, where it is not practicable to give an opportunity as the aforesaid

for reasons be regarded in writing an order for the closure of the Press at once may be made'' — ''but the reasons for such closure shall be communicated to the Press or persons incharge of the Press within five days from the date of such closure.

Now you may tell me not only that closure show cause giving only 24 hours of time asking them to explain as to why their Press should not be closed - is insufficient - but the further proviso to say- even that is not necessary - it is nothing but abnoxious. Now under these prevailing circumstances do you not think that the Government is trying to clothe itself with enormous powers which would only lead to autocracy? This is nothing but a Fascists approach but it is not a democratic approach!

The Government to clothe itself with enormous powers - that means, as I said earlier - ''The king can do no wrong'' - well, this is not a correct concept in a democratic approach. There are many Laws, I have already explained, in which probably the Chief Minister should have exercised his powers.

Now I am saying this specifically, first of all the Chief Minister has to explain to this House about the need for the issuance of these Ordinances. He also has to explain as to what are the incidences that have taken place and wanted to issue the ordinance, apprehending that there may be some communal or other disturbances.

The third aspect of it is - that in view of the existing laws, where was the need to bring this Legislation? The fourth thing is, which is politically motivated - where he is a party to Calcutta Conclave, vehimently everybody has shouted from the House tops against the National Security Act, and also ESMA - why the Chief Minister in the same breathe he is trying to bring the same Legislation? It is much more repugnant, if I may say so than what probably they had imagined about the NASA and ESMA.

Now it is dichotomy which we are not able to appreciate! These are the four aspects which probably, the Chief Minister has to explain to this House and convince the House with the rationale, as to what warranted him to bring this type of Legislation.

Sir, now you have seen about the Section 17. I will also tell you about the consequences of such Legislation. It is not for the first time that such acrobates were made. Even in Punjab, way back in 1953 or 1956 - again in Bihar, such exercise was made and you

know what their Lordships had to say, I will just quote - "It is according to their legislation section 3 (1) of the Punjab Press Act of 1959 which empowers the State Government to prohibit bringing in the state, any news paper that the Government was satisfied that such action was necessary for the maintenance of communal harmony or public order has been held to be invalid on the ground that it places the whole matter to the subjective satisfaction of the State Government without even providing for a right of representation to the party affected." Similar view was taken in respect of other legislation in other States. Now their Lordships have further observed "The actions or non-actions of Officers placed in such positions may proceed from enemity or prejudice, from partisan zeal or animosity, from favouritism and other improper influences and motives which are easy to concealment and difficult to be detected and exposed and consequently suggests capable of doing rot under recovery of such unrestricted powers becomes apparent to every man without the necessity of detailed investigation. This is the arbitrary exercise that is likely to take place. Thus, it would become abuse of power which is likely to take place at the hands of th eExecutive.

This is what we are apprehensive of. We have had enormous experiences and very sorrowful experiences. In the growth of democracy in our country where such a power has been exercised will amount to in abuse than in appreciation.

Now this is exactly as far as the Bill that is before us for discussion and for consideration is concerned, I am taking objection to this bringing of such a type of Legislation.

Now Sir, fifthly I would like to say as to what are the allegations that he has seen where he can find that these allegations are very very dangerous to the society? When they said "Communal" — I understand, what is "Communal". My feeling is where among Hindus and Muslims or among other communities, if there are any allegations, you have got to deal with them firmly, because you know my party believes in secularism but at the same time should not try to create redrag to give a feeling to think, to be inculcated a sense of prejudice and hatred in their minds it is being used against certain sections or it is likely to be used against certain sections of community. This is not going to contribute to the harmonious growth of communal amity or the concept of secularism. This is what I am trying to point out.

Now, I would also like the Chief Minister to explain to this House, under what grounds he was a party, where he has opposed NASA and how come the provisions that he has tried to enumerate here for consideration of this House are different. Probably they are much more repugnant as I have said earlier.

So, Sir, these are some of the factors which probably the Chief Minister has to explain and without proper explanation of all these factors, I think, the House, irrespective of whether they belong to Treasury Benches or the opposition, they should be able to find a rationale. I am appealing to the good sense of this House, irrespective of political parties to really ponder over and apply their minds, sit in judgement and make a rationale out of it and if they are convinced that what is being brought out here, is not going to be relished or appreciated by the people, I think they will have to muster their courage to go and tell their Chief Minister — to say — "Well, withdraw this Bill".

శ్రీ యం. ఓంకార్ :— నేను తమ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ ఆర్డినెన్స్ 27-1-1984 జారీ చేసినారు. మన అసెంబ్లీ సమావేశం అయినది ఫిబ్రవరి 9వ తారీకున. అంటే మధ్యన 12 రోజులు సైము వుంది. ఈ 12 రోజులలో యేమి అంత కొంప ముణిగిపోయిందని దీనిని తీసుకొని వచ్చినారు. మీకు వున్న ఎగ్జిక్యూటివ్ పవర్స్‌ను దుర్వినియోగం చేసి శాసన సభను అగౌరవపరచడం, కించపరచడం తప్ప మరొకటి కాదు. ఈ విషయంలోకి వస్తే ఇదివరకు కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు కూడా అన్ని పక్షాల వారము యీ కమ్యూనల్ రైట్స్ వచ్చినప్పుడు తీవ్రమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినాము. యే కమ్యూనిటీకి యే విధమైన పక్షపాతం చూపించకుండా కమ్యూనల్ ఫోర్సెస్‌ను అణచివేయాలని చెబుతూ వచ్చినాము. ఈ గవర్నమెంటు వచ్చిన తరువాత కూడా ఆ సందర్భంలో చెప్పినాము. దీనికోసం ప్రత్యేకమైన బిల్లు తీసుకురావలసిన అవసరం వుందని అనుకొని తీసుకు వచ్చినారు. దీని వెనుక ఇమిడి వున్నటువంటి ప్రమాదకరమైన పరిస్థితులు యేమిటనేది తమ ద్వారా సభా దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇదివరకు చట్టాలను చేసిన వారు కాంగ్రెస్ (ఐ) వారు. అనుభవించింది మేము. డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ క్రింద 16 నెలలు, మీసా క్రింద 22 నెలలు జైళ్ళలో వున్నాము. ఒక గూండాల యాక్టుని హౌస్‌లో పాస్ చేయడం జరిగింది. ఈ గూండాల యాక్టుని అన్ని రకాల ఫండమెంటల్ రైట్స్‌కు, నార్మల్ ప్రాక్టీస్ విరుద్ధం అయింది. అయినప్పటికీ సిహెచ్. రాజేశ్వరరావుగారు కోర్టులో చాలెంజ్ చేశారు. కానీ, గెలువ

లేకపోయారు. ఆ యాక్టు పాసయి మూడు సంవత్సరాలయిందని అనుకుంటాను. ఈ మూడు సంవత్సరాల కాలములో యే ఒక వ్యక్తి మీద కూడా ఆ చట్టాన్ని ఉపయోగించి చర్య తీసుకోలేదు. అంటే అది ఒక పనికిరాని చట్టంగా పెట్టుకొన్నారు. ఎందుకంటే తమ రాజకీయ ప్రత్యర్థుల మీద దెబ్బతీయటానికి యెపుడు అవసరమైతే అపుడు పెట్ట దానికి వుంచుకున్నారు. మా ముందు ప్రవేశపెట్టిన ఈ బిల్లులో డెఫినిషన్‌కు వచ్చే సరికి, పి.పి.సి., ఐ.పి.సి. దానికి సంబంధించిన దాని మీదనే ఆధారపడి వున్నారు. అట్లాగే సెక్షన్ 7లో వచ్చిన సమన్య యేమిటంటే 82 నుండి 83 వరకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973లో వున్న సెక్షన్స్ మీదనే ఆధారపడి వుంది. ఈ ప్రొవిజన్ లోని అధికారాలు ఇదివరకే అందులో పొందుపరచబడి వున్నాయి; అనేది స్పష్టంగా వుంది. డెఫినిషన్ క్రిందకు వస్తే ప్రతి రాజకీయ వ్యక్తి కాస్త తీవ్రంగా ఆలోచన చేయవలసిన అవసరముంది. కమ్యూనల్ ఫోర్సెస్‌కు మీరు వ్యతిరేకంగా పని చేస్తామని అనుకొంటే డెఫినిషన్ 2 (ఎ) లో Acting in any prejudicial manner to the maintenance of public order means - engaging him or making preparation for engaging in any communal activities which affect adversely or is like to affect adversely the maintenance of public order.... ఇది కేవలము కమ్యూనల్ ఫోర్సెస్‌కు మాత్రమే వర్తిస్తుందని అంటే అది చాలా తప్పవుతుంది. దాని క్రింద ఎక్స్‌ప్లెనేషన్ ఒకటి ఇచ్చారు. ఎక్స్‌ప్లెనేషన్‌లో ఇచ్చిన దానికి, దీనికి పరస్పరం విరుద్ధంగావుంది. అవసరము వచ్చినపుడు రాజకీయ ప్రత్యర్థుల మీద దెబ్బ తీయడానికి ఈ డెఫినిషన్‌లోని భాగాన్ని ఉపయోగించే ప్రమాదముంది. అందులో కమ్యూనల్ ఫోర్సెస్ గురించి ఉద్దేశించబడిన దానికి యీ భాగం యెందుకు పెట్టారు? కమ్యూనల్ ఆఫెండర్స్ అంటే యేమిటో మీరు క్రింద చెప్పారు. Communal Offender means, a person who either by himself or as a members or as a leader of the gang or any organisation commits or commits to count or abates or incite the commission of affence, punishable under section 153-A and 153-B of I.P.C. or under Chapter 15 of the said code.... అని అన్నారు. మీరు ఇపుడు పబ్లిక్ ఆర్డర్ విషయం గురించి పెట్టవలసిన అవసరము లేదు. ఇది ఖచ్చితంగా కమ్యూనల్ ఆఫెండర్స్ కోసము ఉపయోగించే యాక్టు ఇది. అయితే రాజకీయ ప్రత్యర్థుల మీద ఉపయోగించ డానికి దారి తీస్తుంది. రాజకీయ కార్యకలాపాలకు ఆటంకము కలిగిస్తుందని తప్పని సరిగా అర్థమవుతున్నది. పైగా ఎక్స్‌ప్లెనేషన్‌లో ఒకమాట అన్నారు. సెక్షన్ 2(ఎ)లో For the purpose of this clause Public Order shall be deemed to have been affected adversely or shall be deemed likely to be affected adversely - inter alia - ఇక్కడే వస్తుంది. అంటే ఆహాంగ్ ఆదర్ థింగ్స్, ఇక్కడ యేమంటున్నారంటే It is one of among other things....యిక్కడ

పబ్లిక్‌ను గురించి ఇచ్చిన దానిలో కమ్యూనల్ అఫెన్స్ అనేది It is one of among other things.... it is not for that sole purpose అని ఖచ్చితంగా అన్నిస్తుంది రెండవది యేమన్నారంటే, "డైరెక్టిలీ ఆర్ ఇండైరెక్టిలీ" అని అంటున్నారు. దీనికి చాలా అర్థముంది. ఇండైరెక్టిలీ అనే పేరుతో ఇంటిలో కూర్చున్న వాణ్ణి కూడా, ఆయన రాజకీయ ప్రత్యర్థి అయితే, "అయ్యా నీవు దీన్ని ఇండైరెక్టిలీ ప్రోత్సహిస్తున్నావు, కాబట్టి నీ పని పడతాము" అని చెప్పి తీసుకొని పోవచ్చు. ఎందుకు యీ విధంగా పెట్టారు? ఇది పూర్తిగా దురుద్దేశముతో పెట్టినట్లు స్పష్టంగా కనబడుతున్నది. ఇదివరకే గౌరవ ప్రతిపక్ష నాయకుడు మదన్‌మోహన్‌గారు చెప్పారు. నాసా ఇపుడు అమలులోనే వుంది. మీసా రద్దయినా, ప్రివెంటెచ్ డెటెన్షన్ యాక్ట్ అమలులోనే వుంది. ఇంతలో కూడా మేరు అత్యవసర పరిస్థితులలో వచ్చినా కూడా ఉపయోగించుకోడానికి మీకేమీ అభ్యంతరం లేదు కదా? ఇక్కడ మొన్న నాసా ఉపయోగించారు. డిటెన్షన్ చట్టాన్ని ఇక్కడ ఉపయోగించుకోవచ్చు, మీకు అధికారాలున్నాయి. మీసా రద్దు అయిపోయింది. దానితో సంబంధము లేదు. నాసా, మీసా, ఎస్మా గాని లేక పోతే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని గాని, ఎకనామిక్ అఫెండర్స్‌కు వ్యతిరేకంగా, కమ్యూనల్ పోర్సెస్‌కు వ్యతిరేకంగా మీరు ఉపయోగిస్తున్నపుడు, భారతదేశములో యే ఒక్క రాజకీయ పార్టీ కూడా దాన్ని వ్యతిరేకించదు. కమ్యూనల్ అఫెండర్స్ అని చెప్పి, రాజకీయ ప్రత్యర్థులకు ఉపయోగిస్తున్నారు. అది వాస్తవంగా కూడా జరిగింది. కమ్యూనల్ అఫెండర్స్‌ను అణచాలంటే ఇదివరకున్న చట్టాలు సరిపోతాయి. పి.డి. చట్టములోని క్లాజులు వున్నవి వున్నట్లుగా ఇందులో అడాప్ట్ చేశారు. ఉదా : అరెస్టులు యెలా చేయాలి? గ్రౌండ్ యెలా వుండాలి? బోర్డును యెలా యేర్పాటు చేయాలి? అనేది ఈ యాక్టులో వుంది. ఇక్కడ మంచి పదజాలం వుపయోగించినప్పటికీ అంబానా జరిగింది యేమిటి? దీన్ని అమలుచేసేది జిల్లా కలెక్టరు, డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్. సిటీకి సంబంధించినంతవరకు పోలీస్ కమీషనర్ వుంటారు. వాళ్ళు ఇద్దరు చేసింది తప్పు అయినా తప్పనిసరిగా అంగీకరించాలి. మాకు ఇదివరకు ఇచ్చిన నోటు ఆర్డరు గవర్నర్ గారి ఆజ్ఞతో వచ్చాయి. పోలీస్ కమీషనర్, డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ పేరుతో కూడా తరువాత వచ్చాయి. అందులో వుంది యేమంటే, "ఇఫ్ గవర్నమెంట్ శాటిస్‌ఫై" అని వుంది. ఈ శాటిస్‌ఫాక్షన్ అనేది యెవరికి అంటే వున్నటువంటి హెడ్ కానిస్టేబుల్స్ తయారుచేసిన రిపోర్టు ప్రకారంగా, ఫలానా కమ్యూనల్ అఫెండర్, గవర్నమెంటు ఆర్డరుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడని చెబితే అదే మీరు ఆమోదిస్తారు. అంటే పోలీస్ వారిచ్చిన రిపోర్టు ప్రకారం జరుగుతున్నదన్నమాట. నేను మీసా క్రింద డిటెయిన్ చేయబడి, విడుదల అయిన తరువాత, నేను ఆనాడు చీఫ్ సెక్రటరీ భగవాన్‌దాస్‌గారి దగ్గరకు వెళ్ళి మాట్లాడాను. "సబ్జెక్టు టు శాటిస్‌ఫాక్షన్" అని అన్నారు కదా,

గ్రామాల్లో వుండే పోలీస్ చెప్పించే మీరు దానిపై ఆధారపడుతారు కదా అని అంటే అవును మాకు అంతకంటే ఆధారము యేముంది? పోలీస్ కానిస్టేబుల్స్ యేమి చెప్పినా అది ఒప్పుకుంటాము అని వారు బహిరంగంగా నాతో అన్నారు. ఈ పక్షములో ఉన్న వారు, ఆ పక్షములో వున్నవారు తరచు ఒక ఆరోపణ చేస్తూ వస్తున్నారు. యేమంటే హైదరాబాదులో పోలీస్ డిపార్టుమెంటులోని పోలీస్ అధికారులు బదిలీ కాకుండా అక్కడే తిష్ట వేసుకొని వున్నారు. ఆ కారణంచేత, ఈ కమ్యూనల్ ఫోర్సెస్ వెనుక వారి హస్తమున్నట్లు కనబడుతున్నది. వాళ్ళు వాళ్ళ పవర్స్‌ను మిస్‌యూజ్ చేసే ప్రమాద ముందని అంటున్నారు. మీరంతా కోరింది యేమిటంటే నాలుగు వారాలు డిటెన్షన్‌లో వుంచడానికి ఇంత పెద్ద చట్టమా" దాని పైన యింకో క్లాజ్ పెట్టారు. నాలుగు వారాలు, ఆ తరువాత ఆఫీసర్ అనుకొంటే ఆరు నెలలు ఆ విధంగా ఎన్నిసార్లయినా ఎక్స్‌టెండ్ చేసుకొంటూ పోవచ్చు. మేము మీసా క్రింద అరెస్ట్ అయినపుడు డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ క్రింద మొదట నాలుగు వారాలు అన్నారు తరువాత ఆరు నెలలు ఎక్స్‌టెండ్ చేశారు, ఆ తరువాత మరో ఆరు నెలలు ఈ విధంగా ఎక్స్‌టెండ్ .....

POINT OF INFORMATION

re : Alleged Beating of a Press Photographer "Eenadu"

Sri A. Madan Mohan :— Sir, I am raising a very urgent matter as to what has happened just now.

A Press Photographer of "EENADU" has been beaten up and taken by Police in a lorry when they were covering about the Advocates Procession I am saying about the abuse of this Legislation, only because it is relavant and I am just bringing to your notice Sir. This has been what happend with the Press many times and this matter was brought before this House and there is no categorical Assurance that they would not be handled, the way they have been handled. Now when the Press Reporters were covering the procession of Advocates, the Police to take law into their own hands and then ultimately if the law protector has to exercise so arbitrarily and beat a Photographer and take him in a lorry, what is the security Sir?

Mr. Speaker :— You please give a notice.

Sri A. Madan Mohan :— It is not a question of giving notice. This incident has taken place just now. I am not speaking of something which has happened day before yesterday or year before last. We would like to bring it to the notice of the Chief Minister through you....

Point of Information :
re : Alleged Beating of a Press Photographer "Eenadu"

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అడ్వకేట్సును కొట్టారని వారు ప్రొసెషన్ తెస్తే ఆ అడ్వకేట్సును అరెస్టు చేశారు. ఆ సంఘటనను ఫోటో తీయబోతే ఆ "ఈనాడు" ఫోటోగ్రాఫర్‌ను కొట్టారు. శాసన సభలో చెప్పుకుందామంటే ఇక్కడ వదలి పెట్టరు? ఇంక యెక్కడ వదలి పెడతారు? వారికి ఎక్కడ రక్షణ వుంటుంది? ఇది చాలా తీవ్ర మయిన విషయం.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— నేను ఇపుడే బయట నుంచి వచ్చాను. వచ్చిన తరువాత యీ విషయం ముఖ్యమంత్రిగారికి చెప్పాను. ఆపరికి కూడా చెప్పాను. బయట అడ్వకేట్స్‌ను అరెస్టు చేశారు, అని చెప్పాను. ట్రాఫిక్ అంతా కూడా బయట జామ్ అయిపోయింది. ఈ సంఘటనలను ఫోటోలు తీస్తున్న ఫోటో గ్రాఫర్ యొక్క కెమెరాను లాక్కున్నారు. మొన్న ఇక్కడ ముఖ్యమంత్రిగారు స్పష్టంగా హామీ ఇచ్చారు. ఇకమీదట ప్రెస్ వారి మీద దాడులు జరగవని చెప్పడం జరిగింది. వారు ఇచ్చిన హామీలు అమలుపరచవలసిన బాధ్యత అధికారులకు వుంది. ఇపుడు సంఘటనలో అడ్వకేట్సు అరెస్టు అయి వుంటే వారిని రిలీజ్ చేయవలసిందిగా అధికారులకు చెబుతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇపుడు ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే అసలు అడ్వకేట్సును కొట్టారని వారు ఊరేగింపు తీసుకునివస్తే ఇటువంటి సంఘటన జరగడం మంచిదా? It will not speak well of the Government or behaviour of the police. I request the Chief Minister through the Hon. Speaker to take firm action on the people who are responsible for this. This is not the first time it is happening. It has become a regular practice. And they should not be allowed to be pardoned like this.

శ్రీ యం. ఓంకార్ :— అసెంబ్లీ జరుగుతున్న సమయంలో ప్రతిరోజూ ఈ పత్రికా విలేఖరులపై దాడుల విషయం చర్చకు తెస్తున్నపుడు ఇపుడు దారుణంగా అడ్వకేట్సు మీద, ప్రెస్ రిపోర్టర్స్ మీద, ఫోటోగ్రాఫర్స్ మీద దాడులు జరగడం చాలా తీవ్రమైన విషయం. ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలకు గౌరవం లేకుండా, మేము మాట్లాడిన విషయాలకు గౌరవం లేకుండా, అధ్యక్ష స్థానంలో కూర్చున్న తమకూ గౌరవం లేకుండా బయట యీ దాడులు జరుగుతూ వుంటే సామాన్యులకు రక్షణ యెక్కడ వుంటుంది? ఇపుడు తీసుకువచ్చిన బిల్లు ప్రకారంగా విశేష అధికారాలను పోలీసు వారికి యిస్తున్నారు. ఇకముందు ఇటువంటివి జరగవని ముఖ్య మంత్రిగారు ఇక్కడ స్టేట్‌మెంట్ చేయాలి.

Sri S. Jaipal Reddy :— Sir, I was trying to go out of the Assembly premises and the gate was closed. This, I am mentioning only to indicate the tension prevailing outside the House. బయట నేను

10 నిముషాలు వుండి రావడం జరిగింది. I om only indicating the tension that is prevailing outside. అడ్వకేట్సు నిరసన తెలిపారు కనుక వారి పైన యాక్షన్ తీసుకున్నారు. యే పరిస్థితులలో ఆ యాక్షన్ తీసుకున్నారో మాకు తెలియదు. కాని ఫొటోగ్రాఫర్ పైన దాడి జరపడం అనేది చాలా గర్హనీయము. ఫొటోగ్రాఫర్ ఫొటోలు తీసుకోకూడదని చట్టంలో యెక్కడ అయినా వుందా? బీహార్ మూమెంట్‌లో జయప్రకాష్‌గారిని కొట్టినపుడు స్టేట్స్‌మెన్ ఫొటోగ్రాపర్ ఫొటో తీశాడు. It become a great piece of evidence. The camera does not lie. If beating was justified, there was no need for the police to prevent a camera man from taking a snap?

شری سلطان صلاح الدین اویسی - جناب اسپیکر صاحب جو کچھ بھی پولیس کے تعلق بحث ہورہی ہے - آپ خود اس سے اندازہ کرسکتے ہیں کہ پولیس کے ہاتھ میں ایک ایسے بل لاکر دے رہے ہیں - جو ایک نالائیق قسم کے پولیس والے ہیں - آپ خود اس سے بخوبی اندازہ کرسکتے ہیں کہ جو وکلاء کا جلوس آرہا تھا تو پہلے پولیس انکو گرفتار کررہی ہے - اور فوٹوگرافر کا کیمرہ کھینچ لی ہے اور اسکو ماری ہے یہ چیز اس سے پہلے بھی کئی مرتبہ کیمرمین لوگوں کے ساتھ ایسی حرکت ہوچکی ہے - اسکے باوجود چیف منسٹر صاحب اپنی پولیس کو کنٹرول کرنے میں ناکام رہے اب آپ غور کیجئے اسکے بعد بھی ان لوگوں کو ایسا بل لاکر دے رہے ہیں - ایسا معلوم ہورہا ہے کہ ایک دیوانے کے ہاتھ میں تلوار دے رہے ہیں - جو پاگل اور راشی ہیں یہ ایسی حرکتیں کررہے ہیں جس سے جمہوریت کا کیا حال ہوگا

శ్రీ మహమ్మద్ ఒజవ్ అలీ :— నిన్న కాకుండా మొన్నటి రోజున యీ ప్రజాస్వామ్యం పౌరహక్కుల పరిరక్షణ విషయంలో చర్చలు జరుగుతున్నప్పుడు పత్రికా స్వాతంత్ర్యము కాపాడగలమని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఇటువంటి దాడులు జరుగుతున్నపుడు యీ ప్రభుత్వ వైఖరి యేమిటనేది కావాలి. ఇపుడు వెంకయ్య నాయుడుగారు చెప్పినదేమంటే ముఖ్యమంత్రిగారు అరెస్టు చేసిన అడ్వకేట్సును వదలి వేస్తామని అన్నారని చెప్పారు. కాని ఇది చిత్తశుద్ధితో పోలీసు మెకానిజమ్ వర్కు చేస్తే తప్ప న్యాయం జరుగదు. అట్లాగ అన్యాయం జరుగుతూనే వుంటుంది. ఇపుడు అసెంబ్లీకి వచ్చిన వారి మీద ఇటువంటి దౌర్జన్యాలు జరుగుతూ వుంటే పౌరహక్కులకు రక్షణ వుండదు. ఇట్లాగ కేసులాలు లాగుకోవడం అనేది ప్రతీకార చర్యగా చేసింది అనేటటువంటిది ఇందులో ఇన్వాల్వ్ అయి వుంది. దీనిని బయటకు తీయవలసిన ఆగత్యం యెంతయినా వుంది.

శ్రీ కె. మృత్యుంజయమ్ :— అసెంబ్లీ సెషన్‌లో వున్నపుడు వివిధ రకాలకు సంబంధించిన దౌర్జన్యాల మీద వారి వాదనను తెలుపుకునేందుకు ఇక్కడకు ఊరేగింపుగా వస్తారు. ఇపుడు విద్యావంతులు, న్యాయ పట్టభద్రులు, మేధావులు అయిన అడ్వకేట్సు ఊరేగింపుగా వచ్చినపుడు వారిని అరెస్టు చేయడం మంచిది కాదు. అట్లాగే పత్రికా ఫొటోగ్రాఫర్ మీద కూడా దాడులు జరపడం మంచి పని కాదని తెలియజేస్తున్నాను.

(At this stage, the Pressmen were seen leaving the Press gallery)

Sri A. Madan Mohan :— Sir, this is an extraordinary situation, the Press is boycotting. I think, it behaves on the Chief Minister to immediately reassure them that such acts will not be repeated and stern action will be taken against those who are indulging in this. Otherwise, probably we will have to....

Sri N.T. Rama Rao :— I will re-assure, what is there? The Government is very strict in implementing this. Just now, I reassure the House that it shall be done.

Sri A. Madan Mohan :— It shall be done, what?

Sri N.T. Rama Rao :— This offence of the Police department against the Press people.

Sri M. Venkaiah Naidu :— Is it the meaning of the Chief Minister's assurance that action will be taken against such of the people who have involved in this nasty incident of the pressmen?

శ్రీ యన్.టి. రామారావు :— ఈ హౌస్‌లో నేను కూర్చొని వుండగా విషయాలు గౌరవ సభ్యులు చెప్పారు. విషయం యేమిటో తెలుసుకొని వెంటనే చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి :— ఇపుడు ప్రెస్‌మెన్ సభను బాయ్‌కాట్ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ఒక హామీ ఇచ్చారు. ఆ హామీకి యేమీ విలువలేదని స్పష్టంగా తేలుతున్నది కాబట్టి ఇక్కడ నా బేసిక్ పాయింట్ యేమిటంటే యీ ప్రొఫెషనిస్ట్‌పైన ఆటాక్ చేయడము తప్పు అన్నప్పుడు why should the photographer be assaulted? Under what provision of Law are you preventing the camera man from taking snaps? What is the legal sanction?

Mr. Speaker :— We do not know what has happened?

Sri S. Jaipal Reddy :— Sir, myself went there.

శ్రీ యన్.టి. రామారావు :—నేను ఇక్కడ కూర్చున్నప్పుడు నాకు వర్తమానం అందింది. ఇది యే విధంగా జరిగింది అనేది విచారణ చేయాలి. తరువాత దీనికి బాధ్యుడైన వారి మీద యాక్షన్ తీసుకుంటాను.

Mr. Speaker :— If something has happened outside, you have brought it to our notice and the Chief Minister said that he will be taking action. What else is required?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— ఒమరు ఈ సభలో వున్నప్పుడు ఓపుర లాయరు కూడా కాబట్టి అన్ని విషయాలు తమకు తెలుసు. తమరు దీనిని ఇంత రొటీన్‌గా తీసుకోవడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ :— నేను రొటీన్‌గా తీసుకోలేదు.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— ఇంటకుముందు ప్రతిపక్షంలోవున్న సభ్యులంతా యీ విషయం మీద వాకౌట్ చేశారు. ప్రెస్ వారు కూడా వాకౌట్ చేశారు. ఇపుడు ప్రెస్ వారు కూడా సభ నుంచి బాయ్‌కాట్ చేస్తూవుంటే, దీని తీవ్రత అర్థం అవుతుంది. అడ్వకేట్సు ఇక్కడకు ఊరేగింపుగా వచ్చారంటే వారి దగ్గర ఎక్స్‌ప్లోజివ్ సెంటర్సు వున్నాయా, 303 రైఫిల్స్‌వున్నాయా, లేక స్టెన్ గన్స్ తీసుకువచ్చారనా? ఎందుకు వారిని కొట్టారు?ముఖ్యమంత్రిగారు యీసభలో హామీ ఇచ్చిన తరువాత ఈ సంఘటనలు జరుగుతున్నవి. ఇట్లా విచ్చలవిడిగా పోలీసులు చేస్తున్న పనులకు ఎక్కడో అక్కడ వాటికి పరిష్కారం జరిగి ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలి కదా?

మిస్టర్ స్పీకర్ :— ఇపుడు సభ్యులు ముఖ్యమంత్రిగారి దృష్టికి విషయం తీసుకు వచ్చారు. ముఖ్యమంత్రిగారు చాని మీద హామీ ఇచ్చారు కదా?

శ్రీ ఎం. కిషన్‌రావు (సికింద్రాబాదు) :— అధ్యక్ష, ఈ విషయం జరిగినదని తెలియగానే నేను బైటకు వెళ్ళాను. ప్రెస్ రిపోర్టర్స్ ఈ విషయం చెప్పగానే అక్కడ ఉండే సి.ఐ డి. ఆఫీసరును అడిగాను. వాస్తవంగా ఆ విధంగా జరగలేదని....

(ఇంటరప్షన్స్)

Sri S. Jaipal reddy :— No, Sir

Sri M. Kishen Rao:— Wait, wait. I am telling that this is my information. You might have got some information. But it is my duty to tell the House.

(INTERRUPTIONS)

Sri A. Madan Mohan :— Is he de-facto Chief Minister or the Chief Minister? Who is he? What is his competence?

Point of Information :
re : Alleged Beating of a Press Photographer "Eenadu"

Sri M. Kishen Rao :— I am a Member. I have got a right to reply. అవునండీ. మాకు తెలిసిన ఇన్ఫర్మేషన్ ఇది. వారికి తెలిసినదే సత్యము అనుకోవడం మంచిదికాదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— వారికి తెలిసిన సమాచారం వారు చెప్పారు.

Sri A. Madan Mohan :— What is his right to defend the Government? No, we do not allow it. We will not allow it.

శ్రీ ఎం. కిషన్‌రావు :— అధ్యక్షా, వారికి అధికారం ఉన్నట్లే నాకు తెలిసిన విషయం నేను చెప్పడానికి నాకు అధికారం ఉంది.

Sri S. Jaipal reddy : No, Sir. We do not allow it.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్ :— రిప్లయి కాదు. వారికి తెలిసిన విషయం వారు చెప్పారు.

శ్రీ ఎం. కిషన్‌రావు :— అధ్యక్షా, నేను చెప్పిన విషయం రైటా, రాంగా అనేది తరువాత. నేను రెండు విషయాలు తెలుసుకున్నాను. నాకు తెలిసిన సంగతి ఏమంటే, ఒక ప్రెస్ రిపోర్టరు చెప్పగానే నేను బయటకు పోయి, విషయం తెలుసుకోగా, అటువంటిదేమీ జరగలేదనే సమాచారం వచ్చింది. కనుక ఈ రెండిటి మీద సరైన విచారణ జరపాలని కోరుతున్నాను.

Sri M. Venkaiah Naidu :— We never wanted to make it a political issue. Otherwise, I would have straight-away raised the issue in the House. I just broached you and informed you also. Because it happened before the Assembly and I had gone outside and seen what has happened there, I posted the Chief Minister also with what was happening outside. My only plea now is ఇప్పుడు ఏమి జరిగిందనే విషయంలో వెర్బాటిమ్ చెప్పేవారు ఎవరూ లేరు. నేను అంగీకరిస్తున్నాను. a photographer was taken into custody and his camera was snatched away. This is the first hand information coming from a pressman. Secondly, the advocates who were coming in a procession were obstructed and taken into custody.

What I am asking the Government is ఎవరయితే యీ సంఘటనలో బాధ్యులో, వారి మీద స్ట్రింజెంట్ ఏక్షన్ తీసుకుంటామనే హామీతోపాటు let the Government take steps to see that a dialogue is started with pressmen and the wounded feelings of the pressmen also must be understood. దానికి గాను ఏ విధమైన హామీ ఇచ్చి నమ్మకం కలిగిస్తామనేది చూడవలసిన సంగతి. ఇష్యూ పూర్వాపరాలు, మెరిట్స్ తరువాత ఆలోచిద్దాము. ఇదే మొదటి

సారిగా జరిగిన సంఘటన కనుక ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు అనుకునేవారము. కానీ రొటీన్‌గా జరుగుతున్న సంఘటనలు ఇవి. కనుక ముఖ్యమంత్రిగారు తన తరపున సమాచారశాఖ మంత్రిగారిని పంపి వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఆ తరువాత సభలో ప్రకటన చేయమనండి. మనకు హైముంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పవలసింది చెప్పారు. గౌరవనీయులైన విప్‌గారు ఇది జరగలేదని అన్నారు. వాస్తవంగా నేను ప్రెస్ వారితో ఇప్పుడు వెళ్ళి మాట్లాడాను. దెబ్బతిన్న వ్యక్తి కేశవ్. అతను "ఈనాడు" ఫోటోగ్రాఫర్. ఆతనిని కొట్టడం వల్ల లాఠీ తునాతునకలైంది. అలను స్పృహ తప్పి పడిపోయాడు. కెమెరా పగిలిపోయింది.

మిస్టర్ స్పీకరు :— విప్‌గారు తనకు తెలిసిన విషయం చెప్పారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— సభలో దాధ్యతాయుతంగా ఉన్న వ్యక్తి లప్పుడు సమాచారం యెట్లా ఇస్తారు?

మిస్టరు స్పీకరు :— ఎంక్వయిరీ చేస్తామన్నారు కదా? ఫాక్ట్స్ ఎమిటో తెలుసు కుంటారు. తొందర ఎందుకు?

శ్రీ ఎం. ఓంకార్ :— ప్రెస్ లేకుండా ఏమి చర్చిద్దాము? ఎట్లా సాధ్యం అవు తుంది? కనుక సభను వాయిదా వేయండి.

మిస్టరు స్పీకరు :— నేను ఏమి చేయాలి? ప్రెస్ లేకపోతే నేనేమి చేయగలను?

శ్రీ ఎం. ఓంకార్ :— అది గవర్నమెంటు బాధ్యత. వారు లేకపోతే తీసుకు రావాలి.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— అధ్యక్షా, ప్రెస్ లేకుండా సాధ్యం కాదు. అది జరగదు. ప్రజాస్వామ్యంలో ప్రెస్ ఒక భాగం. ప్రతి డిబేటును ప్రెస్ నోట్ చేసుకోవాలి. విషయాలు దేశానికి తెలియాలి.

మిస్టరు స్పీకరు :— వారు రాకపోతే నేను ఏమి చేయాలి?

Sri M. Venkaiah Naidu :— Sir, you must understand the spirit properly in which we raised the issue.

(INTERRUPTIONS)

ఓంకార్‌గారు కానీ మరొకరు కానీ తమ అభిప్రాయాలను సభలో వెల్లడిస్తున్న సమయ ములో సభకే కాకుండా ఆ విషయాలు ప్రజలకు కూడా తెలియాలి. పత్రికా విలేఖరుల గ్యాలరీ ఉండడం it is not at the mercy of anybody. It is the privilege of the House. If privilege is affected, then we will also appeal to the Chair.

మిస్టరు స్పీకరు :— రాకపోతే నేనేమి చేయాలి. How can I compel them to come?

Sri S. Jaipal Reddy :— The Chief Minister must take the initiative and make an effort in bringing an amicable settlement with the press.

మిస్టరు స్పీకరు :— అట్లా చెప్పండి.

Sri N. T. Rama Rao :— It has already been taken. The Minister for Information was sent to appease them, to convince them and impress upon them to come to the House.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్ష, ప్రెస్ వారు వచ్చే దాకా అచ్‌జర్న్ చేయండి.

మిస్టరు స్పీకరు :— అదెట్లా? ప్రెస్‌వారు వచ్చిన తరువాతే మీరు మాటాడండి. ఈ లోగా వెరే సభ్యులు మాట్లాడుతారు. ప్రెస్ లేకపోతే వాయిదా వేయాలని ఎక్కడ ఉంది?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్ :— విషయం ఏమంటే మామూలు పద్ధతులలో గవర్న్ మెంటు బాధ్యత ఏమంటే ప్రెస్ వారు వచ్చేట్లుగా చూడాలి. ఇది అసాధారణ పరిస్థితులలో జరిగింది కనుక అవసరమైతే 5 లేక 10 నిముషాలుపాటు సభను వాయిదావేయండి.

మిస్టరు స్పీకరు :— మీ బాధ నాకు అర్థం అయింది. కానీ మీరు మాట్లాడేది సభ కోసం. ప్రెస్ కోసం కాదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మేము ప్రజల కోసం మాట్లాడుతాము. మీరు ఆ మాట అనడం ఉచితం కాదు. ప్రెస్ రాకపోతే మీరు మంత్రం వేసి రప్పించలేరు. It is the duty and responsibility of the Speaker to take necessary steps to see that the wounded feelings are assuaged and they are requested to come.

మిస్టరు స్పీకరు :— ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేస్తున్నారని చెప్పాను కదా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఆ మాట చెప్పండి. రాకపోతే ఏమి చేయాలి అనడం భావ్యం కాదు. టైము అయిపోయింది. కనుక సభను వాయిదా వేయండి.

శ్రీ ఎన్.టి. రామారావు :— ఈ విషయంలో గౌరవ సభ్యులు ఏ మాత్రం అనుమాన పడనక్కర లేదు. దురుసుతనం జరిగితే వెంటనే చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్ :— ప్రెస్ వారిని గ్యా

(ఇంటరప్షన్స్)

Sri S. Jaipal Reddy :— Is it difficult for the Government to know about it? It happened right before the House. If Sri Kishen Rao as a Member is able to get information, why not the Chief Minister?

మిన్టరు స్పీకరు:—తెలుసుకుంటామని చెప్పారు కదా? చర్య తీసుకుంటామన్నారు. The matter is being taken cognizance of and the Chief Minister has said that he is going to take stern action.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— అధ్యక్షా, అరగంట నుంచీ కూడా ముఖ్యమంత్రిగారికి విషయం తెలియలేదా? ప్రభుత్వం యే రకంగా పని చేస్తున్నదో దీనిని బట్టే తెలుస్తున్నది. అసెంబ్లీ ముందు జరిగిన వ్యవహారం ముఖ్యమంత్రిగారికి తెలియకపోతే ఎట్లా?

శ్రీ ఎం. ఓంకార్ :— చర్య తీసుకోవడం ఒకటి. ప్రెస్ వారికి నచ్చచెప్పి వారిని సభకు రప్పించాలి. తమరు సభాధ్యక్షులుగా ఉన్నారు. ఈ సభ గౌరవాన్ని, మా హక్కు-లను కాపాడాలి. ప్రెస్ దీనిలో ఒక భాగము. అది మా ప్రివిలేజి. అది లేకుండా చేయడం పంచిది కాదు. దయచేసి ముఖ్యమంత్రి గారితో సంప్రదించి, 5, 10 నిమిషాల పాటు సభను వాయిదా వేయండి. దీని వల్ల నష్టం లేదు. ఇది మన గౌరవాన్ని పెంచుతుంది.

మిన్టర్ స్పీకరు :— ప్రెస్ రాకపోతే ఏం చేద్దాము.

శ్రీ ఎం. ఓంకార్ :— తమరు అంత దూరం వ్యాఖ్యానించరాదు.

మిన్టరు స్పీకరు :— మొన్న క్వశ్చన్ అవర్‌లో గంట సేపు ప్రెస్ రాకపోతే ఏమి చేశాము. ఊరుకున్నామా లేదా?

శ్రీ ఎం. ఓంకార్ :— అది వేరే సంగతి.

శ్రీ ఎం. కిషన్‌రావు :— నా పాయింటు ఆఫ్ ఆర్డర్ ఏమిటీ అంటే అధ్యక్షా, ఇప్పుడు ఈ యొక్క- హౌసు ఏదయితే ఉన్నదో, ఆ ఇన్సిడెంటు జరిగిన పరిస్థితి ప్రెస్ లేకపోయి ఉంటే, హౌసు నడపవచ్చునా, నడపరాదా అనే రూలింగు ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. ఈ రోజు యీ పరిస్థితి రావచ్చు. రేపు ఇంకొక పరిస్థితి రావచ్చు. ఈ విషయం గురించి పోస్ట్‌పోన్ చేయవలసిన అవసరం ఉన్నదా, లేదా?

మిన్టరు స్పీకరు :— ఈ విషయం గురించి హౌసు పోస్ట్‌పోన్ చేయను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— ప్రెస్ లేకుండా, హౌసు నడపవలెనా, వద్దా? అసలు వాళ్ళ మీద మనం డిపెండు అవుతామా అని మీరు ఇచ్చిన ఆదేశం, ఆ కామెంటరీ మాకు చాలా అన్యాయం జరిగేటటువంటిది. అధ్యక్షా, యీ అసెంబ్లీలోనే కిషన్ రావుగారు చెప్పినట్లు భారతీయ రాజ్యాంగం సంక్రమింప చేసిన అధికారాన్ని అధిగమించే కామెంటరీ చేయడం జరిగింది. దానికి నేను విచారిస్తున్నాను. చింతపడు

తున్నాను. ఈ అసెంబ్లీలో యే డిబేటు జరిగినా కూడా, ఒక్క రీజనల్ కమిటీకి తప్ప రాజ్యాంగ రీత్యా సంక్రమించిన హక్కు, ప్రెస్‌ను, ప్రెస్ గ్యాలరీలోకి రావడానికి ఆంక్షలు విధించబడినాయి. నా అనుభవంలో నేను ఇక్కడ చూసినటువంటిది. ఈనాడు అసెంబ్లీలో డెబేటులకు కూడా మరి ఆంక్షలు . .

మిస్టరు స్పీకరు :— ఆంక్షలు ఎవరు విధించారు?

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:— మేము అందరమూ కూడా రీజినల్ కమిటీలో ఉండి ప్రెస్ లేకుండా, దానికి అంతరాయం కలిగించే యేర్పాట్లు జరిగినప్పుడు....

మిస్టరు స్పీకరు :— ఆంక్షలు ఎవరు విధించారు? వారు వెళ్ళిపోయారు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— కామెంటరీ వల్ల మాకు నష్టం జరుగుతున్నది. పోనీ ఓపిక లేకపోతే హౌసు అడ్జర్న్ చేయండి. లేపోతే ప్రెస్‌ను పిలిపించండి.

మిస్టరు స్పీకరు :— కామెంటరీ కాదు. నాకు ఓపిక లేకపోవడం కాదు.

Sri M. Venkaiah Naidu :— I request the Members not to take this issue to logical ends, by raising point of orders, over this issue. The Speaker can also very well say that he can conduct the House with the rulling Members and without the opposition.

The only issue we are making out here is..... ఇది ఇక్కడ ప్రెస్ మాన్‌కు సెకండ్ ప్లైము, థర్డ్ ప్లైము. రక్షణ లేదు కనుక ప్రొటెస్టు చేసి వెళ్ళారు. వాళ్ళు ప్రొటెస్టు చేసి వెళ్ళినప్పుడు మనం సభ యొక్క సాంప్రదాయాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు తెలపాలి కదా? ఇందాక మీరు అన్నారు. "ఏమీ వాళ్ళు లేకపోతే హౌసు నడవదా?" అని వాళ్ళు లేకపోతే నడవవచ్చు, కానీ మనం ఏ పర్పస్ కోసం హౌసులో కూర్చున్నామో. ఆ పర్పస్ నెరవేరదు కాబట్టి మేము మీకు అపీల్ చేశాము. స్పీకరుగారు మరి ప్రభుత్వాన్ని ఒప్పించి అయినా సరే, లేదా వారి మనసు గాయపడిన దానికి వారికి కనిపించి చెప్పి తిరిగి వారిని తీసుకు వచ్చే దాని కోసం ప్రయత్నం చేయమని సపోర్ట్ నేను ఒకటి అంటాను.

What is the law to compel the Press-men to come and report the proceedings of the House? If they are not properly protected, tomorrow, they may say—"because you are not taken care of us, we will decide not to cover your proceedings.".

(INTERRUPTIONS)

మనం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే దానికి కష్టపడుతున్నాము. అందరమూ పని చేస్తున్నాము. ప్రతి ఒక్కరికి ప్రజాస్వామ్య విశ్వాసం వుందని చెప్పి ప్రకటించుకుంటాము. దానిగురించి పని చేయడానికి కావలసిన పద్ధతి వెతుక్కోవాలి. కాపీ మనం పాయింటు ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసుకుని పనులు చేసుకుంటే బాగుంటుంది.

మిస్టరు స్పీకరు :— మీరు చెప్పారు. సి.ఎమ్. గారు చెప్పారు. ఇన్వెస్టిగేషను మినిష్టరుగారిని పంపించారు. ఇదీ జరుగుతున్న పరిస్థితి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— దానిని గురించే మనం పోదాము. హోస్టీ కామెంట్సు వద్దు.

(INTERRUPTIONS)

Sri A. Madan Mohan :— Yesterday, in the Business Advisory Committee meeting, we have discussed thread-bare about this aspect. We have taken a decision not to continue the Session beyond 1-30 p.m. It is now crossed 1-30 p.m. The tempers are running very high. It is better to adjourn the House now. Let us meet again in a calm and cool atmosphere on 14th.

Mr. Speaker :— What shall we do? (Towards the C.M.)

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకరు :— ఆ మాటకొస్తే మనం 9-30 కి క్వశ్చన్ అవర్ క్లోజ్ చేస్తున్నామా? దానికి పాయింటు ఆఫ్ ఆర్డరు ఏమున్నది?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— ఇటీజ్ ఏ ప్రెరొగేటివ్ ఆఫ్ ది స్పీకర్.

మిస్టరు స్పీకరు :— వారు వాయిదా వేయమంటున్నారు. ఏం చేద్దాం? (సి.ఎం. గారి వైపు చూస్తూ)

శ్రీ ఎన్.టి. రామారావు :— దీని విషయం నేను ఎంక్వయిరీ చేయించి తరువాత తెలియజేస్తాను.

మిస్టరు స్పీకరు :— అది కాదు వారు....

శ్రీ ఎన్.టి. రామారావు :— అదే నేను చెబుతున్నాను. నేను ప్రెస్ వారిని అగౌరవపరచడానికో లేకపోతే వారు లేకుండా ప్రొసీడింగ్సు జరపాలనే ఉద్దేశం కాదు. వారికి అన్యాయం చేయడం కూడా నా ఉద్దేశం కాదు. యదార్థాలు తెలుసుకోవడానికి మంత్రిగారిని పంపించాను. ఆయన ఇంకా రాలేదు. కాబట్టి ఈనాడు యదార్థంగా అడ్జర్న్ చేయవలసిన అవసరం లేదని నేను చెబుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు :— నన్ను చెప్పనివ్వండి. స్లీజ్. ఒకవేళ కాదూ అంటారా నాకు ఏమీ అబ్జెక్షను లేదు. అడ్జర్న్ చేద్దాము.

శ్రీ ఎం. ఓంకార్ :— వారు అంగీకరించారు. అడ్జర్న్ చేయండి.

Mr. Speaker :— The House adjourned till 8-30 a.m. on 14th March, 1984. 1-37 p.m.

(Then, the House was adjourned till 8-30 a.m. on 14th March, 1984.)

APPENDIX—I

Report of the decisions of the business advisory committee taken at its meeting held on 6th March, 1984.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 6th March, 1984 in regard to the Business to be transacted in the Assembly.

14-3-1984 (Wednesday)	1. Discussion and Passing of the Supplementary Estimates of Expenditure 1983-84.
Morning and Evening.	2. The Andhra Pradesh Abolition of Posts of Part-time Village Officers Bill, 1984.
	3. The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1983.
	4. The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1984.
	5. The Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Bill, 1983 (returned by the Council with Amendments)
15-3-1984 (Thursday)	1. The Andhra Pradesh Appropriation Bill, 1984 (Supplementary Estimates)
	2. XI — Transport Department XVI — Public Works. XLVII — Minor Port Development XLVIII — Road Development
16-3-1984 (Friday)	1. XX — Education 2. Private Members Business.
17-3-1984 (Saturday)	HOLIDAY (HOLI)
18-3-1984 (Sunday)	HOLIDAY
19-3-1984 (Monday)	XX — Education

APPENDIX—II

Notice : 6th March, 1984.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEMANDS FOR GRANTS FOR FURTHER EXPENDITURE IN THE YEAR 1983—84.

On the recommendation of the Governor, the Minister for Finance will move that a sum not exceeding 290,84,79,200 rupees be

granted for further expenditure in the year 1983—84 as per the Heads of Demands shown in the Annexure.

ANNEXURE

Demand Number.	Service and Purpose	Sums not exceeding
(1)	(2)	(3)
		Rs.
I.	State Legislature	22,73,600
II.	Governor and Council of Ministers ...	7,24,000
III.	Administration of Justice	300
IV.	Elections	1,92,79,100
V.	General Administrative Services	79,89,100
VI.	District Administration	9,44,45,000
VII.	Land Revenue Department	35,86,200
VIII.	Stamps and Registration	14,5,500
IX.	Excise Administration	1,49,09,100
X.	Commercial Taxes Administration	56,94,700
XI.	Transport Department	10,78,300
XII.	Treasury and Accounts Administration	19,51,300
XIII.	Police Administration	4,70,61,700
XIV.	Jails Administration	14,40,300
XV.	Stationery and Printing	1,53,81,500
XVI.	Public Works	200
XVII.	Fire Services	67,84,800
XX.	Education	8,96,63,600
XXI.	Medical and Health Services	1,400
XXII.	Housing	2,52,00,000
XXIII.	Urban Development	2,35,72,700
XXIV.	Information and Publicity	98,55,700
XXV.	Labour and Employment	5,49,400
XXVI.	Civil Supplies Administration	44,02,34,900
XXVII.	Social Welfare	13,34,10,300
XXIX.	Women and Child Welfare	7,81,600
XXX.	Relief on account of Natural Calamities	79,45,35,000
XXXI.	Relief and Rehabilitation	2,65,600
XXXII.	Administration of Religious Endowments	5,74,700
XXXIII.	Co-operation	25,73,27,800

Demand Number.	Service and Purpose	Sums not Exceeding
(1)	(2)	(3)
XXXIV.	Agriculture	32,94,00,100
XXXV.	Minor Irrigation	1,40,63,200
XXXVI.	Animal Husbandry	60,63,300
XXXVII.	Dairy Development	2,37,47,800
XXXIX.	Forests	56,00,300
XL.	Community Department	10,88,87,500
XLI.	Industries	11,72,89,000
XLII.	Village and Small Industries	50,17,600
XLIV.	Multipurpose River Projects	12,47,00,000
XLV.	Irrigation	3,25,48,200
XLVI.	Power Development	9,61,21,000
XLVII.	Minor Port Development	12,76,200
XLVIII.	Road Development	200
LI.	Other General Economic Services	7,37,900
LII.	Loans to Government Servants and other Miscellaneous Loans	4,30,00,000
	Total	290,84,79,200